ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

13-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 283, పేజీలు : 10+4 వెల : 8.00


ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ వ్యాప్తి

52 మంది ఓటర్ల కోసం ఎత్తైన పోలింగ్ కేంద్రం

5లో

# కేంద్రంతో మా బంధం రాజకీయాలకు అతీతం

## రాష్ట్ర ప్రయోజనాలే మా అజెండా

## విభజన హామీలు అమలు చేయాలని ప్రధాని మోడీని కోరిన సిఎం జగన్



శనివారం విశాఖ సభలో పిఎం మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విభజన గాయాల నుంచి ఆంధ్రప్రదేశ్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని కేంద్రం సహృదయంతో చేసే ప్రతి సాయం రాష్ట్ర పునర్‌నిర్మాణానికి ఉపయోగపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం విశాఖపట్నం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో అడుగుపెట్టిన ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలుకుతున్నామన్నారు. నేటి సభాస్థలి జనసంద్రాన్ని తలపిస్తోందని, జనకెరటం ఉవ్వెత్తున ఎగిసిపడుతోందన్నారు. కార్తీకపౌర్ణమి వేళ ఎగిసిపడుతున్న కెరటాల్లా ఉత్తరాంధ్ర జనం ప్రభం జనంమాదిరిగా కదిలివచ్చిందన్నారు. దాదాపు పదివేల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ≫2





శనివారం ఎయు ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ, హాజరైన అశేష జనసందోహం

# వికాస నగరం విశాఖ

## నాటి నుంచి నేటి దాకా దేశంలో ముఖ్యమైన వాణిజ్య కేంద్రం

## ప్రపంచవ్యాప్తంగా ప్రతిభను చాటుతున్న ఆంధ్రప్రజలు

## విశాఖసభలో ప్రధాని మోడీ

## రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** విశాఖపట్నం దేశానికే విశేష నగరమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనిడాయారు. విశాఖ ఓడరేవు చారిత్రకమైందని, ఇక్కడి నుంచి రోమ్ వరకూ వ్యాపారం జరిగేదని వివరించారు. ఆరోజు నుంచి ఈనాటి వరకూ విశాఖపట్నం ప్రముఖ వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతోందన్నారు. రెండు రోజుల విశాఖ పర్యటనలో భాగంగా ప్రధాని శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. ప్రియమైన సోదరీ సోదరులారా..నమస్కారం అంటూ ప్రసంగించారు. కొన్ని నెలలక్రితం విప్లవయోధుడు అల్లూరి సీతా రామరాజు జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగిందని, దేశంలోనే విశాఖనగరానికి ఒక విశిష్ట గుర్తింపు ఉందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రా ప్రజలు తమప్రతిభను చాటుతున్నారని ప్రధాని కొనియాడారు. ఏపీలోని విశాఖకు ఈరోజు మరపురాని రోజు. భారత్‌కు విశాఖ ప్రత్యేకమైన నగరం. ప్రాచీన భారతంలో విశాఖ ప్రముఖ ఓడరేవు, వ్యాపార కేంద్రంగా విశాఖ విరాజిల్లింది. ప్రాచీన కాలం నుంచి విశాఖ పోర్టుకు ఘనచరిత్ర ఉంది.ఎన్నో ఏళ్ళుగా ప్రముఖ వ్యాపార కేంద్రంగా విశాఖ విరాజిల్లుతోంది. వెయ్యేళ్ళక్రితమే పశ్చిమాసియా, రోమ్‌కు విశాఖ నుంచి వ్యాపారం జరిగేది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, విశాఖ మాజీ ఎంపి కంభంపాటి హరిబాబులు నన్ను కలిసినప్పుడల్లా ఏపీ అభివృద్ధి గురించే అడిగేవారు అన్నారు. వికసించిన భారత్ అనే అభివృద్ధి మంత్రంతో భారత్ ముందుకెళ్తోందన్నారు. సమ్మిళిత అభివృద్ధే తమ ఆలోచన అన్నారు. మౌలిక సదుపాయాలతో ఆధునిక భారత్ ఆవిష్కరిస్తున్నామన్నారు. రైల్వే, పోర్టుల అభివృద్ధి విషయంలో ముందుంటామన్నారు. విశాఖరైల్వేస్టేషన్‌తోపాటు పోర్టును ఆధునీకీక ≫2

**ప్రియమైన సోదరీ, సోదరులారా! అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని**

**ప్రాచీన కాలం నుంచి విశాఖ పోర్టుకు ఘన చరిత్ర ఉందన్న మోడీ**

# ఇక కొత్త వ్యూహంతో 'కమలం'

## బలీయ శక్తిగా ఎదగడానికి కార్యాచరణ

## కేంద్రపథకాలపై రాష్ట్రంలో విస్తృత ప్రచారం

## ఎపిలోనూ ముందడుగు వేయాలని పార్టీ నేతలకు ప్రధాని సూచన



**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో ప్రధాని నరేంద్రమోడీ విశాఖ రాక అనంతరం రాజకీయ పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.భారతీయ జనతా పార్టీ తన వ్యూహరచనను మార్చనున్నది. బిజెపి ఉనికిని ప్రజలల్లో గట్టిగా తీసుకుని వెళ్ళేదిశలో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం వ్యవహరించనున్నది. ఇకపై అధిష్టానంతో కూలంకషంగా చర్చించిన తరువాతనే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు విధానాలపై ప్రకటనలు చేయ నున్నారు.కేంద్ర ప్రభుత్వం ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేటాయించిన నిధులు, అందిస్తున్న సహకారాన్ని ప్రజల్లో వివరించే దిశలో పార్టీ రాష్ట్ర నాయకత్వం,ప్రజా ప్రతినిధులు కలిసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు. రెండు రోజుల పాటు విశాఖ వచ్చిన సందర్భంలో ప్రధాని మోడీ నిన్న పార్టీ కోర్ కమిటీతో మాట్లాడారు. అనేకాంశాలపై ఆరా తీసారు.ఈ సందర్భంలో ఆయన కేవలం ప్రకటనలకు,హెచ్చరికలకు పరిమితం కాకుండా ఏపీలో అధికారంలో ఉన్న ప్రభుత్వ విధానాలు, వివిధ కేంద్ర పథకాల అమలులో వైఫల్యాలపై సమగ్ర సమాచారాన్ని తీసుకోవాలని ఆదేశించా రన్నారు. ఏపీ నుంచి పార్టీ నేతలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తున్నా అనుకున్న ఫలితాలను ఎందుకు సాధించడం లేదని ప్రశ్నించారు.పార్టీ కంటూ ప్రత్యేక అస్థిత్వం అవసరమన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ,కర్నాటకల్లో పార్టీ అజేయమైన శక్తిగా ఎదుగుతున్నా ఎందుకు ఆంధ్రలో వెనుకబడుతున్నామో ఆలోచించాలన్నారు.పార్టీని అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలక స్థాయి నుంచి అన్ని సంక్షేమ కార్యక్రమాల అమలు వరకు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. యువకుల్లో, గ్రామీణ స్థాయిలో బలీయంగా రాష్ట్రంలో నిలపాలన్నారు.ఇందుకు తగినట్లు వ్యూహాలుండాలన్నారు.ఆటల పోటీల నుంచి ఉద్యమాల నిర్వహణ వరకు పార్టీ బలీయంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారన్నది వాస్తవమన్నారు. ఈ దశలో వారిలో బిజెపి పట్ల ఆసక్తి పెంచాలని ఆదేశించారు. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలను ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. పాలనాంశాల్లో వ్యవహారాలను సాకుగా చూపించి పార్టీని బలీయం చేసే దిశలో అలసత్వం తగదన్నారు.మనకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉంది.దేశం మనల్ని నమ్ముతుంది,ఈ పరిస్థితుల్లో ఏపీలో ఎందుకు బలపడమో ఆలోచించాలన్నారు.పోలింగ్ బూత్‌ల దగ్గర నుంచి రాజకీయ అవగాహన ఉండాలన్నారు. పొత్తులు,ఇతర పార్టీలతో కలిసి ప్రయాణించడం వంటి విషయాలకన్నా, ఎంత లోతుగా పార్టీని, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలన్నారు.ఒక రకంగా రాష్ట్రంలో నాయకుల వ్యవహార సరళిపై మోడీ అసహనం వ్యక్తం చేసారు.దీంతో పార్టీ రాష్ట్రపరిధిలోని నాయకులంతా సంఘటితంగా నూతన వ్యూహంతో రాష్ట్రంలో బలపడేదిశలో ముందడుగులు వేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ జాతీయ స్థాయి పదవుల్లో ఉన్న నేతలు,రాష్ట్ర నాయకత్వం ఇకపై పార్టీని గ్రామీణస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు సిద్ధపడుతుంది. సార్వత్రిక ఎన్నికలలోపుగా భారతీయ జనతాపార్టీని క్షేత్ర స్థాయినుంచి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో ≫2

# ఎంఎండిఆర్ పాలసీలో కొన్ని మార్పులు అవసరం

## నిర్మాణ రంగంలో ఇండియా సిమెంట్స్ కీలకం

## ఐసిఎల్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన

**కర్నూలు, నవంబర్, 12, ప్రభాతవార్త;** లైమ్ స్టోన్ , మైనింగ్ లీజ్‌లకు సంబంధించి కేంద్రం ఎంఎండీఆర్ పాలసీలో స్వల్ప మార్పులు చేపడితే మరింత పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచించారు. తన సొంత జిల్లా కర్నూలులో మంత్రి బుగ్గన తాత సహ వ్యవస్థాపకులుగా 1956లో ప్రారంభమైన పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ పరిశ్రమ కోసం ఆనాడు డెన్మార్క్, జర్మనీ నుంచి తెచ్చిన కీమ్ ఖనిజం గురించి ఆయన జ్ఞప్తి చేసుకున్నారు. ఇటీవల ఏపీలో రామ్ కో సిమెంట్ పరిశ్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక విధానమని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ముఖ్యమంత్రి తానే స్వయంగా చెప్పి భరోసానిచ్చిన విధాన్ని మంత్రి ప్రస్తావించారు. ధృఢమైన భరత జాతి 'నిర్మాణం'లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్



ధోనీకి జ్ఞాపికను అందజేస్తున్న రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

కీలకంగా భాగస్వామ్యమైందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వివరించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సిమెంట్ పరిశ్రమ ఐసీఎల్ అని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో పర్యటిస్తుండడంవల్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని ఐసీఎల్ ప్లాటినం జూబ్లీ వేడుకల కార్యక్రమంలో మంత్రి పేర్కొన్నారు. శంకర్ లింగ్ అయ్యర్,నారాయణస్వామిల వ్యవస్థాపక అధ్యక్షులుగా 1946లో మొదలైన ఐసీఎల్ ప్రయాణం ≫2

# సాగులో సంస్కరణలు

**విజయవాడ నవంబరు12 , ప్రభాతవార్తప్రతినిధి :** వ్యవసాయరంగంలో కీలకమైన సంస్కరణలను తీసుకుని వచ్చే క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు వినూత్న చర్యలు తీసుకుంటుంది.అత్యంత ఆధునీక పద్ధతులను అనుసరించాలన్న సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయశాఖ కార్యచరణ ప్రణాళికను చేట్టింది.గ్రామాల్లో ప్రతి రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది.ఈ కమ్యూనిటి హైరింగ్ కేంద్ర వ్యవస్థ ద్వారా ఆధునీక సేద్యపు పద్ధతులు అనుసరణకు వీలుగా అవసరమైన పనిముట్లు,యంత్రాలు రైతులకు అందజేస్తోంది.ఈ కేంద్రాల ద్వారా పంటకోత యంత్రాలను రైతులకు అందజేస్తోంది.ఇప్పటికే రైతులకు 1035 కోత యంత్రాల అందజేత లక్ష్యం కార్యచరణ చేపట్టిన ప్రభుత్వం వీటి సంఖ్యను మరింత పెంచుతుంది ఆర్థిక వనరుగా వ్యవసాయాన్ని ప్రకటించారు.ఈ రంగాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.రైతు భరోసా కేం ద్రాల పారదర్శక నిర్వాహణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. రైతుకు సాగు ప్రారంభించిన దగ్గర నుంచి పంట ఉత్పత్తులు వచ్చేంత వరకు ప్రభుత్వం క్రియాశీలక బాధ్యతను తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సూచించారు.పంటకు గిట్టుబాటు ధర లభించకుంటే ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తోందనే నమ్మకం మరింత కలిగించాలన్నారు..తీవ్ర సంక్షోభకర పరిస్థితుల్లో సైతం రైతుకు అన్ని విధాలుగా ప్రభుత్వం భరోసాగా ఉంటుందన్నారు.రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించే దిశలో వారి పంటలను అవసరమైతే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.రైతుల కోసం రూ.మూడు వేల కోట్ల ధరల స్ది రీకరణ నిధిని, ప్రకృతి విపత్తుల సమయంలో అండగా నిలిచేందుకు వీలుగా రూ.2000కోట్లు నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీలో రైతు భరోసా కేంద్రాలు, ఉద్యానరంగాభివృద్ధి,ఆక్వా డెవలప్‌మెంట్, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ తదిత రంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం అధికార వ్యవసాయ అధికారయంత్రాంగం ద్వారా ≫2

**రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా హైరింగ్‌సెంటర్లు**

**రైతుల కోసం రూ.3000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి: సిఎం జగన్**



# త్వరలో ఎపికి 'వందేభారత్'

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్‌లో అనేక మార్పులు వస్తున్నాయని, ఈ 8 ఏళ్ళ రైల్వే రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. శనివారం విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలోని రైళ్లు, ఫ్లాట్ ఫాంలు, సౌకర్యాల కల్పన మరింత పెరిగిందన్నారు. రూ.446కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్‌ను ప్రపంచస్థాయి సౌకర్యాలతో ≫2

# పోటెత్తిన జనసంద్రం

**ప్రభాతవార్త-విశాఖపట్నం:** నగరంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రధాని మోడీ, సీఎం జగన్ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. బహిరంగ సభలో జనం పోటెత్తారు. విశాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలనే ఉద్దేశంతో.. ఏపీ ప్రభుత్వం జనసమీకరణ చేపట్టింది. కాగా... సభా వేదికపై నుంచి ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు ఏపీ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న వివిధ అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. సీఎం జగన్ మాత్రం రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అంశాలను ప్రస్తావించడం ద్వారా.. రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్, ప్రత్యేక హోదా తదితర అంశాలను పిఎం మోడీ దృష్టికి తీసుకొనివచ్చే ప్రయత్నం చేశారు. ఇదిలావుండగా... ఈ సభకు కనివినీ ఎరుగని రీతిలో రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరయ్యారని అంచనా వేస్తున్నారు. విశాఖలో అన్ని దారులూ ఏయూ వైపే అన్నట్లు జనం తరలివచ్చారు. బస్సులు, రైళ్ళు, ప్రత్యేక వాహనాల్లో జనాలను సభకు తరలించారు. మరోవైపు సభకు హాజరయ్యే వాళ్ళకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. సభకు వచ్చిన దగ్గర నుంచి మళ్ళీ తిరిగి వెళ్లే వరకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి దాదాపు లక్షన్నర ఆహారపొట్లాలను పంపిణీచేశారు. మోడీ బహిరంగ సభ ప్రారంభించిన తరువాత కూడా భారీ సంఖ్యలో ప్రజలు ఈ సభలో పాల్గొనేందుకు జనం రావడం విశేషం. మద్దిలపాలెం, వాల్తేరు వైపువెళ్లే అన్ని మార్గాల్లోనూ వాహనాలను దారి మళ్లించగా.. నగరంలోకి ≫2



శనివారం విశాఖసభలో ప్రధాని మోదీతో ముచ్చటిస్తున్న సీఎం జగన్

# వికాస నగరం విశాఖ

≫ రిస్తున్నామన్నారు. బహుముఖ రవాణా వ్యవస్థ దిశగా విశాఖ ముందడుగు వేసిం దన్నారు. మిషన్ గతిశక్తి కింద ప్రాజెక్టుల్లో వేగం పెంచామన్నారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని, సామాన్యమానవుడి జీవితం మెరుగుపరచడమే మా ప్రధాన లక్ష్యమన్నారు. నేడు ప్రతి దేశం ఏదో ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. సంక్షోభంలో ఉన్న ప్రతి దేశం నేడు భారత్ వైపు చూస్తోందని ఎప్పుడైతే పేదవాళ్ల శక్తి పెరుగుతుందో, ఆధునిక సాంకేతికత వారికి అందుబాటులోకి వస్తుందో అప్పుడే వికసించిన భారత్ కల సాకారమవుతుం దన్నారు. సముద్ర తీరాలు మన సమృద్ధికి ముఖ్య ద్వారాలుగా మారాయన్నారు. భారతదేశ అభివృద్ధి వర్గంలోకి తీసుకెళ్లడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య భూమిక పోషిస్తుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనా యుడు, కంభంపాటి హరిబాబుల పేర్లను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్, వైజాగ్‌ల అభివృద్ధికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. ప్రస్తుతం చాలా దేశాలు వెనుకంజలో ఉన్నా యని, ఇటువంటి పరిస్థితుల్లో భారత్ అభివృ ద్ధిని సాధిస్తూ ప్రపంచంలో అగ్రగామిగా ఉందని అన్నారు. వికాస భారత్ దిశగా దూసుకుపోతోం దని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశమే ఆదరికీ ఆశావహ దృక్పథాన్ని కలిగిస్తోందని ఆయన చెప్పారు. మేధావులు, నిపుణులు భారత్ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని వివరించారు. రైతులకు ఏటా ఆరు వేల కోట్ల రూపాయల సాయం అందిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. వెనుకబడిన జిల్లాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. పేదల కోసం సంక్షేమ పథకాలకు మరింత విస్తరణ చేస్తూ వారిని పూర్తి స్థాయిలో ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అంతరిక్షం నుంచి సముద్రగర్భం వరకు ప్రతి అవకాశాన్ని వెతికి పట్టుకుంటున్నా మని ఆయన పేర్కొన్నారు.

ప్రతి నిర్ణయం సామాన్యుడి జీవితాన్ని మెరుగుపర్చడం కోసమే అని స్పష్టం చేశారు. దాదాపు రూ.15వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో మోదీ ప్రారంభించారు. ప్రసంగానికి ముందు ప్రధాని దాదాపు రూ.15వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను వర్చువల్ విధా నంలో శంకుస్థాపన, ప్రారంభించారు. రూ.2658 కోట్లతో 745 కిలోమీటర్ల పొడవైన శ్రీకాకుళం-అంగుల్ నేచురల్ గ్యాస్ పైపులైన్, రూ.3778 కోట్లతో రాయపూర్-విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రహదారి, విశాఖ ఎన్‌హెచ్-516సి పై కాన్వెంట్ జంక్షన్-షీలానగర్ జంక్షన్ వరకు 6 లైన్లు, రూ. 566 కోట్లతో విశాఖ పోర్టు కనెక్టివిటీ కోసం అదనంగా 4లైన్ల డెడికేటెడ్ పోర్టు రోడ్డు, రూ.152కోట్లతో విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకి కరణ, రూ. 460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ-యుఫీల్డ్ ఆన్‌షోర్ సదుపాయాలు జాతికి అంకితం చేశారు.

## కేంద్రంతో మా బంధం రాజకీయాలకు అతీతం

≫ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తున్నం దుకు ప్రధానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలు పుతున్నానన్నారు. అభివృద్ధి, వికేంద్రీకరణ, పారదర్శకత రాష్ట్రంలో తమ ప్రాధా న్యత అన్నారు. ఇంటింటా ఆత్మవిశ్వాసం నింపేం దుకు ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తున్నా మన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మా అనుబంధం రాజకీయాలకు అతీతం అన్నారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అజెండా ఉండదు ఉండబోదన్నారు. పెద్ద మనస్సుతో మీరు చూపే ప్రేమ ప్రజలంతా గుర్తు పెట్టుకుంటారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నుంచి రైల్వే జోన్ వరకూ పలు అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. ఏపీకి సహాయ సహకారాలు అందించాలని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పదివేల 747కోట్ల అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రధాని నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తు న్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా నన్నారు. ప్రతి కుటుంబం నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం తరఫున మీ సహాయం అందించాలని కోరుతున్నానన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అన్యాయాల్ని గుర్తుంచుకుంటారన్నారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా విభజన హామీలన్నీ పోల వరం నుంచి ప్రత్యేక హోదా వరకూ విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి రైల్వే జోన్ వరకూ చేసిన అన్ని విజ్ఞప్తుల్ని పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ విజ్ఞప్తుల్ని పెద్దలైన మీరు సహృదయంతో స్వీకరించి పరిష్కరిస్తారని, సదా మీ ఆశీస్సులు అందిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నానని అంటూ ముఖ్యమంత్రి జగ న్మోహన్‌రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

## రాజీవ్ హత్య కేసు దోషుల విడుదల

**చెన్నై:** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న నళిని శ్రీహరన్‌సహా ఐదుగురు దోషులు శనివారం సాయంత్రం తమిళనాడులోని జైళ్ల నుంచి విడుదలయ్యారు. ఇప్పటికే పెరోల్‌పై ఉన్న నళిని తన తప్పనిసరి హాజరు కోసం శనివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఆమెను వెల్లూరులోని మహిళా జైలుకు తీసుకెళ్లారు. అక్కడలాంఛనాలన్నీ పూర్తి చేసుకొని విడుదలయ్యారు. ఆ తర్వా త ఆమె చెన్నైలోని సెంట్రల్ జైలుకు వెళ్లారు. అక్కడ విడుదలైన ఆమె భర్త శ్రీహరన్ అలియాస్ మురుగన్, సంతనేలను కలుసుకున్నారు. శ్రీహరన్, సంతనేలు శ్రీలంక జాతీయులు కావడంతో వారిని పోలీస్ వాహ నంలో తిరుచిరాపల్లిలోని శరణార్థి శిబిరానికి తరలించారు. మరోవైపు పుజల్ జైలు నుంచి రాబర్ట్ పయాస్, జయకుమార్‌లు విడుదలయ్యారు. శ్రీలంక జాతీయులు కావడంతో వీరిని శరణార్థుల శిబిరానికే తరలించారు. నళిని తమిళనాడులో జన్మించిన వ్యక్తి కావడంతో ఆమెను శిబిరానికి తరలించలేదు. ఈ కేసులో మరో దోషి రవిచంద్రన్ కూడా త్వరలో విడుదల కానున్నారు. ఈ ఆరుగురిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జీవితఖైదు పడిన వీరు ఇప్పటికే 31 ఏళ్ల జైలు జీవితం అనుభవించారు.

**నాకిది కొత్త జీవితం : నళిని శ్రీహరన్:** రాజీవ్ హత్య కేసు నుంచి విముక్తి పొందిన నళిని మీడియాతో మాట్లాడుతూ..ఇది తనకు కొత్త జీవితమని అన్నారు. అయితే, తాను రాజకీయాల్లోకి రావడంలేదని ఆమె అన్నారు. 30 ఏళ్లకుపైగా తనకు మద్దతు ఇచ్చిన తమిళులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. విడుదల తర్వాత తన కుమార్తెతో మాట్లాడానన్నారు.

## ఎంఎండిఆర్ పాలసీలో కొన్ని మార్పులు అవసరం

≫ నేటికీ విజయవంతంగా కొనసాగడం వారి విజన్ కి నిదర్శనమన్నారు. 1.3 మిలియన్ టన్నులతో మొదలై 6 మిలియన్ టన్నుల సామ ర్థ్యానికి చేరడం ఎన్.శ్రీనివాసన్ సారథ్యంలోని ఐసీఎల్ గ్రూప్ కృషి, అంకితభావానికి తార్కా ణంగా మంత్రి తెలిపారు. టాటా వరల్డ్ అండ్ స్టీల్ కంపెనీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సం దర్భంగా రూపొందించిన వాణిజ్య ప్రకటన గు రించి మంత్రి బుగ్గన ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జెంషెడ్ టాటా లం డన్ పర్యటించినప్పుడు బ్రిటిష్ రైల్వే అధ్యక్షుడితో టాటా మాట్లాడిన మాటలతో రూపొందించిన ఆ వాణిజ్య ప్రకటన ప్రత్యేకతను తెలిపారు. శంకర్ సిమెంట్స్, కోరమాండల్ సిమెంట్స్, రాశి సిమెం ట్స్ , చెన్నై సూపర్ కింగ్స్, తమిళనాడు ప్రీమియర్ లీగ్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసన్ సాధించిన ఘన విజయాలుగా బుగ్గన అభిప్రాయం వ్యక్తం చేశారు. వేస్ట్ హీట్ రికవరీ సిస్టం, విండ్ పవర్ , కోల్ మైన్స్ వంటి రంగా లలోనూ సత్తా చాటుతుందన్నారు. 2047 పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంతో ప్రధాని మోదీ నాయకత్వంలో స్వదేశీ ఉత్పత్తి రంగంలో చిరునామాగా నిలిచే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

రానున్న ఐదేళ్ల కాలంలో ప్రపంచంలోని నా లుగు అగ్రదేశాలలో భారత్ ఒకటిగా నిలుస్తుం దన్నారు. రూ.లక్ష కోట్లు మౌలిక వసతుల కల్పన కోసం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండడమే అందుకు నిదర్శనమన్నారు. అం తకుముందు భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనిని ఆర్థిక మంత్రి బుగ్గన మర్యాదపూర్వకంగా కలిశారు. సమయానికి తగు నిర్ణయాలు తీసు కోవడంలో తన శైలి ప్రత్యేకమని మంత్రి బుగ్గన ధోనిని ప్రశంసించారు. 'ఐసీఎల్' 75 సం వత్సరాల ప్రయాణంపై రూపొందించిన వీడియో ప్రత్యేకాకర్షణగా నిలిచింది. కార్యక్రమ ప్రారం భానికి ముందు ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎన్.శ్రీనివాసన్, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి ఎల్.మురుగన్ లతోనూ మంత్రి సమావేశమయ్యారు. చెన్నైలోని కలైవనార్ అరంగం వేదికగా జరిగిన ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ ప్లాటినం జూబిలీ వేడుకలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సహా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక సహాయ శాఖ మంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి తంగం తెన్నరసు, గోవా ప్రభుత్వ జలవనరుల శాఖ మంత్రి సుభాష్ శిరోత్కర్ ఇం డియా, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా మలై, పార్లమెంట్ సభ్యులు, సిమెంట్స్ లిమిటెడ్ రూప గురునాథ్ తదితరులు హాజరయ్యారు.



శనివారం విశాఖ సభ సందర్భంగా ప్రజల మధ్య ఎంపి విజయసాయి రెడ్డి

## ఇక కొత్త వ్యూహాంతో 'కమలం'

≫ అత్యంత శ్రేవతంగా రూపొందించేందుకు సిద్ధపడుతుంది.పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపించే ఇతరపార్టీల నేతలను ఆకర్షించేందుకు సన్నద్ధమవుతుంది. ప్రధానితో ఏపీ కోర్ కమిటీ సమావేశం అం శాలపై సోము వీర్రాజు మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు పార్టీ ని మరింత చేరువ చేయాలని సూచించినట్లు స్పష్టం చేసారు. పార్టీని ఏ విధంగా విస్తరించాలనే అంశంపై దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. మోదీ సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తా మన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన నిధులను గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం దుర్విని యోగం చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసిన ఏపీ ప్రభుత్వానికి బీజేపీ సీనియర్ నేత విష్ణుకుమార్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని, ముఖ్యమంత్రుల అనుబంధం రాజకీయాలకతీతంగా ఉంటుందనే విషయాన్ని సీఎం జగన్ ప్రస్తావించడాన్ని ప్రత్యేకంగా మాట్లాడాల్సిన అవసరంలేదన్నారు. ఈ బంధం రాజకీయాలకతీతంగానే ఉంటుందన్నారు.

## త్వరలో ఎపికి 'వందేభారత్'

≫ ఆధునికీకరిస్తున్నామన్నారు. గత 8 ఉళ్లలో రైల్వే అభివృద్ధి వేగంలో నడుస్తోందన్నారు. అన్ని రైల్వే స్టేషన్లలో ప్రపంచస్థాయి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 2014కు ముందు ఏపీకి రూ.986 కోట్లే వచ్చాయన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రూ.7032 కోట్లు వచ్చాయన్నారు. మోదీ నాయకత్వంలో వందేభారత్ రైలు కల సాకారమైందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు కూడా వందేభారత్ రైలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## పోటెత్తిన జనసంద్రం

≫ భారీ వాహనాలు రాకుండా ఆంక్షలు విధించారు.

**పోటా పోటీగా జన సమీకరణ..** గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ, సీఎం జగన్ సభకు జనాన్ని పోటా పోటీగా తరలించారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తుండడంతో పాటు మోడీ పర్యటనను ప్రతిష్టా త్మకంగా తీసుకోవడంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముఖ్యంగా నగరం నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించే బాధ్యతను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులూ తమ భుజాలపై వేసుకున్నారు. నగరంలో ఎక్కడ చూసినా బస్సులు, ఆటోలు, కార్లు, వ్యాన్లు అన్నీ ఏయూ వైపే వెళ్లాయి. జీవీఎంసీ అధికారులు కూడా డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, వాలంటీర్లు, ప్రభుత్వ పథక లబ్దిదారులను సభకు పెద్ద ఎత్తున తరలించారు.

## తెలంగాణలో కొత్తగా 47 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్12:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 47 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,779పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెంది నట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 7828 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80, 03,214మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,369 మంది కోలుకోగా (99.48శాతం) శుక్రవారం 69 మంది కోలుకున్నారు.

## వారం - వర్జ్యం

13-11-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
పంచమి రా.09-37; ఆరుద్ర ఉ.08-25
వర్జ్యం రా.09-44 ల 11-30
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**వృషభం:** నూతన వ్యక్తులతో పరిచయం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. కుటుంబ బాధ్యతలు అధికం.

**కన్య:** శారీరక, మానసిక శ్రమకు లోనవుతారు. ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి అధికం.

**తుల:** వ్యాపారులకు స్వల్ప నష్ట సూచనలు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆరోగ్యం కుదుటపడుతుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**ధనుస్సు:** స్త్రీలకు శుభ యోగం. శుభ వార్తలు వింటారు. వృథా ఖర్చులు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**కుంభం:** భూ వివాదాలు తీరుతాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## సాగులో సంస్కరణలు

≫ దృష్టిని పెడుతుంది. వ్యవసాయ విజ్ఞానకేంద్రాలుగాను, రూ.20వేల పరిధిలో రైతుబ్యాంకింగ్ చేసే సదుపాయం, ఈ- క్రాపింగ్, ధాన్యం, ఇతర పంటల కొనుగోలుకు సంబంధించిన అంశాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేస్తున్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.. వ్యవసాయరంగంలో అభ్యుదయం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ఏపీ సమాచార, ప్రసారశాఖ అందించిన సంక్షిప్త సమాచారాన్ని అనుసరించి గ్రామీణ వికాసానికి చేపట్టిన విప్లవాత్మక సంస్కరణ రైతు భరోసా కేంద్ర వ్యవస్థ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్థిరలక్ష్యంతో ఉన్నారు. అందులో భాగంగానే వ్యవసాయరంగానికి బలమైన అండగా ఉండే దిశగా ఆర్బీకేలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆ క్రమంలో వేసిన మరో ముందడుగు ఆర్బీకె ఛానల్ అన్నారు. ఇది రైతాంగానికి సమగ్ర సమాచార దర్శినిగా ఉంటుందన్నారు. అంతే కాకుండా, వ్యవసాయరంగానికి సంబంధించి అత్యంత కీలకమైన మౌలిక సమాచారాన్ని రైతుకు నేరుగా అందిస్తోందన్నారు. రైతులకు ఏ సమయంలోనైనా అండగా నిలవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు. రైతులందరికి శాశ్వతంగా ఆర్బీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ఖరీఫ్‌లో రెండు లక్షల ఎకరాల్లో పంట మార్పిడి జరిగింది. రైతు వద్దకే విత్తనాలను సరఫరా చేస్తున్నాం. రైతు భరోసా కేంద్రాల (ఆర్బికె)లో 9వేలకు పైగా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమిస్తున్నాం. ఆర్బికెలకు అనుసంధానంగా గోదాములను నిర్మిస్తున్నాం. వీటిల్లో రైతులు తమ పంటను అమ్ముకునే వరకు నిల్వ చేసుకోవచ్చు. ఆర్బికెలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ-క్రాప్ అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది" అని వివరించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ముందస్తు హెచ్చరికతో పాటు వ్యవ సాయ ఉత్పత్తుల రక్షణకు ప్రభుత్వం సహకారం అందిస్తోంది.

## హిమాచల్‌లో 66% పోలింగ్

**సిమ్లా:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శనివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మొత్తం 68మంది ఎమ్మెల్యేలను ఎన్నుకోవడానికి ఒకే విడతలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో పోలింగ్ ముగిసే సమయానికి సుమారు 66 శాతంమంది(65.92 శాతం) తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఓ పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు అధికారులు మిఠాయిలు పంపిణీ చేసి, శాలువాలతో సత్కరించారు. పోలింగ్ ముగియగానే ఇవిఎంలు, వివిప్యాట్‌లను ధర్మశాల, సిమ్లాలోని పోలింగ్ కేంద్రాలకు అధికారులు తరలిస్తున్నారు. ఓట్ల లెక్కింపు జరిగే వరకూ వాటికి పటిష్ట భద్రత కల్పించనున్నారు. డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న పోలింగ్ బూతుగా రికార్డు సృష్టించిన టషిగంగ్ బూతులో నూటికి నూరుశాతం ఓటింగ్ నమోదైంది. ఆ బూతులో రిజిస్టరైన ఓటర్ల సంఖ్య 52 కాగా, వారంతా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అక్కడ ఓటు వేయడానికి వెళ్లిన వయోవృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 68 సీట్లున్న హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మొత్తం 412 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. మొత్తం 55 లక్షలమంది అర్హులైన ఓటర్లుండగా, 66 శాతంమంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 2017 ఎన్నికల్లో 44 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకున్న బిజెపి రెండోసారి పీఠాన్ని దక్కించుకునేందుకు ఉధృతంగా ప్రచారం నిర్వహించింది. 2017లో 21స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్..ప్రభుత్వ వ్యతిరేక ఓటు ద్వారా నెగ్గుకురాగలమన్న ధీమాతో ఉంది.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64కోట్లు
మరణాలు-66.14 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 830
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 47
మృతులు -0

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:12/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 463175
2nd Prize Rs.7000/- 29729
3rd Prize Rs.3500/-
00556 03976 13127 15727 15794
17166 19502 40559 51817 71015
4th Prize Rs.200/-
1967 2196 2701 3327 4400 5013 7650
8027 8092 9358
5th Prize Rs.100/-
0091 0688 1218 1783 2974 4664 5514
8278 8388 8682
6th Prize Rs.50/-
0117 1332 3196 4598 6002 7601 9393
0119 1385 3234 4705 6069 7762 9438
0122 1488 3278 4812 6131 7844 9463
0192 1725 3300 5031 6203 8147 9507
0224 1730 3353 5108 6253 8158 9571
0348 1938 3406 5150 6469 8264 9606
0351 2228 3670 5156 6478 8799 9778
0404 2369 3770 5157 6495 8828 9789
0454 2381 3882 5427 6567 8860 9893
0511 2389 3895 5495 6638 8885 9971
0588 2896 3904 5496 6659 9021
0602 2958 3939 5609 6782 9188
0625 3076 3988 5656 6786 9200
1111 3104 4020 5719 6998 9344
1283 3120 4366 5945 7351 9348

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 336792
2nd Prize Rs.7000/- 47769
3rd Prize Rs.3500/-
05370 08346 16184 34382 60400
61694 75433 77240 82641 87616
4th Prize Rs.200/-
4113 4616 4926 5404 5653 7011 7150
8132 8724 9144
5th Prize Rs.100/-
1157 1606 2116 4665 5636 6598 7219
7306 7552 7718
6th Prize Rs.50/-
0003 1631 3439 4560 5981 7600 9056
0241 1793 3445 4657 6419 7744 9237
0312 1974 3490 4723 6552 7954 9250
0313 2100 3525 4780 6777 7955 9297
0373 2379 3643 4923 6787 8039 9423
0405 2420 3687 4951 6866 8076 9506
0583 2483 3772 5088 6896 8131 9525
1007 2486 3834 5150 6930 8145 9538
1032 2808 3869 5208 6940 8280 9844
1059 2854 3891 5344 7037 8392 9900
1094 2862 3919 5348 7062 8402
1300 3104 3941 5542 7082 8416
1555 3276 4010 5547 7397 8579
1627 3292 4169 5675 7400 8727
1628 3423 4305 5744 7452 8793

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:12/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 297687
2nd Prize Rs.7000/- 11336
3rd Prize Rs.3500/-
13271 27245 29899 33296 37038
55272 62132 75493 97291 99042
4th Prize Rs.200/-
2438 4488 5029 5052 5589 5799 6388
7515 7972 9216
5th Prize Rs.100/-
0702 1121 1338 2331 2554 5731 5854
7655 7704 9437
6th Prize Rs.50/-
0179 1863 3091 5122 6246 7820 9270
0180 1988 3299 5126 6438 7979 9444
0374 2014 3470 5196 6829 8036 9458
0660 2066 3742 5279 6944 8134 9500
0876 2193 3746 5398 6986 8149 9528
0921 2219 3828 5506 7072 8535 9760
0985 2308 3861 5544 7113 8804 9769
1137 2368 4006 5558 7152 8910 9806
1201 2412 4259 5681 7166 8960 9919
1210 2472 4436 5744 7206 8980 9963
1232 2795 4645 5893 7504 9024
1303 2905 4924 5901 7591 9098
1355 3023 4962 5932 7619 9164
1414 3029 5067 6068 7710 9201
1840 3067 5121 6070 7748 9227

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 935428
2nd Prize Rs.7000/- 85553
3rd Prize Rs.3500/-
04871 14590 26430 34800 35214
57897 61217 63764 76129 92703
4th Prize Rs.200/-
2975 3085 4197 5836 7143 7253 7263
8356 8651 8657
5th Prize Rs.100/-
0108 2266 3242 4138 4431 5711 5892
8842 9765 9959
6th Prize Rs.50/-
0274 1580 3255 4268 6377 7783 9015
0396 1690 3282 4389 6498 7933 9083
0542 1792 3315 4406 6545 8082 9364
0580 1801 3465 4409 6743 8083 9434
0646 1940 3659 4688 6854 8187 9522
0659 2111 3661 4796 7004 8248 9532
0685 2171 3794 5079 7155 8420 9583
0708 2286 3810 5270 7158 8445 9624
0821 2409 3889 5555 7230 8632 9693
0924 2436 3917 5602 7278 8642 9909
1239 2457 3942 5639 7369 8697
1276 2737 3957 5715 7396 8712
1280 2839 4055 5903 7453 8746
1310 2931 4102 6010 7478 8820
1313 3226 4109 6177 7719 8868

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:12/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 741916
2nd Prize Rs.7000/- 91675
3rd Prize Rs.3500/-
10838 21646 30324 36646 40991
41014 51106 55230 63628 86956
4th Prize Rs.200/-
0433 3447 3861 4824 6411 7914 8395
8978 9177 9928
5th Prize Rs.100/-
0164 3148 3538 3751 5938 5954 5980
6267 8025 8766
6th Prize Rs.50/-
0042 1325 2828 4064 5462 7088 8852
0186 1491 2856 4072 5500 7108 9042
0222 1672 3023 4169 5517 7156 9167
0353 1885 3114 4198 5687 7246 9213
0386 1973 3146 4328 5719 7260 9374
0494 1977 3189 4372 5768 7278 9431
0523 2068 3228 4373 5943 7397 9569
0544 2325 3418 4466 6290 7436 9594
0547 2331 3662 4518 6332 7768 9743
0565 2426 3664 4848 6471 7846 9754
0709 2505 3672 4895 6564 7878
0819 2641 3677 4945 6808 7980
0824 2672 3722 5317 6842 8176
1118 2763 3732 5326 6918 8361
1223 2790 3880 5461 7033 8569

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 185843
2nd Prize Rs.7000/- 57120
3rd Prize Rs.3500/-
01463 04799 33059 43977 72134
76955 79996 87375 87871 92223
4th Prize Rs.200/-
0035 0538 0905 1331 2179 3267 3271
4280 4773 7824
5th Prize Rs.100/-
1786 2848 3691 3894 4723 5219 5418
6219 7859 9458
6th Prize Rs.50/-
0077 1007 2615 4640 6734 7945 9291
0121 1162 2661 4676 6758 7955 9338
0185 1303 2665 4746 6794 8269 9339
0249 1309 3016 4850 7006 8347 9356
0259 1324 3156 4897 7055 8448 9706
0263 1643 3288 5168 7056 8489 9713
0293 1797 3623 5557 7330 8739 9790
0443 1816 3640 5571 7423 8836 9907
0566 1831 3716 5611 7434 8888 9917
0648 1888 3942 5641 7460 8917 9964
0729 2135 4021 5677 7582 9010
0779 2268 4110 5980 7748 9051
0888 2376 4123 6101 7797 9097
0906 2433 4282 6327 7814 9139
0954 2543 4424 6523 7873 9252

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:12/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 633740
2nd Prize Rs.7000/- 49531
3rd Prize Rs.3500/-
11128 12413 35668 36494 37268
57848 65269 68614 79818 89880
4th Prize Rs.200/-
1432 2315 3593 3646 5472 6386 7734
7884 7886 9165
5th Prize Rs.100/-
1037 3613 4010 4388 4973 6724 6817
8303 8509 9081
6th Prize Rs.50/-
0061 1131 3063 5387 6458 7817 9040
0063 1313 3245 5405 6479 8010 9057
0283 1376 3256 5442 6489 8019 9078
0324 1530 3545 5497 6603 8108 9568
0360 1711 3678 5678 6630 8130 9630
0400 1718 3798 5783 6663 8179 9646
0465 1729 4222 5820 6781 8294 9758
0515 2043 4231 5851 6831 8391 9806
0585 2118 4525 5881 7084 8409 9949
0624 2145 4815 5986 7394 8482 9998
0801 2194 4919 5997 7570 8507
0965 2338 5051 6092 7652 8747
1008 2387 5241 6106 7685 8826
1023 2553 5262 6178 7737 9009
1080 2753 5293 6293 7800 9011

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 313654
2nd Prize Rs.7000/- 85545
3rd Prize Rs.3500/-
00211 19567 27429 46794 48603
60257 61465 61508 80012 99212
4th Prize Rs.200/-
4690 5008 5781 6390 6483 6661 9153
9273 9278 9738
5th Prize Rs.100/-
0143 2112 2895 4334 5592 6328 7213
7440 7922 8080
6th Prize Rs.50/-
0339 1877 2577 3687 5427 7628 9012
0448 1895 2679 3716 5511 7760 9033
0690 1897 2716 3873 5622 7919 9152
0724 1918 2788 3953 5788 8068 9281
0976 1934 2973 4008 5807 8217 9521
1078 1963 2980 4078 6112 8321 9574
1138 1985 3050 4631 6384 8400 9602
1214 2068 3137 4635 6484 8635 9718
1254 2145 3275 4669 6705 8663 9926
1393 2328 3330 4793 6708 8671 9948
1569 2335 3356 4800 6743 8676
1659 2360 3372 4977 7043 8754
1685 2497 3470 5099 7259 8773
1769 2527 3549 5109 7334 8890
1780 2557 3553 5349 7388 8908

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:12/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 128306
2nd Prize Rs.7000/- 84244
3rd Prize Rs.3500/-
22553 28537 33184 35876 62756
80731 81234 86552 97744 99698
4th Prize Rs.200/-
2010 2731 4235 4275 4932 5062 6183
7515 8239 9127
5th Prize Rs.100/-
0222 3137 4033 4425 4835 5392 6591
7986 8652 9809
6th Prize Rs.50/-
0043 1685 3800 5909 6755 7687 9024
0178 1886 3821 5912 6809 7727 9484
0415 1963 3998 5979 6815 7743 9485
0425 2056 4006 6023 6963 7747 9516
0485 2127 4139 6028 7119 7826 9584
0600 2302 4286 6060 7135 7844 9788
0735 2591 4354 6223 7180 7904 9795
0764 2813 4550 6228 7256 7944 9810
0874 3323 4589 6366 7304 7959 9857
0939 3511 4611 6369 7359 7981 9874
1108 3678 4886 6386 7415 8158
1161 3748 5390 6411 7566 8275
1546 3757 5441 6574 7603 8402
1573 3780 5866 6631 7610 8619
1580 3791 5906 6690 7658 8810

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 332114
2nd Prize Rs.7000/- 57582
3rd Prize Rs.3500/-
11423 14021 16668 38301 46829
48289 60211 63602 90054 94512
4th Prize Rs.200/-
0364 2263 2872 5746 5854 6979 8019
8284 8864 9647
5th Prize Rs.100/-
0789 0965 2901 4103 4627 4733 5654
6756 8239 8969
6th Prize Rs.50/-
0017 1476 4117 5066 6853 7831 8846
0177 1631 4161 5160 6870 7900 8853
0294 1767 4165 5588 6940 7927 8986
0398 1807 4226 5602 6968 8032 9098
0403 1849 4361 5663 7044 8046 9430
0472 2135 4371 5682 7068 8081 9448
0561 2180 4374 5719 7217 8086 9463
0918 2517 4557 5984 7235 8098 9870
1023 2730 4704 6132 7303 8197 9871
1034 2800 4711 6254 7306 8406 9950
1054 2925 4757 6291 7345 8466
1147 2950 4797 6320 7538 8492
1170 3112 4810 6360 7725 8757
1221 3138 4909 6594 7811 8762
1381 3618 4950 6788 7820 8820

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:12/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 843407
2nd Prize Rs.7000/- 54847
3rd Prize Rs.3500/-
19531 21211 21981 32742 43304
54175 65543 76828 87225 98344
4th Prize Rs.200/-
1695 4150 4308 5045 6016 7568 7716
8763 9385 9758
5th Prize Rs.100/-
0387 0396 0618 1213 1355 1783 3483
4126 4538 4809
6th Prize Rs.50/-
0006 1041 2257 3875 5267 6614 8734
0028 1078 2258 3914 5303 6644 8925
0066 1129 2362 4208 5545 6714 9046
0108 1241 2622 4408 5638 6720 9072
0182 1337 2637 4449 5744 7046 9131
0294 1444 2767 4605 5844 7148 9133
0297 1470 2981 4680 5931 7239 9251
0652 1690 2993 4730 6111 7332 9697
0656 1762 3173 4737 6136 7512 9742
0688 1780 3230 4776 6151 7562 9900
0710 2089 3448 4831 6156 7589
0714 2112 3572 4836 6236 7655
0719 2129 3623 4880 6455 7733
0845 2144 3701 4980 6545 8234
1019 2154 3703 4991 6585 8317

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 742189
2nd Prize Rs.7000/- 75995
3rd Prize Rs.3500/-
18999 29536 31814 42735 53803
64343 75438 86515 97283 97528
4th Prize Rs.200/-
1229 3253 4198 5001 5084 5468 6534
7217 8664 9584
5th Prize Rs.100/-
1711 1998 3588 4780 5382 5464 7074
8441 8455 8532
6th Prize Rs.50/-
0016 1995 3380 5045 6201 7561 9059
0061 2178 3471 5086 6324 7711 9060
0199 2197 3563 5186 6381 7728 9098
0756 2487 3643 5223 6580 7869 9114
0940 2506 3815 5614 6592 8007 9246
1181 2582 3842 5633 6751 8133 9394
1275 2816 3896 5648 6827 8284 9473
1308 2907 3976 5732 6886 8286 9586
1345 2986 4408 5760 7050 8414 9826
1454 3002 4423 5870 7196 8416 9853
1578 3096 4504 5956 7269 8494
1591 3101 4593 5974 7405 8702
1669 3115 4851 6016 7408 8889
1772 3129 4919 6141 7440 8905
1914 3356 4982 6194 7460 9056

# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో జోరువానలు!

## తిరుమలకొండపై కుండపోత

**తిరుమల/తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త ప్రతినిధి:** సకాలంలో తోడైన ఈశాన్యరుతుపవనాలు, బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో జోరు వానలు కురుస్తున్నాయి. గతరెండు రోజులుగా మోస్తరుగా కురిసిన వర్షం శనివారం ఉదయంనుంచి జోరుగా పడుతతున్నాయి. గత రెండునెలలుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తోడు రెండురోజులు బలమైన వానలు కురుస్తుండటంతో జలాశయాలన్నీ వరద నీటితో కళకళలాడుతున్నాయి. శేషాచలం కొండల్లోని సప్తగిరులపై ఉన్న ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరు తోంది. తిరుపతికి సమీపంలోని చెరువులు, గుంటలు వరద నీటితో నిం డుతున్నాయి. ముఖ్యంగా రేణిగుంట సమీపంలోని మల్లిమడుగు ప్రాజెక్టు, శ్రీకాళహస్తి ప్రాంతంలో స్వర్ణముఖినది, చిత్తూరు వద్ద ఎన్టీఆర్ జలాశయం, ఫించా,పిచ్చాటూరు సమీపంలోని ఆరణియార్ జలాశయాలు నీటితో తొణికసలాడుతున్నాయి. రుతుపవనాలు సకాలం లో కదలికలు రావడం, బంగాళాఖాతంలో అల్పపీడనంతో తిరుపతి, చిత్తూరుజిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా నిత్యం లక్షమంది భక్తులతో రద్దీగా ఉండే తిరుమలకొండపై ప్రధాన



తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే దాదాపు 2,300 అడుగుల వరకు నీరు చేరింది. గోగర్భండ్యామ్‌లో వున్న నీటితో తిరుమల అవసరాలకు నాలుగునెలలు సరిపడే నీరుచేరింది. పాపవినాశనం,ఆకాశగంగ జలాశయం, కుమార ధార, పసుపుధార తీర్థాలు కూడా వరదనీటితో నిండుకుంటున్నాయి. రెండు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు రెండు రోజులుగా జనజీవనం స్తంభిం చింది. అనేక ప్రాంతాల్లో వర్షంతో చిరువ్యాపారులు, రైతులు, ప్రజాజీవనానికి ఆటంకాలు ఏర్పడ్డాయి. మరో రెండురోజులు జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ముందుజాగ్రత్తగా మత్స్య కారులు వేటకు వెళ్ళవద్దని,తిరుపతి జిల్లాలో తీర ప్రాంత మండలాలు తడ, సూళ్ళూరుపేట, వాకాడు. కోట, చిల్లకూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. ఓ వైపు రుతు పవనాల ప్రభావం మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తీవ్రంగా వర్షాలు కురిసే ప్రమాదం వుందని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా యంత్రాం గం కూడా అన్ని చర్యలు తీసుకుంది. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి 0877-2236004 నంబర్‌ను ప్రజలకు అందు బాటులో ఉంచింది. తిరుపతి జిల్లాలోనేగాక చిత్తూరుజిల్లాలోని పలు మండలాల్లో అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ హరిచందన్ రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపకశాఖ, రెస్క్యూటీమ్, ప్రత్యేక బలగాలను సిద్ధం చేసి అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా లోతట్లు ప్రాంతాల ప్రజలు, గ్రామీణ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు. తిరుమలకొండ పై కురుస్తున్న వర్షాలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జోరు వానలకు గదుల్లోంచి బయటకు రాలేక,ఆలయంలోపలకు తడుస్తూనే వెళుతున్నారు.

# ఎడతెరపిలేని వాన: వరదలా భక్తజనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజనులతో కిట కిట లాడుతుంది. శుక్రవారం నుంచి ఆలయంలో తండోపతండా లుగా భక్తులు కదలి వస్తున్నారు.దాంతో పుణ్యక్షేత్రం శివ నామస్మరణతో పునీతమౌతుంది.శనివారం ఉదయం నుంచి ఎడతెరపి లేని వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. రాహు కేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఇక అభిషేకాలు 103 సాయంత్రం నిర్వహించే ఏకాదశ మహాన్యాసపూర్వక అభిషేకాలు 51 జరిగాయి అంటే వర్షాన్ని సైతం భక్తులు లెక్క చేయక పూజలకు హాజరయ్యారు.

**భక్తి భావం ముందు వర్షం దిగదుడుపు:** వర్షాలు, తుఫాన్లును సైతం లెక్క చేయక శివభక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. కార్తీక మాసం కావటంతో భక్తులు కదలి వస్తున్నారు. వర్షం పడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు.ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజలు,మరో వైపు అభిషేకాలు జరిపించుకుంటున్నారు.

శుక్రవారం సుమారు 30 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. ఓ వైపు వర్షం కురుస్తున్నా భక్తులు పట్టించుకోకుండా హాజరయ్యారు. రాహుకేతుదోష నివారణ పూజలు ఐదు వేలు జరగగా అభిషేకాలు ఏనిమిది పదులు వరకు జరిగాయి. అయితే ఉదయం నుంచి ఆలలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వతహాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. వరుస సెలవులతో భక్తుల తాకిడి పెరుగుతుంది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లు మారింది. సన్నిధివీధి అంతా జన మయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 3వేలు వరకు జరిగినట్లు శ్రీకాళహస్తీ శ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.

**ఐదు వేలు దాటిన రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 1916 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్లులో 2199 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2679 మంది, రూ.750 టిక్కెట్లతో 1247, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 407 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 291 మంది, రూ.5వేల టిక్కెట్లు 78 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 103 శనీశ్వరాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 51 శనీశ్వరాభిషేకాలు 61,నిత్యకళ్యాణ సేవల్లో 4 జరిగినట్లు సమాచారం అందించారు.

**విశేష సంఖ్యలో అభిషేకాలు:** శివయ్య అభిషేక ప్రియుడంటారు.శనివారం రోజు ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకాలకు భక్తులు కిటకిట లాడుతారు. ఉదయం రాహుకాల సమయంలో అభిషేకాలంటే భక్తుల సందడి చోటు చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రికార్డు స్థాయిలో 103 లు అభిషేక టిక్కెట్లు జారి చేసారు. ఇక సాయంత్రం సంధ్యా సమయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించే సంప్రదాయం ఈ ఆలయంలో ఉంది. దీనికి51 టిక్కెట్లు జారి చేసారు.కేవలం 10 మందిని అనుమతించాల్సి న చోట ఇంత మందిని అనుమతించటంతో అభిషేక దర్శనం కూడ లఘుదర్శనంగా మారింది.

చంద్రబాబుపై రాయి దాడిఘటనలో

# భద్రతాధికారి వాంగ్మూలం

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు కాన్వాయ్‌పై రాయి దాడి సంఘటనల్లో గాయపడిన ప్రధాన భద్రతాధికారి మధుసూదనరావును నందిగామ పోలీసులు హైదరాబాద్ వెళ్లి విచారించారు. చంద్రబాబు ఇటీవల బాదుడే, బాదుడు కార్యక్రమంలో భాగంగా స్దానిక సీఎం రోడ్డులో రోడ్‌షో నిర్వహిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి దాడి విసిరారు.దాంతో ఆయన వెన్నంటి నడుస్తున్న మధుసూదనరావు గాయపడ్డారు. నెత్తుటి గాయమైన ఈ ఘటనపై హైదరాబాద్‌నుంచి పోలీసులకు ఫిర్యాదు పత్రం పంపారు. రాయి విసరడంతో తన గడ్డానికి రాయి తగిలినట్లుగా ఆయన ఆరోపించారు.దీనిపై నందిగామలో పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ ఘటనకు సంబంధించి మధుసూదనరావు దాడి జరిగినప్పుడు చంద్రబాబు వాహనానికి దిగువ వున్న తలకు తగిలిన గాయం నెత్తురు కారుతుండగా ఆయన వాహనం ఎక్కారనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. తరువాత ఆయన గడ్డానికి గాయమైనట్లు ప్రచారం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ నిర్వహిస్తున్న నేపథ్యంలో మధుసూదన రావు పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదని ఆ వర్గాల వాదన,ఆయనను విచారణకు పిలిచినా రాలేదని పోలీసులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబుతో కలిసి హైదరాబాద్ వెళ్లిన మధుసూదన రావు భద్రతా సిబ్బందికి చెందిన కానిస్టేబుల్‌తో నందిగామ పోలీసులకు ఫిర్యాదును పంపించారు. ఈ క్రమంలో నందిగామ పోలీసులు హైదరాబాద్ వెళ్ళి మధుసూధనరావు వాంగ్మూలాన్ని నమోదు చేసారు. ఈ ఘటనకు సంబంధించి పూర్వపు నందిగామ ఎంపీపీ, తెలుగుదేశం నాయకుడు దివంగత పరిమి యాకోబు కుమారుడు పరిమి కిశోర్, కార్తీక్ అనే యువకులపై స్థానిక తెలుగుదేశం శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపణలు చేసారు. ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకులు అధికార పార్టీలో ఉన్నారు.



# జనసేన నేత కిరణ్‌రాయల్‌కు బెయిల్

**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లో జనసేన పార్టీ ముఖ్యయువనేత, తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్‌కు ఎట్టకేలకు శనివారం ఉదయం నగరి కోర్టు బెయిల్ మంజూరుచేసింది. దీంతో నగరి పోలీసులు అరెసు చేసి తరలించిన ఉత్కంఠకు తెరపడింది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ముఖ్య అనుచరుడిగా, వీరాభిమానిగా కిరణ్‌రాయల్ నిలిచాడు. కిరణ్ రాయల్ కూడా రాజకీయంగా తనదైన శైలిలో అధికార వైసిపి నేతలపై,మంత్రులపై విరుచుకుపడుతున్నారు. తమ అధినేత పవన్‌కల్యాణ్‌పై నగరి వైసిపి ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా ఘాటైన విమర్శలు, వ్యాఖ్యలు చేసిన ప్రతి సందర్భంలోనూ కిరణ్‌రాయల్ ప్రతిగా స్పందిస్తూ ఆరోపణలు చేస్తూ వచ్చాడు. ఇటీవల చిత్తూరుజిల్లాకు చెందిన నగరి ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజాపై రాజకీయంగా వ్యాఖ్యలు చేశారు. దీంతో కిరణ్ పై నగరి పోలీసుస్టేషన్‌లో గతనెల 18న ఫిర్యాదు దాఖలైంది. ఈ కేసులో శుక్రవారం రాత్రి తిరుపతికి వచ్చిన నగరి పోలీసులు అదుపులోకి తీసుకుని శనివారం ఉదయం అరెస్టు చేశారు. భారీగా జనసేన చిత్తూరు, తిరుపతి జిల్లాల నేతలు నగరికి తరలివెళ్ళారు. అర్ధరాత్రి నుంచి ముఖ్యనేతలు కూడా కిరణ్‌కు మద్దతుగా నిలవడంతో, శనివారం ఉదయం పోలీసులు అరెస్టుచేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచడంతో బెయిల్ మంజూరు చేశారు. అయితే ఇది రాజకీయకుట్రగా జనసేన నేతలు అభివర్ణించారు.

# భారీ వర్షాలతో నేడు వనభోజనం రద్దు

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో తిరుమలలో టిటిడి చేపట్టే కార్తీకవనభోజనం భారీ వర్షాల కారణంగా మంగళవారంరద్దయ్యింది. ప్రతి ఏడాది కార్తీకమాసంలో గోగర్భండ్యామ్ సమీపంలోని పార్వేటమండపంలో ఉసిరిచెట్ల నీడన వనభోజనం ఏర్పాటుచేస్తారు. అయితే జోరుగా వానలు కురుస్తుండటంతో రద్దయ్యింది. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు జరిపించే స్నపనతిరు మంజనం శాస్త్రోక్తంగా యధావిధిగా ఆదివారం ఉదయం 10గంటల నుంచి 12గంటల మధ్య శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారికి వైభవోత్సవమండపంలో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆలయంలో జరగాల్సిన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.



# కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీకమాసవిశేషపూజల్లో భాగంగా తిరుపతిలోని టిటిడి అనుబంధశైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్షబిల్వార్చన శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో ఉదయం 3గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం, అలంకారం ,అర్చన నిర్వహించారు. ఉదయం6గంటల నుంచి మధ్యాహ్న 12గంటల వరకు లక్షబిల్వార్చన సేవ నిర్వహించారు. లక్ష బిల్వపత్రాలతో స్వామివారిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అర్చించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ పురవీధుల్లో ఊరేగించారు.కార్యక్రమంలో కపిలేశ్వరస్వామి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు,ఎఇఒ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ భూపతి,ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.



# అబ్దుల్‌గఫూర్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**శ్రీకాళహస్తి, నవంబర్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆర్.అబ్దుల్‌గఫూర్ ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి ఉర్దూ అకాడమీ ఆంధ్రప్రదేశ్ సెలక్షన్స్ కమిటీ రాష్ట్ర స్థాయి ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ప్రకటించారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆర్.అబ్దుల్‌గఫూర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. జాతీయ విద్యాదినోత్సవంనాడు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 11న గుంటూరులోని మైనార్టీ ఎడ్యుకేషన్ సెమినార్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, మైనార్టీ మంత్రి జనాబ్ అంజాద్‌బాషా, విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ హెచ్.నదీం అహ్మద్, డైరెక్టర్ డైరెక్టర్ ఆయుబ్ హుస్సేన్, పలువురు మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు ఆధ్వ ర్యంలో అవార్డును అందించి ఆయన్ను దుశ్శాలువ సత్కరించి ప్రశం సాపత్రాన్ని అందించడంతో పాటు నగదును చెక్కురూపంలో అందించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయున్ని పలువురు అభినందించారు.

# 'రిషికొండ'ను సందర్శించిన పవన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జనసేన అధినేత పవన్ విశాఖ పోలీసులకు జలక్ ఇచ్చారు. వేలాది మంది ప్రతిపక్ష నేతలను రిషికొండ ప్రాంతానికి అడుగుపెట్టనివ్వని విశాఖ పోలీసులకు పవన్‌కళ్యాణ్ దిమ్మదిరిగే షాక్ ఇచ్చారు. శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యేందుకు విశాఖ విచ్చేసిన ఆయన శుక్రవారం రాత్రి నొవోటెల్ హోటల్‌లో బస చేశారు. వేలాది మంది పోలీసులు ప్రధాని పర్యటన నేపథ్యంలో బందోబస్తులో తలమునకలై ఉన్నారు. ప్రధాని సభ సక్సెస్ కావడంతో అది తమ ప్రతాపమే అంటూ ప్రభుత్వ పెద్దలు ఆందోత్సవాల్లో మునిగి తేలారు. పోలీసు బలగాలు కూడా ప్రధాని పర్యటన సజావుగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు. రోజుల తరబడి వారు పడిన కష్టాన్ని నెమరువేసుకుంటూ సేదతీరుతున్న సమయంలో హఠాత్తుగా జనసేనాని తన మందీ మార్బలంతో వివాదస్పద ప్రాంతమైన రిషికొండ ప్రాంతాన్ని సందరి ్శంచేందుకు శనివారం సాయంత్రం బయలు దేరి వెళ్ళారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ పోలీసు బలగాలు హుటాహుటిన రిషికొండ చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారంటూ ఇప్పటికే పవన్ పలు పర్యాయాలు ప్రభు త్వంపై విరుచుకుపడ్డారు. అయితే రిషికొండను సందర్శించేందుకు తెలుగుదేశం, వామపక్షాల అగ్రనేతలు విశ్వప్రయత్నాలు చేసినా ప్రభుత్వం ఉక్కుపాదం మోపి వారి యత్నాలను అడ్డుకుంది. చివరికి హైకోర్టు న్యాయవా దులను సైతం రిషికొండ సందర్శనకు అనుమతి వ్వలేదు. అయితే అనూహ్యంగా శనివారం సాయంత్రం పవన్ రిషికొండ ప్రాంతాన్ని సందర్శించారు. అయితే కొండచుట్టూ ఎతైన బారికేడ్లు పెట్టి లోపల పనులు చేస్తుండడంతో బయట నుంచి కొండపై జరుగుతున్న పనులను పనవ్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం పవన్ రుషికొండ, రామానాయుడు స్టూడియో పరిసరాల్లోని బీచ్‌లో వాకింగ్‌చేసి కొంత సేపు సేదతీరారు. సమీ పంలోని మత్స్యకార గ్రామాన్ని సందర్శించారు. మత్స్యకారులతో సమావేశమైవారితో సమేకమయ్యారు.పవన్ వెంట జీవీఎంసీ కార్పొరే టర్ పీతల మూర్తియాదవ్, జనసేన రాజకీయాల విభాగం ఇన్‌చార్జి నాదేండ్ల మనోహర్, తదితరులు ఉన్నారు.



# చక్రం తిప్పిన వైసీపీ నేతలు, ఆఖర్లో మారిన వేదిక జాబితా

## ప్రధాని మోడీ సభావేదికపై నలుగురికే చోటు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** అనుకున్నంతా అయింది. చివరి నిముషంలో వైసీపీ నేతలు చక్రం తిప్పారు. చివరి నిముషంలో తమ పంతం నెగ్గించుకుని సత్తాచాటారు. శుక్రవారం రాత్రి వరకూ ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదికపై ఆశీనులయే వారి పేర్లు మొత్తం తొమ్మిది మందిని ఖరారు చేస్తూ పీఎంవో కార్యాలయం శుక్రవారం పేర్కొంది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ మినహా వైసీపీ అగ్రనేతలు ఎవ్వరూ లేరు. బీజేపీకి చెందిన ఎంపీలు సిఎం రమేష్, జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, పీవీఎన్ మాధవ్ పేర్లు ఉన్నాయి. దీనిపై వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరిపింది. బహిరంగ సభ సక్సెస్‌కు కొన్ని రోజులుగా రాత్రీ పగలూ కష్టపడి పనిచేసినా గుర్తింపు ఇవ్వకుండా సభా వేదికపై బీజేపీ నేతలకే అవకాశం ఇవ్వడం సరికాదని, తమకూ అవకాశం ఇవ్వాలని వత్తిడి తీసుకువచ్చినట్టు తెలిసింది. దీంతో ఎందుకొచ్చిన గొడవ అనుకుని నలుగురితో లిస్టు తయారు చేసి పంపినట్టు తెలిసింది. దీంతో శనివారం ఉదయం ప్రధాని సభా వేదికపై ప్రధానితోపాటు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిలు మాత్రమే ఆశీనులయ్యారు. కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ హిందీలో ప్రసంగించగా ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అచ్చ తెలుగులో మాట్లాడారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించి హిందీలో ప్రసంగాన్ని కొనసాగించారు. హిందీ ప్రసంగానికి ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ తెలుగులో అనువదించారు.ప్రధాని ప్రసంగిం చేటప్పుడు మాత్రమే మాధవ్ ట్రాన్స్‌లేటర్‌గా వేదికపైకి వచ్చారు.

# పవన్‌కల్యాణ్‌పై కేసు నమోదు

**తాడేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తాడేపలి పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఇటీవల పవన్ కల్యాణ్ ఇప్పటం పర్యటన నేపథ్యంలో కారుటాప్ పై ప్రయాణిస్తూ జాతీయ రహదారి పై ప్రయాణికులకు అసౌకర్యం కలిగించేలా వ్యవహరించారని ఆరోపిస్తూ తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది.తెనాలి మారిస్‌పేటకు చెందిన శివ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పవన్‌కళ్యాణ్ మరియు కార్ డ్రైవర్‌పై తాడేపల్లిపోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.హైవేపై పవన్ కాన్వాయ్‌ని పలు వాహనాలు అనుసరించడం,పవన్ కారు డ్రైవర్ రాష్ డ్రైవింగ్,ఇప్పటం గ్రామం వెళ్ళేసమయంలో పవన్ కళ్యాణ్ కారుపై కూర్చొని వెళ్ళడంపై ఐపిసి 336,రెడివిత్ 177 ఎం.వి.యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.



# స్వర్ణరథంపై విహారించిన విఘ్ననాథుడు

**కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త:** కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో స్వామివారు శనివారం సాయంత్రం ఉభయదేవేరులతో కలసి స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు ఆలయంలో స్వామివారికి సంకటహార చతుర్థి వ్రతం నిర్వహించగా సాయంత్రం స్వర్ణ రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధి, బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి మిరమిట్లు గొలుపుతున్న స్వర్ణరథంపై వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ మాడా వీధుల్లో ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యా సాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణిలతో పాటు ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలోనూ శ్రీవారిసేవ తరహాలో 'గురుపాదసేవ'

## శ్రీవారి సేవకుల సేవలు అద్భుతం: తిరుమలలో మంత్రాలయ పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి





**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ,పుణ్యక్షేత్రం తిరుమలలో లక్షమంది భక్తులకు తమవంతుగా అంకితభావ సేవలందిస్తున్న శ్రీవారిసేవకుల తరహాలో మంత్రాలయం గురురాఘవేంద్రస్వామి క్షేత్రంలో కూడా'గురుపాదసేవ' పేరుతో స్వచ్ఛందసేవను ప్రారంభించేందుకు చూస్తామని మఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. వారితోటి యాత్రికులకు సేవలందించడానికి,వారి కుటుంబాలు స్నేహితులను విడచిపెట్టి వచ్చి సేవచేయడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది భక్తులు వస్తుండగా, మంత్రాలయానికి 65వేలమంది వరకు భక్తులు వస్తున్నారని తెలిపారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తన శిష్యులతో కలసి శనివారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి శ్రీవారి సేవకుల సేవాసదన్, అన్నప్రసాదం భవనం సందర్శించారు. అంకితభావంతోశ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. స్వచ్ఛందంగా సేవకులుగా పేర్లు నమోదు చేసుకుని 13లక్షలమంది సేవకులకు తమ నిష్కళంకమైన సేవలందించడం గొప్ప విషయమన్నారు. అన్నమయ్య,త్యాగయ్య, పురందరదాసు, వెంగమాంబ వంటి గొప్ప భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో మోక్షాన్ని పొందారని అన్నారు. తిరుమలలో శ్రీవారి సేవకు సేవకులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, వసతి, శ్రీవారి సేవా వాలంటీర్లకు విధుల కేటాయింపును శిష్యులతో కలసి పరిశీలించారు. అన్నప్రసాదం భవనంలో భక్తులు స్వీకరించిన అన్నప్రసాదాలను స్వామి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సుబుదేంద్రతీర్థస్వామి శిష్యులతో కలసి అన్నప్రసాదాల తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజిఓ బాలిరెడ్డి, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, ఎఇఓ గోపీనాథ్, ఏపిఆర్ఓ నీలిమారావు, కోఆర్డినేటర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిలో సంతృప్తికరమైన సంస్కరణలు

**పావులూరు పద్మనాభమ్**

సాక్షాత్తు అలవైకుంఠమ్‌లో శ్రీమహావిష్ణువే ఇల వైకుంఠమ్‌లో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడుగా,ఏడుకొండల వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించాడని పురాణాల ఐతిహ్యం. కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్‌గా, ఇలవేల్పుగా కీర్తింపబడుతూ, కటి,వరదహస్తంతో తనను శరణుజొచ్చిన భక్తుల కోర్కెలు తీర్చుతూ వడ్డీకాసుల వెంకన్నగా ఖ్యాతిచెందాడు. ప్రపంచంలోని కోట్లాదిమంది భక్తులు అనాది కాలంనుంచి నేటికీ ఆ దివ్యమంగళవిగ్రహరూపాన్ని క్షణకాలం వీక్షించి తమ మొక్కులు తీర్చుకుందామని రోజుకు లక్షమంది వరకు ఏడుకొండలకు చేరుకుంటున్నారు. రోజురోజుకూ, ఏడాదికేడాది శ్రీవారి భక్తులసంఖ్య రెట్టింపవుతుండటంతో అదే రీతిలో సౌకర్యాలు, దర్శనం కల్పించడంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రణాళికలురూపొందించి అమలు చేస్తున్నారు. ఐదారు దశాబ్దాల క్రిందట రోజంతా వెయ్యి మంది నుంచి 2వేలమంది లోపు సామాన్యభక్తులు,రాజులు మూడు నామాల దేవుడ్ని దర్శనం చేసుకున్న సంఖ్య నుంచి నేడు లక్షమంది భక్తులకు దర్శనంచేయించే స్థాయికి టిటిడి చేరింది. టిటిడి గణాంకాలను బట్టి చూస్తే తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య ఏపాటిగా రెట్టింపవుతుందో అర్థమవుతుంది. మహంతుల పాలన నుంచి 1933లో టిటిడి పాలన అధికారుల పాలకమండలి చేతికి వచ్చింది. అప్పటి నుంచి క్రమేణా పెరుగుతున్నభక్తులకు తగ్గట్లు ఆ దేవదేవుని దర్శనం చేయిస్తున్నారు. 1951వ సంవత్సరంలో రోజుకు సరాసరి 619మంది భక్తులు వెంకన్నను దర్శనం చేసుకున్నారు. ఏడాదిలో 2.26 లక్షలమంది వరకు భక్తులు మాత్రమే సాఫీగా కులదైవాన్ని దర్శించుకునేవారు. ఆ తరూవాత 1961లో రోజుకు 3,197 మంది భక్తులు పెరిగారు.ఏడాదంతా 11.67లక్షలమంది భక్తులకు దర్శనం చేయించారు. ఇలా ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 1971లో రోజువారీగా 9,299మంది భక్తులకు దర్శనం చేయించగా సంవత్సరం పూర్తిగా 33.94 లక్షలమందికి మాత్రమే దర్శనం చేయించగలిగారు. 1981లో రోజుకు 21,786మంది లెక్కన ఏడాదిలో 79.52లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.ఇదే తరహాలో ఏరోజుకారోజు పెరుగుతున్న భక్తులు, ఏడాదిలో రెట్టింపయిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు 1991లో రోజుకు 32,332మంది భక్తులు లెక్కన ఏడాదిలో 1,18,01,000మందికి దర్శనం చేయిస్తూ వచ్చారు. 2001లో అనూహ్యంగా పెరిగిన సామాన్యభక్తుల రద్దీతో రోజుకు గోవిందుని దర్శనానికి 65వేలమంది భక్తులకు చేరారు. సంవత్సరమంతా 2,37,25,000మంది దర్శనం చేసుకోగలిగారు. ఈసంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ వస్తోంది. 2011లో రోజుకు సరాసరి 70వేలమంది భక్తులకు మహాలఘులోనే గోవిందుని దర్శనం చేయించేలా ప్రణాళికలు అమలు



చేసి ఏడాదిలో2,55,50,000మంది భక్తులు దర్శనం చేయించారు. 2019వ సంవత్సరానికి ఏడుకొండల వెంకన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. ఆ ఏడాది రోజుకు75వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా మార్పులుచేసి,ఏడాదిలో 2,75,08,084మందికి దర్శనం కల్పించారు.ఇలా ఏడాదికేడాది శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో టిటిడి కూడా తమవంతుసేవలను రెట్టింపు చేస్తూ మార్పులు చేర్పులకు శ్రీకారం చుడుతోంది. సాఫీగా,తోపులాటకు ఆస్కారం లేకుండా భక్తులు క్యూలైన్లలోంచి కంపార్టుమెంట్లలోనికి చేరుకునేలా వందల సంఖ్యలో ఉద్యోగులు, సిబ్బంది సేవలందిస్తున్నారు.కొండపై 30వేల మంది భక్తులకు మించితే వసతి కూడా దుర్లభంగా మారింది. సామాన్యభక్తులు తిరుపతిలోనే వసతి సౌకర్యం పొందిబసచేసేలా వినూత్నంగా కార్యాచరణ అమలుచేస్తున్నారు.

"ఏడుకొండలవాడా...వేంకటరమణా,ఆపదమొక్కులవాడా....అనాధరక్షకా గోవిందా,గోవింద"అంటూ తిరుమలకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న సామాన్య భక్తులకు సత్వరదర్శనమ్ కల్పించే ఉన్నతాశయంతో తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకున్న సంస్కరణలతో సామాన్య భక్తుడు సంతృప్తి చెందుతున్నాడు. సాధారణ రోజుల్లోనేగాక వారాంతం,ప్రత్యేక పర్వదినాల్లో ఏడుకొండలకు చేరుకున్న భక్తులు గంటలతరబడి క్యూలైన్లలో, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచిఉండాల్సిన అవసరం లేకుండా సమయనిర్ధేశిత సర్వదర్శన ఉచితటోకెన్ల జారీతో సామాన్య భక్తులు రెండుమూడుగంటల్లోపే ఇష్టదైవాన్ని దర్శించుకుని పులకించిపోతున్నారు. దాదాపు ఎనిమిదినెలల తరువాత టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సుదీర్ఘ ఆలో చనలతో ,పక్కాప్రణాళికలతో అమలుచేసిన ఈ టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లతో తెలుగు రాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, ఒరిస్సా,ఢిల్లీ తదితర రాష్ట్రాలనుంచి భక్తులు తమ తిరుమల యాత్రను ముందుగానే రూపొందించుకుని చక్కగా ఆ దేవదేవుడి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. టైమ్‌స్లాట్ అమలుకాకముందు 30వేలమందికిపైగా భక్తులు సంఖ్య కొండపైకి చేరితే కంపార్టుమెంట్లు దాటి వెలుపల ఐదు కిలోమీటర్లు వరకు గోగర్భండ్యామ్,శిలాతోరణం వరకు భక్తులు అదనపు క్యూలైన్లలోనికి చేరుకోవాల్సిన పరిస్థితి ఉండేది. సామాన్య భక్తులకు కలియుగప్రత్యక్షదైవమ్ దివ్యమంగళ స్వరూప దర్శనాన్ని సకాలంలో, సత్వరం చేయించేందుకు టిటిడి పెద్దలువేసిన మరో అడుగులో ఉదయత్పూర్వం వేళ 5.15గంటల నుంచి 8గంటల వరకు అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో ప్రస్తుతం అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పూర్తిగా సంస్కరణలు తీసుకువస్తూ,డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు ఉదయం 8గంటలకు బ్రేక్ సమయాన్ని అమలుచేసేలా సాంకేతికంగా సిద్ధమయ్యారు.ఈ మార్పుతో రద్దీరోజుల్లోనేగాక సాధారణ రోజుల్లోనూ వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రిసమయంలో నిరీక్షించే భక్తులకు తెల్లవారుజామున 3.30గంటలకే వెంకన్న దర్శనభాగ్యం కలగనుంది. ఉదయం 8గంటల వరకు నిరంతరాయంగా సామాన్య భక్తుల సర్వదర్శనం అమలుచేసే అవకాశంకలిగింది. తిరుమల తిరుపతి దేవస్థానమ్ అమలుచేస్తున్న పలురకాల దర్శనాల్లో రోజువారీగా సరాసరి 80వేలమందికిపైగా భక్తులకు మహాలఘులో జయవిజయుల వరకే అనుమతించి గోవిందుని దర్శనం చేయిస్తున్నారు. ఇందులో ప్రస్తుతం అమలవుతున్న టైమ్ స్లాట్ సర్వదర్శన టోకెన్లు శని,ఆది,సోమ, బుధవారాల్లో రోజుకు 25వేల టోకెన్లు, మంగళ,గురు,శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేస్తుం డటంతో పొందిన భక్తులు అదేరోజు నిర్ధేశిత సమయానికి గంటముందు కొండపైకి చేరుకుని సకాలంలో ఇష్టదైవాన్ని దర్శించుకో గలుగుతున్నారు.దీనివల్ల వసతి ఇబ్బందులు కూడా తగ్గాయి. చాలావరకు భక్తులు తిరుపతిలోనే వసతిపొందుతున్నారు. ఇక 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లద్వారా రోజుకు 30వేలమంది వరకు భక్తులు, విఐపి బ్రేక్, శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్, ఆర్జితసేవలు ,సుపథం ప్రవేశ మార్గందర్శనాలు మొత్తం కలిపి సుమారుగా ఆరువేల మంది భక్తులు వరకు తిరుమలకు చేరుకుంటున్నారనేది టిటిడివర్గాల అంచనా. ఎటువంటి టోకెన్లు,దర్శన టిక్కెట్లు లేని భక్తులు మరో 20వేలమందివరకు నేరుగా సప్తగిరులకు చేరుకుంటున్నారు. ఈ భక్తులు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రద్దీలేని రోజుల్లో నాలుగుగంటల్లో, రద్దీ పెరిగితే 20గంటల వరకుకూడా నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఇప్పటికే సామాన్యభక్తుల అంగప్రదక్షణ టోకెన్లు, వృద్ధులు, దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు పూర్తిస్థాయి లో ఆన్‌లైన్‌లోనే జారీచేసి సకాలంలో సేవలందుకునేలా చూస్తున్నారు. టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు అమలవుతున్న నవంబర్ 1నుంచి కొండపైకి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య గమనిస్తే నవంబర్ 1న 72,176మంది భక్తులు, 2న 68,995మంది, 3న 70,263మంది, 4వతేదీ 63,670మంది, 5వతేదీ 82,604మంది,6న 84,211భక్తులు, 7న 74,094మంది, 8న 22,423మంది(చంద్రగ్రహణంకారణంగా),9న 66,946 మంది, 10వతేదీ 61,304మంది, 11న శుక్రవారం రోజు 57,104మంది మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ●

"నిత్యకల్యాణం పచ్చతోరణం"గా విరాజిల్లుతున్న తిరుమల కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున సుప్రభాత సేవ నుంచి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు జరిపించే సేవల్లో అవసరమైన ప్రసాదాల తయారీతోపాటు రోజూ మూడుపూటలా నివేదించే నైవేద్య ప్రసాదాల తయారీకి అవసరమైన ఆహారపదార్థాలు,పాలు,పెరుగు,నెయ్యితదితరవాటిని గో ఆధారిత వ్యవసాయంతో పండించినపంటల ఉత్పత్తులు, దేశవాళి గోవుల నుంచి సేకరించిన పాలు వినియోగిస్తున్నారు.ఇందుకు అవసరమైన దేశవాళి గోవులను టిటిడి గోశాలల్లో500వరకు తీసుకువచ్చేలా దాతలసహకారం కోరింది. ఇప్పటికే 200వరకు దేశవాళిగోవులు ఉత్తర భారత దేశంనుంచి కాంక్రీజ్,సాహివాల్, గిర్‌జాతులకు చెందినవి తిరుమల,తిరుపతిలోని టిటిడి గోశాలల్లో ఉన్నాయి.దేశవాళి గోవుల నుంచి సేకరించిన నాలుగువేలలీటర్ల స్వచ్ఛమైన ఆవుపాల ద్వారా సొంతంగా పెరుగు,దానినుంచి వెన్నసేకరించి నెయ్యిని తయారుచేసేలా చర్యలుచేపట్టారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3గంటలకు జరిగే సుప్రభాతసేవలోనూ నవనీతం ఈగోవుల నుంచి సేకరించిన పాలతోనే ఆలయ అర్చకులు శ్రీవారికి నివేదిస్తున్నారు. సాధారణంగానే దేశవిదేశాల నుంచి తిరుమల కొండపైకి వస్తున్న లక్షలాదిమంది భక్తులు తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటికొండపైకి చేరుకుంటే ఎక్కడనుంచి ఎటువెళ్ళాలోతెలియని ఆయోమయం ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు ఆధునిక సాంకేతికత అమలుచేస్తూ టిటిడి భక్తులకు సులువుగా శ్రీవారి ఆలయం,పద్మావతి విచారణకార్యాలయం,సిఆర్ఒ, రాంభగీచా అతిథిగృహాలు, వరాహస్వామి విశ్రాంతిభవనాలు, కల్యాణవేదిక తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు వీలుగా"మార్గదర్శిని" పేరుతో శ్రీవారిసేవకులు క్యూఆర్ యాప్‌ను సిద్ధంచేశారు. భక్తులు ఆండ్రాయిడ్ ఫోన్‌చేతిలో ఉంటే చాలు కొండపై ఎవరినీ అడగకుండా ఒక చోటనుంచిమరోచోటుకు సులువుగా చేరుకునేలా క్యూఆర్ కోడ్‌స్కాన్‌చేస్తే క్షణాల్లో మార్గం రూట్ కళ్లముందు ఉంటుంది.అలాగే దాదాపు40విభాగాల సమాచారం ఇందులో నిక్షిప్తం చేసింది.

---

# మరో ఆధిక్య పోరు..

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

ఎవరు ఎక్కువ?అనే తూకం మొదలు పెడితే అది ఎన్ని తీవ్ర పరిణామాలకైనా దారితీయవచ్చని తమిళనాడు, కేరళ, తెలంగాణలో రాజకీయ వాతావరణం పరిశీలిస్తే అర్థమవుతుంది. గవర్నర్ రాష్ట్రానికి ప్రథమ పౌరుడు. అది రాజ్యాంగం ద్వారా ఆయనకు లభించిన ప్రత్యేకహోదా. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎన్నుకొన్న వ్యవస్థ.గవర్నర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు తలెత్తకూడదని అనలేం కానీ,తలెత్తితే మాత్రం అవాంఛనీయ పరిణామాలు రెండు వ్యవస్థలూ ఎదుర్కొనవలసి వస్తుందనీ, తద్వారా పాలనలో కొన్ని చిక్కులు తలెత్తుతాయనీ, అనిపిస్తుంది. గతవారం అటు కేరళలోను,ఇటు తమిళనాడులోను రెండు తీవ్ర పరిణామాలు సంభవించాయి. గవర్నర్‌గా ఉన్న ఆర్‌ఎన్ రవి తమకు వద్దంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రపతికి లేఖరాయడంతో ఆ ఉదంతం పెద్దసంచలనం సృష్టించింది. వెంటనే గవర్నర్‌ను మార్చాలంటూ రాష్ట్రపతికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గత బుధవారం (9,నవంబరు) పంపిన 9 పేజీల లేఖను స్టాలిన్ తరువాత మీడియాకు విడుదల చేస్తూ,వెంటనే ఆయన్ని వెనక్కి పిలవాలని రాష్ట్రపతిని కోరినట్లుగా తెలిపారు. డిఎంకె ఎంపీలతోపాటు రాజ్యసభ, లోక్‌సభలోని మరో 46మంది ఎంపిలు కూడా ఆ వినతి పత్రంపై సంతకాలు చేయడం గమనించవలసిన అంశం.ఆ వినతిపత్రం కాపీని కేంద్రహోంమంత్రి అయిన అమిత్ షాకు కూడా పంపించారు. అప్పటి నుంచి నాలుగైదు రోజులుగా ప్రభుత్వం, గవర్నర్ మధ్య రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. అటు కేరళలోనూ ఇదే పరిస్థితి. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదా నుంచి గవర్నర్‌ను తప్పించే బిల్లును కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఆమోదిస్తూ,దానికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను జారీ చేయవలసిందిగా గవర్నర్‌నే కోరింది.అంటే గవర్నర్‌ను ఛాన్సలర్‌హోదా నుంచి తొలగించే బిల్లును ఆమోదించాలని ఆ గవర్నర్‌నే కోరిందన్నమాట. గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ ఆర్డినెన్స్ జారీ చేయకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తామంటూ పినరై విజయన్ ప్రభుత్వం ప్రకటించడంతో కేరళలో ఈ ఉదంతం కూడా పెనుసంచలనమే సృష్టిస్తోంది. ఇలా కేరళ,తమిళనాడులో గవర్నర్ల వ్యవస్థపై ఇంత తిరుగుబాటు జరుగుతున్న సమయంలోనే తెలంగాణలో కూడా గవర్నర్- రాష్ట్రప్రభుత్వం మధ్య గండి మరింత పెద్దదయింది. గవర్నర్ తమిళిసై మీడియా సమావేశం పెట్టి, తన ఫోన్‌ను ప్రభుత్వం ట్యాప్ చేయిస్తున్నదనే అనుమానం కలుగుతున్నట్లుగా చెప్పడంతో ఇప్పుడు అది కూడా పెనుదుమారమే రేపుతోంది. దక్షిణాది మూడు రాష్ట్రాలలో గవర్నర్ల-



ఆర్.ఎన్.రవి

ప్రభుత్వాల మధ్య వివాదాలు విద్యావ్యవస్థకు చెందినవే కావడం, గమనించవలసిన మరో అంశం.విశ్వవిద్యాలయాలలో వైస్ ఛానలర్ల, ఇతర అధ్యాపక సిబ్బంది నియామకాలు ఎక్కువగా వివాదాస్పదమవుతున్నాయి. కేరళలో 10 విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లకు గవర్నర్ జారీచేసిన షోకాజ్ నోటీసు వివాదాస్పదం కాగా,తెలంగాణలోనూ వర్సిటీ నియామకాల వ్యవహారమే ఉభయుల మధ్య వివాదాలకు కారణమవుతోంది. తమిళనాడులోనూ ఇదేపరిస్థితి. ప్రభుత్వం పంపిన 20బిల్లులు గవర్నర్ వద్దపెండింగ్‌లో ఉండిపోయాయి. ఆరు నెలలు దాటుతున్నా గవర్నర్‌వాటికి ఆమోదముద్ర వేయడం లేదనీ, ఇలా అయితే పాలనసాగడం కష్టమనీ స్టాలిన్ ఆరోపణ. గవర్నర్ చేసే ప్రకటనలు రాష్ట్రంలో శాంతిభద్రతలను విచ్ఛిన్నం చేసేవిగా ఉన్నాయని కూడా ముఖ్యమంత్రి అభియోగం.ఎంపీలు కూడా గవర్నర్‌ను నిశితంగా విమర్శిస్తున్నారు. ఆ బిల్లులను పెండింగ్‌లో ఎందుకు ఉంచవలసి వచ్చిందో గవర్నర్ చెప్పకపోవడంకూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. మద్య నిషేధం వంటి ప్రజ లకు పనికివచ్చే బిల్లులపై కూడా గవర్నర్ ఆమోదముద్ర పడడం లేదనీ, ఇలా అయితే పరిపాలన స్తంభిస్తుందనీ స్టాలిన్ అంటున్నారు. పెండింగ్‌లో ఉన్న 20బిల్లులలో కొన్ని ముఖ్యమైనవి ఉన్నాయనీ,వాటిలో నీట్‌కు సంబంధించిన బిల్లుకూడా ఉన్నదనీ ఆయన అంటున్నారు. ఇదిఆలోచించవలసిన విషయమే. గవర్నర్ కారణం ఏదైనా,ప్రజావసరాలకు సంబంధించిన అంశాలు వెంటవెంటనే పరిష్కారమైతేనే పరిస్థితులు అదుపులో ఉంటాయి. వైద్యకళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ అర్హత ప్రవేశపరీక్ష (నీట్) నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని స్టాలిన్ ప్రభుత్వం కోరుతోంది. దానికోసం అసెంబ్లీలో రెండుసార్లు తీర్మానం చేశారు కూడా. ఆ తీర్మానం ప్రతిని రాష్ట్రపతికి ఆమోదానికి పంపకుండా గవర్నర్ రవి చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉంచడంతో అది ఇప్పుడు రాకీయంగా ప్రతికూల పరిస్థితిని సృష్టిస్తోంది. మూడువారాల క్రితం కోయంబత్తూరులో సంభవించినకారు పేలుడు కేసును ఎన్‌ఐఎకు అప్పగించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నదంటూ గవర్నర్ రవి ఆరోపిస్తున్నారు. ఈ కేసు ఆయనకు సంబంధించిన వ్యవహారం కాదనీ, అనవసరంగా గవర్నర్ జోక్యంచేసుకుంటూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారనీ స్టాలిన్‌ఆరోపిస్తున్నారు. ఇలా గవర్నర్, సిఎం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తుండడంతో రాజకీయాలలో ఉన్నవారందరికి మంచి కాలక్షేపం దొరికినట్లవుతోంది. మాజీ ఐపిఎస్ అధికారి అయిన గవర్నర్ రవి పాలనాయంత్రాంగం లొసుగులను బహిరంగంగానే విమర్శించడంతో అదికూడా వివాదాస్పద మవుతోంది. ఈ మూడు రాష్ట్రాలలోను నియామకాలే ఎక్కువగా విమర్శలను ఎదుర్కొంటున్నాయి.ఆ లొసుగులను గవర్నర్లు ప్రశ్నించడాన్ని ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి.ఎక్కడో అక్కడ వాటికి ఫుల్‌స్టాప్ పడకపోతే పాలన నిజంగానే స్తంభిస్తుంది. ప్రజాస్వామ్యవిధానంలో అది శ్రేయస్కరం కాదు గనుక సామరస్య ధోరణిలో గవర్నర్లు, ప్రభుత్వాలు పయనించడం చాలా అవసరం. ●


---

# బైడెన్‌కు చెక్‌పెడుతున్న మధ్యంతర ఎన్నికలు

అమెరికా

**గన్ని మోహన్**

ప్రపంచదేశాలను నిత్యం శాసిస్తూ ఆంక్షలు విధిస్తూ తన గుప్పిట్లోకి తీసుకునేందుకు శాయశక్తులా కృషిచేసే అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికలు ఇపుడు ప్రపంచదేశాల్లో ఆసక్తిని రేపుతున్నాయి. ఎన్నికైన అధ్యక్షుడు రెండేళ్ల పూర్తిచేసుకున్నతర్వాత సెనేట్, ప్రతినిధుల సభలకు ఈఎన్నికలు జరుగుతాయి. ఒకవిధంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షుల పనితీరుకు ఈఎన్నికలు రిఫరెండమ్ వంటివేనని చెప్పాలి. అమెరికాలోని ఉభయసభలకు జరిగే ఈ మధ్యంతర ఎన్నికలు ప్రస్తుత ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తాయి. వాస్తవానికి ఇపుడుజరిగిన మధ్యంతర ఎన్నికల్లో రెండేరెండుపార్టీలమధ్య పోటీ ఉంది. రెండు చట్టసభల్లోను రిపబ్లికన్లు,డెమొక్రాట్లమధ్యనే ఈ పోటీ ఎదురవుతోంది. ప్రస్తుతం ప్రతినిధులసభలో డెమొక్రాట్లకే స్వల్పమార్జిన్‌ఉంది. ఈ ఎన్నికలతో ఏ నిమిషంలో అయినా రిపబ్లికన్లు పైచేయి సాధించే ఛాన్స్ కూడా లేకపోలేదు. ఇక ప్రతినిధులసభలో చట్టాలుచేస్తే ఏచట్టాలపై ఓటువేయాలో ప్రతినిధులసభ నిర్ణయిస్తుంది. వాటిని ఆమోదించడం లేదా తిరస్కరించే హక్కు సెనేట్‌కు ఉంటుంది.అధ్యక్షుడు చేసిన నియామకాలను సెనేట్ నిర్ధారిస్తుంది.అత్యంత అరుదుగానే అధ్యక్షుడికి వ్యతిరేకంగా విచారణజరపవచ్చు. ప్రతి రాష్ట్రానికి ఇద్దరు సెనేటర్లు ఆరేళ్లపదవీకాలానికి ఎన్నికవుతారు. ప్రతినిధులసభకు రెండేళ్లపదవీకాలంతో చిన్నచిన్న జిల్లాలనుంచి ప్రతినిధులుగా ఎన్నికవుతుంటారు. ఈ నెలలోనే ప్రతినిధులసభ, సెనేట్‌లో మూడోవంతు స్థానాలు,ప్రధానరాష్ట్రాలకు గవర్నర్, స్థానిక అధికారుల సీట్లకు ఎన్నికలుజరుగుతాయి. ప్రస్తుతం 435 మంది ప్రనిధులసభలో డెమాక్రాట్లకే ఐదుసీట్లు ఎక్కువ ఉన్నాయి. 36మంది సెనేటర్లు గవర్నర్లను ఎంపిక చేస్తారు. ప్రస్తుతంఎన్నికల్లో డెమొక్రాట్లకు 44శాతం, రిపబ్లికన్లకు 40శాతం మద్దతు ఉంటుందని సర్వేల్లో తేలింది. ఎగ్జిట్‌పోల్స్‌లో చూస్తే రిపబ్లికన్లకే హవా ఉంటుందని తేలింది. పెన్సిల్వేనియా, కాలిఫోర్నియా, ఓహియో, నార్త్‌కరోలినా వంటిరాష్ట్రాలు ఇపుడు ఎన్నికల రేసులో కీలకంగా ఉన్నాయి. 30సీట్లకు ప్రతినిధులసభలో గట్టిపోటీ ఉంటుంది. సెనెట్‌లోని 35స్థానాల్లో నాలుగు సీట్లకుపోటీ ఎక్కువ ఉంటుంది. నెవాడా,ఆరిజోనా,జార్జియా, పెన్సిల్వేనియాస్థానాల్లోనే ఈ పోటీ ఉంటుందని అంచనా. ఈ మధ్యంతర ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత కీలకం అవుతుంది.సహజంగానే అధ్యక్షుడిపార్టీకి బలం తగ్గుతుంది. అదే ఇపుడు బైడెన్‌కు ఆందోళన కలిగించే అంశం. ఓటర్లమధ్య బైడెన్‌కు ఆమోదం రేటు 50శాతంకంటే తక్కువగానే ఉంది.ఎన్నికల్లో విజయం సాధిస్తే బైడెన్ తన పాలసీలు కొనసాగిస్తారు. హెల్త్



బైడెన్

కేర్ కార్యక్రమాలు, వాతావరణ మార్పులు, అబార్షన్ హక్కులు పరిరక్షణ, గన్ కల్చర్‌ను అదుపుచేయడం వంటివి ముఖ్య బాధ్యతలుగా బైడెన్‌కు నిలుస్తాయి. ఇపుడు సెనేట్, ప్రతినిధుల సభ వేటిలో రిపబ్లికన్లు పెరిగినా బైడెన్‌కు చెక్‌పెట్టే వీలుంటుంది. దర్యాప్తు కమిటీలపై పట్టుపెంచుకోగలుగుతారు. దీనివల్ల అమెరికా క్యాపిటల్‌పై దాడి చేసిన కేసు ముగిసే అవకాశంకూడా లేకపోలేదు. రిపబ్లికన్లకు పట్టుపెరిగితే జోబైడెన్ చిన్నకొడుక్కి చైనా వ్యాపార సంబంధాలు, ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా దళాలవిరమణ, బైడెన్ కొత్తనియామకాలు చేయడం కూడా కష్టం కావచ్చు. అలాగే బైడెన్ విదేశాంగ విధానాలకు కూడా ఆటంకాలు కలుగుతాయి. బైడెన్‌కు ఏకైకమార్గం వీటో హక్కు. ఈ హక్కును ఉపయోగించుకుని రిపబ్లికన్ల పట్టును వీగిపోయేలా చేసుకునే వీలుంటుంది. బైడెన్ పగ్గాలుచేపట్టిన తర్వాత వలసలు, నేరాలు, జీవన వ్యయం పెరుగుదల ప్రధాన అంశాలుగా రిపబ్లికన్లు ప్రచారం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, వలసలు హింసాత్మక నేరాలవైపు తిప్పేందుకు చేసేప్రయత్నాలు ఫలిస్తాయా అన్నది ఇపుడు వేచిచూడాల్సిందే. మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు మెజార్టీ సాధిస్తే బైడెన్ తన విధానాలతో ముందుకుపోతారు.ముఖ్యంగా ఉక్రెయిన్‌కు సాయం విషయంలో మరింత ముందడుగు ఉంటుంది.ఇటీవలి ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన ప్రతినిధులు కూడా మధ్యంతర ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు.ఇది జోబైడెన్‌కు కలిసొచ్చేఅంశం. అధ్యక్ష ఎన్నికల్లోకూడా భారతీయులకు అత్యంతప్రాధాన్యం ఇచ్చిన బైడెన్ ప్రతివిభాగంలోను భారత మూలాలున్న వ్యక్తులకు ఉన్నతకొలువుల్లో ప్రాధాన్యంఇచ్చారు. భారతీయ మూలాలున్న ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కావడం కూడా బైడెన్‌కు ప్రతి విభాగంలోను కలిసొచ్చింది. చైనాతో సంబంధాలు, తైవాన్‌పై చైనా సైనికచర్యకు ధీటుగా అమెరికా తైవాన్‌కుఇచ్చే వత్తాసు వంటివి కూడా కీలకంగా మారతాయి. బైడెన్ పాలనా పగ్గాలు చేపట్టి రెండేళ్ల పూర్తయినతర్వాత జరిగిన ఈ మధ్యంతర ఎన్నికలు రానున్న అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలకు దిక్సూచి వంటివి.రానున్న రెండేళ్ల పాలనలో అధికారపార్టీ మరింత అప్రమత్తంగా వ్యవహరించేందుకు ఈ ఎన్నికలు తోడ్పాటు నిస్తాయి. అందుకే ప్రస్తుత అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరింత రక్షణాత్మక వ్యూహంతో ముందుకుపోతుండాలి. ఉత్తరకొరియా, ఇరాన్, రష్యా, చైనా వంటి దేశాల పట్ల అనుసరించే వ్యూహాలు ప్రస్తుతం ఈ ఎన్నికల పైనా ప్రభావం చూపిస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ఆసియా, ఐరోపా దేశాలతో ఉన్న దౌత్య, వాణిజ్య సంబంధాలు కూడా ఇపుడు బైడెన్ సర్కారుకు కీలకం అవుతున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ ప్రాభవాన్ని కట్టడి చేయాలంటే అగ్రరాజ్యం అధ్యక్షుడు మరింత ముందుచూపుతో కొనసాగాల్సిన పరిస్థితులు అలుముకున్నాయి. మరీ ముఖ్యంగా చైనాతో ముదురుతున్న విభేదాలను పరిష్కరించుకోవడంలోనే ఇపుడు బైడెన్ పాలనా దక్షతకు గీటురాయి అవుతుంది.మొత్తంగాచూస్తే ఈ మధ్యంతర ఎన్నికలు జోబైడెన్ దార్శనికత,పాలన తీరుకు దర్పణం పడతాయని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ●

---

# గగనతలాన్ని శాసిస్తున్న భారతీయ మహిళలు



**యేచన్ చంద్రశేఖర్**

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో మహిళల పురోగతి కోసం రాజారామ మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, జ్యోతిరావ్ ఫూలే, పెరియార్ ఇ.వి రామస్వామి లాంటి ప్రముఖులు చేసిన అవిరళ కృషి ఫలితంగా వివిధ రంగాల్లో భారతీయ మహిళలుతమ ప్రతిభను చాటుకుంటున్నారు.విమానయాన రంగంలో,ముఖ్యంగా 15శాతం మహిళా కమర్షియల్ పైలట్లతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు గల దేశాల జాబితాలో అభివృద్ధి చెందిన అమెరికా,ఇతర ఐరోపా దేశాలను తోసిరాజని ప్రథమ స్థానంలో ఉంది. కాగా ఇతర దేశాల్లో ఇది కేవలం ఐదు శాతం మాత్రమే కావడం గమనార్హం. కేవలం పౌరవిమాన రంగంలోనే కాక భారత వైమానిక దళంలో సైతం అత్యధిక మహిళా పైలట్లు గల దేశంగా భారత్ ముందువరుసలో ఉంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 146 దేశాల సూచీలో లింగ సమానత్వం ఆధారంగా 135వ స్థానంలో ఉన్న భారత్ విమానయాన రంగంలో మాత్రం ఈ గణాంకాలను తలకిందులు చేయడం ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు. గత రెండున్నర దశాబ్దాలలో దేశీయ విమానయాన రంగంలో పెను మార్పులు సంభవించాయి.కరోనా వైరస్‌ప్రభావం తగ్గి అంతర్జాతీయ సరిహద్దుల ఆంక్షలుసడలించడం, జెట్ ఎయిర్వేస్ ఈ యేడాది చివర్లో తిరిగి ప్రారంభం కానుండడంతోపాటు దేశంలోనే తక్కువఛార్జీలతో మధ్యాదాయ వర్గాలవారికి విమానయానం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏడు ఆగస్టు 2022న 'ఆకాశ ఎయిర్' తన సేవలను ప్రారంభించడంతో దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణీకుల సంఖ్య క్రమేపీ కరోనా ముందుస్థితికి చేరుకుంటోంది. దీంతో ఒక్కసారి కమర్షియల్ పైలట్లకు డిమాండ్ పెరిగిపోయింది. కాగా ప్రపంచంలోనే అత్యధిక శాతం మహిళా పైలట్లతో మనదేశం అగ్రస్థానంలోఉంది. ఫిబ్రవరి 2022లో లోక్‌సభలో పౌరవిమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ దేశంలోని మొత్తం కమర్షియల్ పైలట్లలో 15శాతం మంది మహిళలుకాగా ఇతర దేశాల్లో అది ఐదుశాతం మాత్రమే అని వివరించారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఉమెన్ ఎయిర్లైన్ పైలట్స్2020 గణాంకాల ప్రకారం 29.9 శాతంతో భారత్ తరువాత రెండవస్థానంలో ఐర్లాండ్ 9.8 శాతంతో మూడవ స్థానంలో దక్షిణాఫ్రికా, 6.9 శాతంతో నాల్గవ స్థానంలో కెనడా, 6.9శాతంతో జర్మనీలు ఉన్నాయి. కాగా అమెరికాలో 5.4 శాతం, బ్రిటన్‌లో 4.7 శాతం మాత్రమే మహిళా పైలట్లు ఉన్నారు. భారత్‌లో సాధారణ చిన్నతరహా ప్రాంతీయ విమానయాన సంస్థలు అత్యధికంగా 13.9 శాతం ఎక్కువమంది మహిళా పైలట్లకు ఉపాధి కల్పిస్తుండగా కార్గో (సరుకు రవాణా) సంస్థలు మాత్రం 8.5 శాతం మంది మహిళా పైలట్లకు ఉపాధి కల్పిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. మారుతున్న కాలమాన పరిస్థితుల ప్రకారం పౌర విమానయాన రంగం దేశ ఆర్థికవ్యవస్థలో కీలక ప్రధాన పోషిస్తోందన్నారు.దేశీయ అవసరాలకు తగ్గట్టుగా త్వరలోనే కమర్షియల్ పైలట్ల నియామక నిబంధనలలో అవసరమైన మార్పులు చేసి అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో లైసెన్స్ ప్రక్రియను సరళీకృతం చేస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం దేశంలో 33 దేశీయసరుకు రవాణా టెర్మినల్స్, 15 కొత్త పైలట్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు డ్రోన్లపై దృష్టిసారించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని తెలిపారు.ప్రభుత్వ అవిశ్రాంత కృషిఫలితంగా మహిళలు గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో తమ ఉనికిని చాటుకోవడమే కాక అత్యాధునిక యుద్ధవిమానం 'రఫేల్' కూడా అవలీలగానడుపుతూ కదనరంగంలో పురుషులతో సమానంగా శత్రువులతో తలపడుతున్నారు.2016 సంవత్సరంలో పౌర విమానయాన విధాన ప్రకటనతో భారతదేశ పౌర విమానయాన రంగం ముఖచిత్రం సమూలంగా మారడం ప్రారంభమయింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో విమానాశ్రయాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కొత్త పునాదిపడింది. నష్టాల్లో పూడుకుపోయి సిబ్బంది జీతభత్యాలుకూడా చెల్లించలేక ఖాయిలాపడిన ఎయిర్ ఇండియాలో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా ప్రైవేట్ భాగస్వామి నుంచి ప్రభుత్వానికి రూ.2,700 కోట్లు లభించింది. 2016 సంవత్సరంలో ప్రాంతీయ కనెక్టివిటీ పథకంద్వారా చిన్న నగరాల మధ్య విమాన రాకపోకలపై దృష్టిసారించడంతోపాటు 'ఉడాన్'



పథకం ద్వారా తక్కువ ధరలకు విమాన టికెట్లు అందుబాటులోకి తేవడంతో 2022జనవరి నాటికి కేవలం రూ.2500టికెట్ ఛార్జీలతో 87లక్షల మంది ప్రయాణికులు విమానాల్లో ప్రయాణించారు. ఈ చర్యల వల్ల యువతకు విమానయాన రంగంలో ఉపాధి అవకాశాలకు తలుపులు తెరుచుకున్నాయి. జనవరి 2021లో భారత మహిళా పైలట్ కెప్టెన్ జోయా అగర్వాల్ పూర్తి మహిళా సిబ్బందితో కూడిన విమానంలో ప్రధాన పైలట్‌గా ప్రపంచంలోనే అత్యధిక గగనతల దూరమైన శాన్‌ఫ్రాన్సిస్కో నుండి బెంగళూరుకు ఉత్తర ధృవం మీదుగా ఏకధాటిగా 16వేల కిలోమీటర్లు విమానం నడిపినందుకుగాను ప్రతిష్టాత్మక శాన్‌ఫ్రాన్సిస్కో మ్యూజియంలో చోటుదక్కించుకున్నారు.మ్యూజియంలోని 25 గ్యాలరీలలో ఏకైక మానవమాత్రురాలు కెప్టెన్ జోయా అగర్వాల్ కావడం గమనార్హం. ఆమె2013లో బోయింగ్ 777 విమానాన్ని నడిపిన అతిపిన్న వయస్కురాలిగా ప్రపంచ రికార్డు నెలకొల్పారు. కరోనా వైరస్ ప్రళయతాండవం సృష్టిస్తున్న వేళ 'వందే భారత్'మిషన్‌లో భాగంగా సరైన టెస్టింగ్, వ్యాక్సిన్ కూడా అందుబాటులో లేని సమయంలో తమ ప్రాణాలను పణంగాపెట్టి అమెరికా,ఇతర విదేశాలలో చిక్కుకున్న భారతీయులను తరలించే పనిలో నిమగ్నమయ్యారు.ఆగస్టు 2021లో ఆఫ్ఘనిస్థాన్ తన గగనతలంపై నుండి ప్రయాణించడానికి నిషేధం విధించడంతో భారత్ నుండి నేరుగా అమెరికా, కెనడాలకు విమానాలు నడపడానికి భారీగా జెట్ ఇంధనం ఖర్చవడంతోపాటు ఇతర నిర్వహణఖర్చులు పెరిగిపోయాయి.ఈ పరిస్థితిని అధిగమించడానికి భారత్‌నేరుగా ఢిల్లీ నుండి నెవార్క్, న్యూయార్క్, చికాగోలకు క్లిష్టమైన 'హిందూకుష్' పర్వతశ్రేణుల మీదుగావిమానాలు నడపిన సమయంలో ఆమె ఆ విమానాలకు సహచర పైలట్‌గా విధులు నిర్వహించారు. 1989లో ప్రపంచంలోనే అతిపిన్న వయసులో కమర్షియల్ ఎయిర్ లైన్ కెప్టెన్‌గా ఘనత సాధించిన మరో భారతీయ మహిళ నివేదిత భాసిన్ మాట్లాడుతూ తాను ఉద్యోగంలో చేరిన తొలినాళ్లను గుర్తుచేసుకుంటూ తాము ప్రయాణిస్తున్న విమానాన్ని ఒక మహిళా కెప్టెన్ నడుపుతున్నదన్న విషయం తెలిస్తే అభద్రతా భావంతో ప్రయాణికులు కంగారుపడతారని, వారికి కనపడకుండా కాక్‌పిట్‌లోకి వెళ్లమని సూచించేవారని అన్నారు. ఆమె కెప్టెన్‌గా ప్రస్థానాన్ని మొదలుపెట్టి విజయవంతంగా మూడు దశాబ్దాలు పూర్తికావడంతో ఇప్పుడు మనదేశంలో మహిళా పైలట్లు సర్వసాధారణ విషయంగా మారింది. కమర్షియల్ పైలట్‌గా ఇప్పటికే పరిశ్రమలో గుర్తింపు పొందిన భాసిన్ మాట్లాడుతూ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు చోటుచేసుకుంటున్న విధివిధానాలతో పాటు కుటుంబ సభ్యుల సహకారం కూడా ఈరంగంలో మహిళలు రాణించేందుకు దోహ దమవుతున్నట్లు అభిప్రాయపడ్డారు. 1948లో భారత రక్షణ మంత్రిత్వశాఖ సౌజన్యంతో ఏర్పాటైన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎందరో మహిళలకు విమానయాన రంగాన్ని తమవృత్తిగా ఎంచుకోవడానికి ప్రేరణ కలిగిస్తోంది. ఎన్‌సిసిలోని వాయు విభాగం విద్యార్థులకు తేలికపాటి విమానాలు నడపడంలో శిక్షణ ఇస్తుంది. ఖరీదైన కమర్షియల్ పైలట్ శిక్షణను ఔత్సాహిక మహిళలకు అందించేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు కల్పిస్తుండగా హోండా మోటార్ లాంటి కంపెనీలు కొన్ని 18నెలలపాటు భారత విమానయాన శిక్షణాకేంద్రాలలో ఉచిత శిక్షణ ఇప్పించడంతోపాటు ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తున్నాయి. ఫ్లోరిడిలోని ఎంబ్రీరిడిల్ ఏరోనాటికల్ యూనివర్సిటీ వైవిధ్య కార్యక్రమాల బోధనా నిపుణుడు ప్రొఫెసర్ మిషెల్ హాల్లేరన్ మాట్లాడుతూ భారత్‌లో దశాబ్దాల క్రితమే సైన్స్,టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథమెటిక్స్ రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తుండగా అమెరికాలో మాత్రం పైలట్లు ఇతర సాంకేతిక నిపుణులకు ఏర్పడుతున్న తీవ్ర కొరత కారణంగా ఇప్పుడిప్పుడే విమానయానరంగంలో వైవిధ్య కార్యక్రమాల కోసం నియామకాలు ప్రారంభమయిందన్నారు. కాగా భారత వైమానిక దళం 1990లోనే హెలికాప్టర్లు, సరుకురవాణా విమానాలకోసం మహిళలను నియమించడం ప్రారంభించింది. ఇండిగో సంస్థ గర్భవతులుగాఉన్న సమయంలో మహిళాపైలట్లు, ఇతర సిబ్బందికి అన్నివిధాలా రక్షణ కల్పించిగ్రౌండ్ విధులు నిర్వహించేలా,చట్టప్రకారం 26వారాలపాటు పూర్తి వేతనంతో కూడిన ప్రసూతి సెలవు ఇవ్వడమే కాక శిశువు సంరక్షణ కోసం క్రెచ్ సదుపాయం కూడా కల్పిస్తుంది. సమాన అవకాశాలు లభిస్తే భారత మహిళలు కేవలం ఇంటినే కాదు సుసంపన్నమైన, గర్వించదగ్గ దేశాన్ని సైతం నిర్మించగలరన్న విషయాన్ని భారత పౌర విమానయాన రంగంలో భారత వాయుసేనా దళంలో తమ ప్రతిభను చాటుకుంటూ చరిత్ర సృష్టిస్తున్నారు. ●

(రచయిత: మాజీ రాష్ట్ర కార్యదర్శి)

# అగ్రవర్ణపేదల రిజర్వేషన్ల తీర్పుపై రివ్యూపిటిషన్

## తమిళనాడులో అఖిలపక్ష సమావేశంలో తీర్మానం



**చెన్నై,నవంబరు 12:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ దాఖలుచేయాలని తమిళనాడులోని అఖిలపక్ష పార్టీల సమావేశంలోనిర్ణయించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధ్యక్షతలో శనివారం అన్ని శాసనసభ పక్ష పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో 103వ రాజ్యాంగసవరణను వ్యతిరేకిస్తూ అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తీర్మానం ప్రకారం రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూపిటిషన్ వేయాలని నిర్ణయించారు. ఎఐఎడిఎంకె, బిజెపిలు సమావేశం నుంచి బాయ్‌కాట్‌చేసారు. మాజీ సిఎం ఓ పన్నీర్‌సెల్వం విభాగం కూడా ఈ సమావేశంలో పాల్గొనలేదు. కాంగ్రెస్, పిఎంకె, ఎండిఎంకె, విసికె, సిపిఎం, సిపిఐ, మణితనేయ మక్కల్ కట్చి, తమిళగవల్వురిమై కట్చి, కొంగునాడు మక్కల దేశీయ కట్చిలు ఈ సమావేశంలోపాల్గొన్నాయి. సామాజిక న్యాయం అనే ప్రాథమిక సూత్రానికి ఈ రిజర్వేషన్లనిర్ణయం ఉందని, తమిళనాడు ప్రభుత్వం ఈ వాదనను బలంగా వినిపించాలని సమావేశంలో సిఎం స్టాలిన్ కోరారు. 142వ రాజ్యాంగసవరణ సామాజిక న్యాయసూత్రాలను విచ్ఛిన్నంచేస్తుందని నేతలుపేర్కొన్నారు. ఈసవరణను ఆమోదించినట్లయితే సామాజిక న్యాయం కొరవడుతుందన్నారు. సామాజికంగాను, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు ఇపుడు ఆర్థికంగా కూడా వెనుకబడినవారేనని ఆదిశగా చర్యలుచేపట్టాలన్నారు. 1992లోనే తొమ్మిది మందిసభ్యులున్న రాజ్యాంగ ధర్మాసనం ఆర్థికప్రాతిపదికన రిజర్వేషన్లు చెల్లవని కొట్టివేసిందని స్టాలిన్ చెప్పారు. గతంలోకూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై అనేక పర్యాయాలు ఇదే ప్రస్తావించిందని తెలిపారు. ఏదైనా ఎనిమిది లక్షల ఆదాయపరిమితి ఉన్నవారిని ఆర్థికంగా వెనుకబడిన కోటాలో చేర్చారని, అంటే నెలకు 66,6000 సంపాదిస్తున్నవారుకూడా ఆర్థికంగా నిరుపేదలేనా రోజుకు 2222 సంపాదించేవారు పేదలు ఎలా అవుతారని, బిజెపి ప్రభుత్వం ఇపుడు రెండులక్షలు సంపాదించేవారు ఆదాయపన్నులు చెల్లించవలసినదేనని చెపుతోందని, ఇపుడు ఎనిమిది లక్షలు సాలీనా ఆదాయం ఉన్నవారు ఎలా నిరుపేదలవుతారని ముఖ్యమంత్రి తెలిపారు. ఇది నిరుపేదల రిజర్వేషన్ కాదని, కేవలం అగ్రకులాలకు రిజర్వేషన్ మాత్రమేనని ఆయన అన్నారు. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ఈ సదస్సు తీర్మానానికి మద్దతునిచ్చింది. జాతీయ స్థాయిలో సుప్రీంకోర్టు తీర్పును పార్టీ స్వాగతిస్తే తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెఎస్ అళగిరి సైతం తీర్పును స్వాగతించారు. అయితే సదస్సుకు హాజరయిన కాంగ్రెస్ రివ్యూపిటిషన్ వేయాలన్న తీర్మానానికి మద్దతిచ్చింది.

# మోడీ స్టేడియం పేరును మారుస్తాం



**గుజరాత్‌లో కాంగ్రెస్ కుమ్మరించిన ఎన్నికల హామీలు**

**అహ్మదాబాద్, నవంబరు 12:** గుజరాత్‌లో తాము అధికారంలోకి వస్తే అహ్మదాబాద్‌లో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ స్టేడియం పేరును మారుస్తానని కాంగ్రెస్ హామీ ఇస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ రాబోయే అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేస్తూ అందులో సుమారు 10 లక్షల ఉద్యోగాలుకల్పిస్తామని, ముఖ్యంగా మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. అంతేకాకుండా అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియం పేరును సర్దార్ వల్లబాయ్ పటేల్ స్టేడియంగా మారుస్తానని చెప్పింది. ఈ మేరకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అధికారికంగా అమలు చేసే ప్రయత్నం చేస్తాం అని నొక్కి చెప్పారు. అలాగే మహిళలు, వితంతువులు, వృద్ధులకు నెలకు రూ.2వేలు చొప్పున మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సుమారు 3 వేల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని, పైగా బాలికలకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత విద్యను అందిస్తామని పార్టీ తెలిపింది. అంతేకాకుంగా దాదాపు రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, 300 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి నిరుద్యోగ యువకుడికి నెలవారీ రూ.3వేల జీవన భృతి, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తాం అంటూ మ్యానిఫెస్టోని విడుదల చేశారు. గుజరాత్‌లోని ప్రస్తుతం బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం అవినీతికి బాధ్యత వహిస్తోందంటూ విమర్శలు గుప్పించారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గత 27 యేళ్లలో అవినీతికి సంబంధించిన అన్ని ఫిర్యాదులను సేకరించి దోషులపై కేసులు నమోదు చేస్తామని గెహ్లాట్ చెప్పారు. అయితే గుజరాత్‌లో డిసెంబర్ 1, 5 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ గుజరాత్ఎన్నికలకు సీనియర్ పరిశీలకులుగా ఉన్నారు. అహ్మదాబాద్‌లోని రాష్ట్రపార్టీ కార్యాలయంలో ఆయన మేనిఫెస్టోను విడుదలచేసారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీఛైర్మన్ దీపక్ బబారియా మాట్లాడుతూ పార్టీ మేనిఫెస్టోరూపకల్పనకు రాష్ట్రంలోని 65 లక్షలమందిప్రజలనుంచి అభిప్రాయాలుసేకరించిందని చెప్పారు. పార్టీనేత రాహుల్‌గాంధీసూచించినట్లుగా మేనిఫెస్టో రాబోయే ప్రభుత్వ రాజపత్రంగా ఉండాలన్న రీతిలోరూపొందించినట్లు తెలిపారు. అధికారంలోకి రాగానే మేనిఫెస్టో తమ పార్టీ పవిత్ర పత్రంగా భావిస్తామని రాజస్థాన్ సీఎం కూడా ఈసందర్భంగా వెల్లడించారు. కొత్త పింఛన్ విధానాన్ని రద్దుచేసి గుజరాత్‌లో పాత పింఛన్ పద్ధతినే ప్రవేశపెడతామని గెహ్లోత్‌చెప్పారు. ఖాళీగా ఉన్న పదిలక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని చెప్పారు. రూ.పదిలక్షలవరకూ ఉచిత వైద్యచికత్స ఖర్చులు ప్రభుత్వపరిధిలోని ఆసుపత్రుల్లో అందిస్తామని, అవసరమైన విద్యార్థులకు రూ.20వేలవరకూ ఉపకారవేతనాలు, ప్రస్తుతం వసూలుచేస్తున్న ఫీజుల్లో 25శాతం కోత విధిస్తామని చెప్పారు. వేతనజీవులు, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారికి వృత్తిపన్నునుంచి రాయితీ కల్పిస్తున్నట్లు బబారియా వెల్లడించారు. గోసంరక్షణ, గోశాలల నిర్మాణంకోసం వెయ్యికోట్లతో నిధి ఏర్పాటుచేస్తామని, పార్టీ మత్స్యకారులకు మూడులక్షలవరకూ రుణాలను మాఫీచేస్తుందని తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 830, ఐదుగురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,65,643

**హైదరాబాద్,నవంబర్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 830 కేసులు నమోద య్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,65,643కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41, 22,562మంది కోలుకోగా 12,553 మంది దేశంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కార ణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30, 528కు చేరినట్లు ప్రభుత్వం ప్రకటిం చింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలు కుంటున్న వారి(రికవరీ రేటు) 98. 78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81, 34,150కి చేరగా, 79,84,581మంది కోలుకున్నారు.

## 52 మంది ఓటర్ల కోసం ప్రపంచంలోనే ఎత్తైన పోలింగ్ కేంద్రం




**సిమ్లా, నవంబరు 12:** ప్రపంచంలోనే ఎంతో ప్రత్యేకత కలిగిన పోలింగ్‌స్టేషన్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉంది. అత్యంత ఎత్తయిన ప్రాంతంలో ఈ స్టేషన్ ఉంది. రాష్ట్రంలోని తాషిగ్యాంగ్, స్పిటిలో ఆ స్టేషన్ ఏర్పాటుచేసారు. ఆ పోలింగ్ స్టేషన్ 15,266 అడుగుల ఎత్తులో ఉంది. అంత ఎత్తులో ఒక పోలింగ్‌బూత్‌ప్రపంచంలో ఎక్కడా లేదు. శనివారం జరగనున్న హిమాచల్ ఎన్నికలకోసం ఈకేంద్రం ఏర్పాటుచేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 7884 కేంద్రాలున్నాయి. కొండప్రాంతాల వారికోసం ప్రత్యేక బూత్‌లు ఏర్పడ్డాయి. కేవలం 52 మందికోసం అత్యంత ఎత్తులో తాషిగ్యాంగ్‌పోలింగ్‌బూత్ ఏర్పాటుచేసారు. దివ్యాంగ, సీనియర్ సిటిజన్ ఓటర్లకోసం ఆబూత్‌ను మోడల్ పోలింగ్ స్టేషన్‌గా మార్చారు. ఇక్కడ వందకు వందశాతంపోలింగ్‌జరిగేలా చేయాలని అధికారులు ధీమాగా ఉన్నారు. మొత్తం 68 నియోజకవర్గాలకు ఒకే విడతపోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటలు దాటేసమయానికి 49శాతం పోలింగ్‌జరిగింది. బరిలో ఉన్న 412 మంది అభ్యర్థులు తమతమ విజయావకాశాలను పోలింగ్ సరళిని బట్టి బేరీజువేసుకుంటున్నారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ వ్యాప్తి

## 64 కోట్లకు చేరిన కరోనా బాధితులు - 66.14 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. వైరస్ వ్యాప్తి చిన్నదేశాల్లో విస్తారంగా ఉంది. ప్రతి పదిలక్షల జనాభాలో 82,113 మందికి వైరస్ సోకి 849 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.14 లక్షలమందిచనిపోయారు. మరో 35,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.51 లక్షలమంది చనిపోయారు. మరో 7648 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 22.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.57 లక్షలమందిచనిపోయారు. మరో 7832 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 11.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 29.91 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 14.92 లక్షలమందిచనిపోయారు. మరో 9203 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.46 కోట్లమందికి కరోనా సోకి 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,105 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,44,282 మందిపరిస్థితి మరింత విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,967 మంది చనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.19 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చేరి వైరస్‌తో బాధపడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 21,832మందిచనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా 2,07,631 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.



## సిడ్నీ తీరంలో కలకలం.. క్రూయిజ్ నౌకలో 800 కరోనా కేసులు !

**కాన్‌బెర్రా, నవంబరు 12:** ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ అదుపులోకి వచ్చినట్లే కనిపించినా, మనం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు వెల్లడిస్తున్నారు. తాజాగా దాదాపు 800 మంది కరోనా బాధితులతో ఉన్న ఒక క్రూజ్ నౌక ఆస్ట్రేలియాలోని సిడ్నీ తీరంలో నిలిపివేయాల్సి వచ్చింది. అందులో 4,600 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. న్యూజిలాండ్ నుంచి బయలుదేరిన ఈ నౌక పేరు మేజెస్టిక్ ప్రిన్సెస్ క్రూజ్ షిప్.

12 రోజుల సముద్రయానంలో భాగంగా సగం ప్రయాణంలో భారీ ఎత్తున కేసులు వెలుగుచూడడం ప్రారంభమైందని క్రూజ్ ఆపరేటర్ కార్నివాల్ ఆస్ట్రేలియా వెల్లడించింది. వైరస్ బారినపడిన కొందరిలో లక్షణాలు కనిపించడం లేదు. మరికొందరిలో వ్యాధి తీవ్రత స్వల్పస్థాయిలో ఉందని తెలిపింది.

# భారత్ - ఏసియన్ స్మారక శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో

## ఉక్రెయిన్ విదేశాంగమంత్రి కులెబాతో జైశంకర్ భేటీ

**నామ్‌పెన్హ్, నవంబరు 12:** ఉక్రెయిన్ విదేశాంగమంత్రి డిమిట్రోకులెబాతో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ శనివారం భేటీ అయా్యరు. వీరిద్దరు ఇటీవల సంభవించిన పరిణామాలతోపాటు అణ్వాయుధ ఆందోళనలు, ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధానికి ముగింపుపలికే అవకాశాలపై చర్చించారు. కాంబోడియా రాజధాని నామ్‌పెన్హ్‌లో జరుగుతున్న భారత్-ఏసియన్ సదస్సు నేపథ్యంలో విదేశాంగమంత్రి జైశంకర్.. ఉ క్రెయిన్ విదేశాంగమంత్రి డిమిట్రోకులేబాను కలుసుకున్నారు. భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తో తాను భేటీ అయ్యానని, తమ ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకార సంబంధాలతోపాటు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న యుద్ధానికి ముగింపు పలికే సానుకూల వాతావరణానికి గల అవకాశాలపై చర్చలు జరిపామని డిమిట్రో కులెబా అన్నారు. అలాగే తమ దేశంపై రష్యా కొనసాగిస్తున్న ఘోరమైన దాడులను తక్షణమే ఆపివేయాలని, ఉక్రెయిన్ నుంచి అన్ని రకాల సైనిక దళాలను ఉపసంహరించుకోవాలని, అంతేకాకుండా శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉండాలని తాను ఈ చర్చల సందర్భంగా స్పష్టం చేశానని ఆయన అన్నారు. తమ చర్చల్లో అంతర్జాతీయ ఆహార భద్రతపైకూడా దృష్టి కేంద్రీకరించామని అన్నారు. ఇకపోతే.. ఉక్రెయిన్ విదేశాంగమం త్రి కులేబాను కలవడం చాలా ఆనందకరమని భారత విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. తమ ఇరువురి భేటీ సందర్భంగా అణ్వాయుధ ఆందోళనలు, ధాన్యం సేకరణపై చొరవ చూపడం, ప్రస్తుత సంఘర్షణ సమయంలో ఇటీవల నెలకొన్న అన్ని పరిణమాలు చర్చకు వచ్చాయని జైశంకర్ ట్వీట్ చేశారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య రోజురోజుకూ శత్రుత్వాలు పెరిగిపోతుండడంపై అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో భారత విదేశాంగమంత్రి జైశంకర్ రష్యాలో రెండు రోజులపాటు పర్యటించిన తర్వాత ఉక్రెయిన్ విదేశాంగమంత్రి కులెబాతో జైశంకర్ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకున్నది. గత ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగిన తర్వాత రష్యాలో జైశంకర్ పర్యటించడం ఇదే తొలిసారి. కాంబోడియా రాజధాని నామ్‌పెన్హ్‌లో జరుగుతున్న 17వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం, ఆసియా-ఇండియా స్మారక శిఖరాగ్ర సమావేశానికి వచ్చిన ప్రతినిధి బృందానికి భారత్ ఉపాధ్యక్షుడు జగ్‌దీప్‌ధన్‌ఖండ్‌తోపాటు విదేశాంగమంత్రి జైశంకర్ కూడా ఉన్నారు.




...పై రష్యా చేపెట్టిన యుద్ధాన్ని ఇంతవరకు భారత్ ఖండించలేదు. దౌత్యసంబంధాల ద్వారా, ఉభయ దేశాలు పరస్పర చర్చలు జరపడం ద్వారానే ప్రస్తుత సంక్షోభానికి తెరపడు తుంది. ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌లో ఘర్షణలు మొదలై నప్పటి నుంచే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటు రష్యా అధ్యక్షుడు పుతిన్, అటు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీలో చాలాసార్లు ఫోన్‌లో మాట్లాడారు. అలాగే అక్టోబరులో ఉజ్బెక్ నగరం సమర్‌ఖండ్‌లో జరిగిన షాంఘై సహకారం సంఘం సమావేశాల నేపథ్యంలోనూ ద్వైపాక్షి చర్చల సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత్ ప్రధాని మోడీ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలకాలని నొక్కి చెప్పారు.

ప్రస్తుత యుగం యుద్ధాల యుగం కాదని ప్రధాని మోడీ అంటూ అంతర్జాతీయంగా నెలకొన్న ఆహార ధ్యానాలు, ఇంధన సంక్షోభాల నుంచి గట్టెక్కేందుకు పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన అవసరముందన్నారు. అలాగే గత అక్టోబరు 4న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ప్రధాని మోడీ ఫోన్‌తో మాట్లాడిన సందర్భంగా సైన్యంతో అన్ని పరిష్కారాలు సాధ్యం కావని, రషా్య, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన అంతానికి, యుద్ధం ముగింపునకు అవసరమైన శాంతి ప్రయత్నాలకు సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.



## జిఎస్‌టి ఎగవేత దారులపై దాడులు
## ఏకకాలంలో 150 ప్రాంతాల్లో సోదాలు

**అహ్మదాబాద్, నవంబరు 12:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా దాడుల్లో పట్టుబడుతున్నాయి. ఎన్నికల కరెన్సీ సంగతి అటుంచితే జిఎస్‌టి ఎగవేస్తున్న సంస్థలను భారీ ఎత్తున గుర్తించారు. గుజరాత్ జిఎస్‌టి సాయంతో రాష్ట్ర ఎటిఎస్ అధికారులు సంయుక్తంగా పన్నులు ఎగవేతకు పాల్పడుతున్న పలుసంస్థలపై దాడులుచేసారు. మొత్తం రాష్ట్రంలో 150 ప్రాంతాల్లో ఈ దాడులు సోదాలుజరిపారు. యాంటి టెర్రిజం స్క్వాడ్ సాయంతోనిర్వహించిన ఈ దాడుల్లో భారీ ఎత్తున నగదు పట్టుకోవడంతోపాటు పన్నుల ఎగవేత కూడా తీవ్రస్థాయిలోనే ఉంది. సూరత్ అహ్మదాబాద్, జామ్‌నగర్; భారుచ్, భావ్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో పన్నుల ఎగవేత ఎక్కువ ఉన్నట్లు తేలింది. అంతర్జాతీయ రూట్లలో సొమ్ములు బదలాయిస్తున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు గతనెల 22వ తేదీన గుజరాత్ ఎటిఎస్ ఒక బోగస్ అంతర్జాతీయ రాకెట్‌ను ఛేదించి నలుగురు వ్యక్తులను అరెస్టుచేసింది. అహ్మదాబాద్‌లోని న్యూ నరోడా ప్రాంతంలో ఈ నలుగురు నకిలీపాస్‌పోర్టులు,వీసాలు జారీ చేస్తున్నారు.

# బాబా రామ్‌దేవ్‌కు మరో షాక్ !
## పతంజలికి చెందిన 5 మందులపై నిషేధం

**న్యూఢిల్లీ, నవంబరు 12:** యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు మరోమారు షాక్ తగిలినంతపనైంది. బాబా రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి కంపెనీ తయారు చేస్తున్న 5 రకాల మందులపై నిషేధం విధిస్తూ ఉత్తరాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దివ్య మధుకృతి, దివ్య ఇగ్రిడ్ గోల్డ్, దివ్య థైరోగ్రిడ్, దివ్య బిబిగ్రిడ్, దివ్య లిడిమ్ అనే 5 ఔషధాల ఉత్పత్తిని వెంటనే నిలిపి వేయాలని ఉత్తరాఖండ్ ఆయుర్వేద మరియు యునాని సర్వీసెస్ అథారిటీ అక్రడిటింగ్ అధికారి డాక్టర్ జిసిఎస్ జంగ్‌బంకి పతంజలిని ఆదేశించారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్‌కు విరుద్ధంగా ఉన్నందున ఈ మందులను నిషేధించినట్లు ఉత్తరాఖండ్ ఆయుర్వేదిక్ మెడిసిన్స్ కంట్రోల్ అథారిటీ తెలిపింది. ఈ 5 మందులు మధుమేహం, కంటి దెబ్బతినడం, థైరాయిడ్, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ కోసం అందిస్తున్నారు. దివ్య మధు కృతి, దివ్య ఇగ్రిడ్ గోల్డ్, దివ్య థైరోగ్రిడ్, దివ్య పిపిగ్రిడ్, దివ్య లిడిమ్ అనే 5 ఔషధాల కూ ర్పుపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీని నియ మించామని ఉత్త



రాఖండ్ ఆయు ర్వేద, యునాని సర్వీసెస్ అథారిటీ అక్రిడి టేషన్ అధికారి డాక్టర్ జిసిఎస్ జంగ్ బాంగి తెలిపారు. ఒక వారంలో తదుపరి ఉత్త ర్వులు వచ్చే వరకు ఈ 5 ఔషధాల ఉత్పత్తిని ప్రారంభించవద్దని పతంజలి కంపెనీని ఆదేశించినట్లుగా ఆయన వివరించారు. కేరళకు చెందిన వైద్యుడు కెవి బాబు చేసిన ఫిర్యాదు మేరకు ఉత్తరాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ అథారిటీ అక్రిడిటేషన్ అధికారి డాక్టర్ జిసిఎస్ జంగ్‌బాంగి తెలిపారు. ఒక వారంలో తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ 5 ఔషధాల ఉత్పత్తిని ప్రారంభించవద్దని పతంజలి కంపెనీని ఆదేశించినట్లుగా ఆయన వివరించారు. కేరళకు చెందిన వైద్యుడు కెవి బాబు చేసిన ఫిర్యాదు మేరకు ఉత్తరాఖండ్ ఆయుర్వేద, యునాని సర్వీసెస్ కమిషన్ చర్యలు చేపట్టింది. తన ఫిర్యాదులో, పతంజలి కంపెనీ ఇచ్చిన ప్రకటనలో తమ ఉత్పత్తి ఐ డ్రాప్స్ గ్లాకోమా, క్యాటరాక్ట్‌లతో సహా వివిధ వ్యాధులను నయం చేస్తుందని పేర్కొంది. ఈ వ్యాధులకు ఈ ఔషధాన్ని ఉపయోగిస్తే, అది దృష్టిని కోల్పోవచ్చు. ఇలాంటి ప్రకటనలు మానవ జీవితానికి ప్రమాదకరమని ఆయన అన్నారు. కానీ పతంజలి కంపెనీ ఇచ్చిన సమాధానంలో, దివ్య ఫార్మసీ ద్వారా తయారు చేయబడిని అన్ని మందులు ప్రభుత్వం అందించిన నాణ్యత, నాణ్యత నియంత్రణతో తయారు చేయబడ్డా యని వివరించారు.

వైద్య ప్రపం చంలో గందరగోళం, భయంతో వ్యాపారం చేసే వారు తమపై ఇలాం టి ఆరోపణలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆయుర్వేద మందులకు వ్యతిరేకంగా మాఫియా ముఠా అని చేస్తున్నట్లు స్పష్టమ వుతోందన్నారు. ఈ కుట్రను బట్టబయలు చేస్తామని నాథ్ అన్నారు.

## మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్, బైడెన్ పోటాపోటీ

**వాషింగ్టన్, నవంబరు 12:** మెరికాలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికలు రిపబ్లికన్లు, డెమొక్రాట్లమధ్య పోటా పోటీగా ఉన్నాయి. అమెరికా సెనెట్‌పై పట్టుసాధించే దిశగా జోబైడెన్ డెమొక్రాట్లు దూసుకుపోతున్నారు. అదేతరహాలో రిపబ్లికన్ల ప్రతినిధి డొనాల్డ్‌ట్రంప్ 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలకు పోటీచేయాలన్న నిర్ణయాన్ని ప్రకటించేందుకు సిద్ధం అవుతున్నాడు. డెమొక్రాటిక్ సెనేటర్ మార్క్ కెల్లీ ఆరిజోనానుంచి మళ్లీ ఎన్నికయ్యారు. దీనితో సెనెట్‌లో డెమొక్రాట్లకు 49 స్థానాలున్నాయి. నెవాడా, జార్జియా స్థానాల్లో పోటీ మరింత క్లిష్టంగా ఉంది. ఆరిజోనాలో కెల్లీ ప్రత్యర్థి బ్లేక్ మాస్టర్స్ ఓటమిని అంగీకరించలేదు. ఈ ఫలితాలు ఓట్ల మోసం, కుంభకోణంతో కూడుకున్నదని ప్రకటించారు. అయితే అధ్యక్షుడు జోబైడెన్ మాత్రం కెల్లీకి ఫోన్‌చేసి అభినందించారు. ఇదిలా ఉంటే ట్రంప్‌వద్ద సుదీర్ఘ కాలం సలహాదారుగాపనిచేసిన జాసన్ మిల్లర్ మాట్లాడుతూ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతున్నారని తెలిపారు. మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున ప్రచారంచేస్తూనే రానున్న సార్వత్రిక ఎన్నికలకు బాటలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది. వచ్చే మంగళవారమే రిపబ్లిక్ ప్రతినిది ట్రంప్ తాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రెడీ అని ప్రకటిస్తారని మిల్లర్ తెలిపారు. 2020 లోనే బైడెన్ చేతిలో ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే.

## ఒక్కరోజులోనే హారించుకుపోయిన యువబిలియనీర్ సంపద
## విధిలేక దివాలా దరఖాస్తుచేసుకున్న 30 ఏళ్ల క్రిప్టో సిఇఒ

**వాషింగ్టన్, నవంబరు 12:** ఒకప్పుడు బ్లూంబర్గ్ బిలియనీర్స్ సూచీలో టాపర్‌గా ఉన్న యువ బిలియనీర్ ఆస్తులు ఒక్కరోజులోనే హారించుకుపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. 30 ఏళ్ల యువ బిలియనీర్ ఎఫ్‌టిఎక్స్ సహవ్యవస్థాపకుడు శామ్ బ్యాంక్‌మాన్‌ఫ్రీడ్‌కు 26 బిలియన్ డాలర్ల సంపద ఉండేది. తన క్రిప్టోసామ్రాజ్యం పతనం కావడంతో శుక్రవారం ఆయన సిఇఒగా రాజీనామాచేయడంతోపాటు దివాలా పిటిషన్‌కూడా దాఖలుచేసాడు. ఒకప్పుడు ఆయన ఆస్తులు 26 బిలియన్ డాలర్లకుపెరిగాయి. క్రిప్టోపతనంతో ఇపుడు సంపద 16 బిలియన్ డాలర్లకు చేరింది. డాలర్‌వన్ క్రిప్టోలో 70శాతం వాటాతో ఫ్రీడ్‌మాన్ కొనసాగాడు. జనవరిలోన 8 బిలియన్ డాలర్ల ట్రేడింగ్ తర్వాత బ్యాంక్‌మాన్ వాటా రాబిన్‌హూడ్ మార్కెట్స్ ఇంక్‌లో 500 మిలియన్ డాలర్లుగా అంచనావేసారు. అంతా కేవలం క్రిప్టోపతనంతోనేదివాలాదశకు చేరాడు. కంపెనీ ఎఫ్‌టిఎక్స్ దివాలా పిటిషన్‌లో సిఇఒగా ఫ్రీడ్‌మాన్ రాజీనామాచేసారని, ఆయన స్థానంలో జాన్ జె రే త్రీ నియమితులయినట్లు వెల్లడించింది. దివాలా పరంగా కంపెనీ ఉద్యోగులురేకు తమ సహకారం అందిస్తున్నారని వెల్లడించింది. నగదు లభ్యత సంక్లిష్టం కావడంతో బ్యాంక్‌మాన్ ఫ్రీడ్ సామ్రాజ్యం మొత్తం కూలిపోయింది. యుఎస్ ఎక్చేంజి ఎఫ్‌టిఎక్స్‌డాట్‌యుఎస్‌లో ప్రకటనచేస్తూ కస్టమర్లు తమతమ పొజిషన్లను వెంటనే ముగించుకోవాలని కూడా సందేశాలు పంపించారు. ట్రేడింగ్ కొన్నిరోజులపాటు నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. బహామాస్‌లో ఎఫ్‌టిఎక్స్ డాట్‌కామ్‌పరంగా అధికారులు స్థానిక ట్రేడింగ్ అనుబంధ సంస్థల లావాదేవీలను స్తంభింపచేసారు.



# గుజరాత్ అసెంబ్లీ పోరు - పటీదార్లపైనే ఆప్ ఆశలన్నీ




## బిజెపి బలాన్ని దెబ్బకొట్టే యత్నం

**గాంధీనగర్, నవంబరు 12:** గుజరాత్ అసెంబ్లీ పోరు రసవత్తరంగా సాగుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా ఓవైపు కాంగ్రెస్, మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ పోరాడుతున్నాయి. దీంతో ఇరుపార్టీల్ని ఎదుర్కొనేందుకు అపసోపాలు పడుతున్న బిజెపి, చివరికి వీరి మధ్య ఓట్ల చీలికతో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తోంది. అయితే అదే సమయంలో బిజెపికి మద్దతుదారులుగా ఉన్న పటీదార్లను ఈ సారి తమవైపు తిప్పుకునేందుకు ఆప్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బిజెపికి పోటీగా పటీదార్లకు అత్యధిక సీట్లు కేటాయిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ గతంలో రిజర్వేషన్ల పోరు సందర్భంగా బిజెపి వ్యవహరించిన తీరును ఓటర్లకు గుర్తు చేస్తోంది. గత ఎన్నికల్లో పటీదార్ల ఉద్యమం సందర్భంగా వారికి రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన బిజెపి దాన్ని నెరవేర్చలేదు. దీంతోపాటు పటీదార్ల ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది యువత ఇప్పటికీ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఈ పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు ఆప్ గట్టిగా ప్రయత్నిస్తోంది. 2015లో పటీదార్ ఉద్యమం సందర్భంగా గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వం వారిని అణగదొక్కేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఇది హింసాత్మకంగా మారడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి పటీదార్లు బిజెపికి దూర మవుతూ వస్తున్నారు. ఆ సమయంలోనే ఈ ఉద్యమాన్ని నడిపించిన హార్దిక్ పటేల్ కూడా కాంగ్రెస్‌లోకి వెళ్లారు. అయితే ఆ తర్వాత కాంగ్రెస్ కంటే బిజెపియే నయమని భావించింది.

వార్త, తాడేపల్లిగూడెం, ఆదివారం 13, నవంబరు 2022

# నెల్లూరులో విద్యార్థినిపై స్కూల్ పిఆర్ఒ అసభ్య ప్రవర్తన

## పాఠశాలపై తల్లిదండ్రుల దాడి - విద్యాసంఘాల ఆందోళన - నిందితునికి దేహశుద్ధి, పోలీసులకు అప్పగింత

## ఫాక్టో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు - రిమాండ్‌కు తరలింపు

**నెల్లూరురూరల్, నవంబరు12 ప్రభాతవార్త:** చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని మంచి మార్గాన తీర్చిదిద్ది భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన కొన్ని ప్రాథమిక విద్యాలయాలు ప్రస్తుతం అందుకు భిన్నంగా నడుస్తున్నాయి.



స్కూల్ యాజమాన్యంతో మాట్లాడుతున్న విద్యాసంఘాలు

విద్యాలయమే సభ్యసమాజం తలదించుకునేలా కీచక నిలయం కావడం సర్వత్రా చర్చనీయాంశమయింది. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని రూరల్ పరిధిలోని కొత్తూరు స్థానిక విజయలక్ష్మినగర్‌లో నెలకొన్న స్కూల్‌లో శనివారం వెలుగులోకి వచ్చిన చిన్నారిపై స్కూల్ పిఆర్వో అసభ్య ప్రవర్తన సంఘటన సంచలనానికి కేంద్రబిందువయింది. బాల్య విద్యాభ్యాసానికి సంబంధించి అటు తల్లిదండ్రులు, ఇటు సభ్యసమాజాన్ని ఈసంఘటన ఆలోచింపజేసింది. పోలీసులు, తల్లిండ్రుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి...స్థానిక స్కూల్‌లో బ్రహ్మానందనాయుడు అనే వ్యక్తి పిఆర్ఓగా పనిచేస్తున్నారు. ఆయన సా ్థనిక పాఠశాల్లో నాలుగో తరగతి చదువుతోన్న మైనర్ బాలికపై కన్నేశారు. గత రెండు నెలలుగా ఆచిన్నారిని వేధించడం మొదలుపెట్టారు. ఈమేరకు విద్యార్థిని తల్లిదండ్రులు సమస్యను స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళారు. విచారించి, న్యాయం చేయడంలో స్కూల్ యాజమాన్యం ఘోరంగా విఫలమయింది. ఆచిన్నారి గత రెండ్రోజులుగా బడికి వెళ్ళక పోయినా విద్యార్థిని ఎందుకు రావడం లేదన్న అంశాన్ని యాజమాన్యం కనీసంగా విచారించలేకపోయింది. ఈనేపథ్యంలో శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు స్కూలు వద్ద ఆందోళన వ్యక్తం చేయగా సహచర విద్యార్థుల కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు స్పందించారు. యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. నిందితునికి దేహశుద్ధి చేశారు. పోలీసులకు అప్పగించారు. పాఠశాలపై దాడి చేశారు. అద్దాలు తదితరాలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు రంగప్రవేశం చేశాయి. స్కూలు గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు రాస్తారోకో చేశారు. అయిదో నగర పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈమేరకు విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసులకు మధ్య తోపులాటలు జరిగాయి. ఆందోళన కారులను తొలగించేందుకు పోలీసులు ప్రయత్నించారు. సంఘటనకు కారణమయిన పాఠశాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

**ఫ్యాక్టో చట్టం కింద కేసు నమోదు:** సిఐ ప్రయివేటు పాఠశాల్లో జరిగిన సంఘటనకు సంబంధించి ఫ్యాక్టో చట్టం కింద కేసు నమోదు చేశామని అయిదవ నగర సిఐ నరసింహారావు ప్రకటించారు. నిందితునిపై ఎస్సీ, ఎస్టీ కేసులూ పెట్టామన్నారు. నిందితుణ్ని జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించామని, పూర్తిస్థాయిలో విచారించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

**విద్యాశాఖకు నివేదిక: ఎంఇఓ** ఘటనకు సంబంధించిన పూర్తి విచారణను చేపట్టామని నెల్లూరు మండల ఇన్‌చార్జ్ విద్యాశాఖాధికారి తిరుపాలు తెలిపారు. ఈమేరకు విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి పంపుతామన్నారు. ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసు కుంటామని వివరించారు. సోమవారం స్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాల్సి ఉందేనన్నారు. అలాకాని పక్షంలో వారి గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు.

# సీమలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలక మండళ్లకు త్వరలో ఎన్నికలు

## ఎన్నికల ప్రక్రియ ప్రారంభం - కొత్త కమిటీలు ఏర్పడే వరకు ఆపద్ధర్మ మేనేజింగ్ కమిటీలే

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 12 ప్రభాతవార్త** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ప్రస్తుతం కాలవ్యవధి దాటిన రైల్వే ఇన్స్‌ట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించాలని సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్‌పరిధిలో కర్ణాటకలోనిరాయచూరు రైల్వే ఇన్స్‌ట్యూట్ పాలక మండలికి 2011 సెప్టెంబర్ నాటికి నిర్ణీత రెండేళ్ల కాల వ్యవధి పూర్తైందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, అనంతపురంజిల్లా గుంతకల్లు రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2019 ఆగస్టు నాటికి, గుత్తి రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2020 జూన్ నాటికి, కర్నూలు జిల్లా డోన్ రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2021 ఫిబ్రవరి నాటికి, కడప రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2021జూన్‌నాటికి, చిత్తూరు జిల్లా రేణిగుంట రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2019 సెప్టెంబర్ నాటికి, పాకాల రైల్వే ఇన్స్‌ట్యూట్‌కు 2020 ఏప్రిల్ నాటికి, పాలక మండలిల నిర్ణీత కాల వ్యవధి పూర్తైనప్పటికి, ప్రాణాంతక కోవిడ్-19 కారణంగా ఎన్నికలు నిర్వహించనందున ఈ రైల్వే ఇన్స్‌ట్యూట్‌లకు త్వరలో తదుపరి ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించాలని, నిర్ణయించామని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయినందున ప్రస్తుతం కాలవ్యవధి పూర్తైన పాలక మండలిలు, ఎన్నికలు పూర్తయి, కొత్త పాలక మండలిలు ఏర్పడే వరకు అపధర్మ మేనేజింగ్ కమిటీలుగా పనిచేస్తాయని పేర్కొంటూ, ఆర్థిక పరమైన విషయాల్లో ఎలాంటి జోక్యం చేసుకోరాదని, ఈ నెల 30లోగ విద్యుత్, నీటి సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లించి నో డ్యూస్ సర్టిఫికెట్లను, 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచిప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ వరకు అడిట్ నివేదికలను, ఎలాంటి జాప్యం వహించకుండాఎన్నికలు జరిగే రైల్వే ఇన్స్‌ట్యూట్‌లకు ఓటర్ల జాబితాను ప్రదర్శించి ఎన్నికల నిర్వహణ కార్యాలయంలో అంద జేయాలని కార్యదర్శిలకు ఆయన ఈ మేరకు ఆదేశించారు.



నేపాల్‌లో జరుగనున్న అంతర్జాతీయ ఈతల పోటీలకు సన్నద్ధమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

# అంతర్జాతీయ ఈతల పోటీలకు సన్నద్ధమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, నవంబర్ 12, ప్రభాతవార్త :** ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఈతల పోటీల్లో ప్రతిభను ప్రదర్శిస్తూ రికార్డు సృష్టిస్తూ పతకాలు సాధించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ఈసారి అంతర్జాతీయ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సన్నద్ధమయ్యారు. నేపాల్‌లోని పొఖ్రాలో ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగనున్న 7వ ఎస్‌బికెఎఫ్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు 11 మంది తరలివెళ్తున్నారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్ ఆధ్వర్యంలో నలుగురు మహిళలు, ఏడుగురు పురుషుల ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఐఎం విభాగాలను వయో కేటగిరుల్లో పోటీపడుతున్నారు. కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, పరిణం రమాదేవి, ఏనుగుల సీతరావమ్మ, రాయపూడి నీహారిక, తుమ్మడపు తిరుపతిరావు, చిట్యాల మోహనరావు, యంద్రాతి రామారావు, కె రామకేశవరావు, ఎన్ శ్రీనివాస్ ఈతల పోటీలకు తరలివెళ్తున్నట్లు అధ్యక్షులు శ్రీనివాసరావు, కోచ్ పాండురంగారావు వివరించారు. ఈటోర్నమెంట్స్‌కు టీమ్ కో-ఆర్డినేటర్‌గా అన్నంనేడి కళ్యాణ్ వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. స్విమ్మర్లకు ముక్త్యాల కెసిపి సిమెంట్స్ యాజమాన్యం, ప్రభుత్వవిప్-జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సహాయ సహకారాలు అందించినట్లు తెలుపుతూ వారికి కృతజ్ఞతలు వ్యక్తంచేశారు. ఈనెల 14వ తేదీన తెల్లవారుఝామున ఖమ్మం నుండి రైలు ప్రయాణంలో స్విమ్మర్లు బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు. కాగా మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిన్నెల్లి పాండురంగారావు, కార్యదర్శి తేజావత్ కోటేశ్వరరావు, కోశాధికారి చింతలచెరువు హుస్సేన్, మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభినందనలు తెలియజేశారు.

# మహిళను మోసగించి రూ.7 వేలు కాజేసిన అపరిచితుడు

**జగ్గయ్యపేట, నవంబర్ 12, ప్రభాతవార్త :** అక్షరజ్ఞానం లేని ఒక కార్మిక మహిళ సహాయం కోరితే గుర్తుతెలియని ఒక అపరిచిత అగంతకుడు ఆమెను మోసగించి రూ.7 వేలు కాజేశాడు. అప్పటికే ఏటిఎం కేంద్రంలో తాను డబ్బులు డ్రాచేస్తున్నట్లు నటిస్తున్న అగంతకుడు మాటువేసి ఉన్నాడన్న విషయం ఆమె గమనించలేకపోయింది. జగ్గయ్యపేట పట్టణంలో జరిగిన ఈసంఘటన ఘరానా మోసగాళ్ళ వైనాన్ని తెలియజేస్తోంది. జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఒక మహిళ డబ్బు డ్రా చేసేందుకు వచ్చి సహాయం చెయ్యమని ఏటిఎం మిషన్ వద్దవున్న అగంతకుడిని కోరగా తన వద్దవున్న వేరే ఏటిఎం కార్డును ఆమెకు ఇచ్చి బ్యాంక్‌లో నగదు లేదంటూ పంపివేశాడు. ఎటింఎం నుండి బయటకు వచ్చిన మహిళకు కొద్ది క్షణాల్లోనే ఖాతాలోవున్న రూ.7 వేలు డ్రాచేసినట్లు మెసేజ్ రావటంతో కంగారుపడి పక్కనేగల బ్యాంకు లోనికి వెళ్ళి ఫిర్యాదుచేసింది. ఏటిఎం కార్డును పరిశీలించిన బ్యాంకు సిబ్బంది ఇది ఆమెది కాదని, వత్సవాయి అడ్రస్ చూపిస్తుందని చెప్పటంతో అగంతకుడు మోసంచేసినట్లు స్పష్టమైంది. కూలిపనులు చేసుకునే తనకు బ్యాంకు ఖాతాలో జీతం వేశారని, అవికాస్తా దుండగుడు లూటీచేశాడని వాపోయింది. ఆమె తండ్రికి జరిగిన సంఘటన సమచారం తెలియజేసింది. అయితే పోలీసులకు ఫిర్యాదుచేసి వారిచుట్టూ తిరిగేపరిస్థితి వద్దంటూ వారించటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయకుండానే బాధ పడుతూగ్రామం వెళ్ళిపోయింది. సంఘటన వీడియో సిపి కెమెరాలో రికార్డు కావటంతో సమాజిక మాధ్య మాల్లో ఈనేర వీడియో వైరల్ అయ్యింది. ఫిర్యాదు అందరాలేదని పోలీసులు చెపుతుండటంతో ఈసంఘటన విచారణ లేకుండానే ముగిసింది మరి !

# కొత్తగా వెయ్యి మత్స్యకార సంఘాల ఏర్పాటు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా వేయ్యి మత్స్యకార సహకార సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. అర్హులైన ప్రతీ మత్స్యకారుడికి సభ్యత్వం కల్పించేందుకు కొత్తగా సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ ఎంసిహెచ్‌ఆర్‌డిలో శనివారం మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసే 650 సంఘాల్లో సభ్యులకు నైపుణ్య పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. మరో 334 సంఘాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తియిందని చెప్పారు. 18 ఏళ్ల నిండిన మత్స్యకారులకు మూడు నెలల్లో సభ్యత్వం కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలన్నారు. వీరందరూ ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని వివరించారు. కాళేశ్వరం నీటితో ప్రతీ చెర్వు కళకళాడుతున్నాయని, వీటిల చేపల పెంపకం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఎకరం నీటి వనరుకు ఒకరిని సభ్యునిగా ఎంపిక చేస్తామని చెప్పారు. కొత్త సంఘాలతో సభ్యులకు బీమా, రుణాలు, సబ్సిడీ తదితర పథకాలు అందుతాయని తెలిపారు.

33 జిల్లాల్లో సంఘాల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. మత్స్యకారుల అభివృద్ధికి అవసరమైన పథకాల గూర్చి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కాగా ముదిరాజ్, యాదవ, కురుమ సంఘ భవన నిర్మాణాలు రెండు నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# ఐపిఎస్‌ల బదలీలపై ఐదేళ్లుగా సర్కారు తాత్సారం

- లాక్‌డౌన్ నుంచి నాన్చుడు ధోరణే
- పలుచోట్ల సుదీర్ఘకాలంగా తిష్టవేసిన సీనియర్లు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో ఐపిఎస్ అధికారుల బదలీలపై ఐదేళ్లుగా సర్కారు ఎటూ తేల్చలేక పోవడంతో పోలీసు శాఖలో భిన్నంగా చర్చించుకుంటున్నారు. 2018 డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే ఐపిఎస్‌ల బదిలీలు ంటాయని భావించినా అప్పట్లో అనేక కారణాలతో ఆగిపోగా ఆ తరువాత 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల తరువాతైనా బదిలీలు జరుగుతాయని వార్తలు వచ్చా యి. అసెంబ్లీ ఎన్నికలు జరిగి నాలుగేళ్ల కావస్తుండగా పార్లమెంటు ఎన్నికలు మూడున్నరేళ్ల దాటింది. ఇదే సమయంలో చాలా మంది ఐపిఎస్‌లకు పదోన్నతులు వచ్చి ఏళ్ల గడిచినా వారికి కొత్త పోస్టింగులు లభించక పోవడంతో ఇదివరకెన్నడూ లేని విధంగా ఉన్న స్థానాలలోనే వారు సుదీర్ఘ కాలంగా పనిచేయసాగారు. ఈ క్రమంలో ఎస్‌పిల స్థానాల్లో డిఐజిలు, డిఐజిల స్థా నాల్లో ఐజిలు, ఐజిల స్థానాల్లో అదనపు డిజిలు విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరున సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ పదవీ విరమణ చేయనుండగా డిసెంబర్ నెలాఖ రున డిజిపి మహేందర్ రెడ్డి రిటైర్ కానున్నారు. గడచిన నాలుగేళ్ల కాలంలో పలువురు ఐపిఎస్‌లు పదవీ విరమణ చేయగా ఇందులో ఒకరు ఓఎస్‌డిగా కొనసాగుతున్నా రు. మిగతా వారి స్థానాల్లో కొందరిని పూర్తి స్థాయిలో నియమించి మిగతా స్థానాల్లో వేరే వారికి ఇంఛార్జిలుగా బాధ్యతలు అప్పగించారు. రాచకొండ కమిషనరేట్ సహా పలు పోస్టుల్లో సీనియర్ ఐపిఎస్‌లు ఐదు అంతకు ఎక్కువ ఏళ్లుగా కొనసాగుతుండడం దేశంలోనే ఇదే తొలిసారిగా చెప్పుకుంటున్నారు.

రాష్ట్రంలో బ్యూరోక్రాట్లలో రెండవ సర్వోన్నత క్యాడర్ అయిన ఐపిఎస్‌ల బదిలీలపై సర్కారు ఏళ్ల తరబడి తాత్కాలిక సర్దుబాటుతో కాలం వెళ్లబుచ్చుతుండడంపై రాజకీయ నేతల మధ్య భిన్న వాదనలు వినిపిస్తుం డడంతోపాటు పోలీసు శాఖలో కూడా భిన్నంగా చర్చించుకుం టున్నారు. ఐపిఎస్ అధికారుల బదలీ అనేది సాధారణ విషయనేది అందరికి తెలిసిందే. కీలక విభాగాల్లో వున్న వారిని హఠాత్తుగా బదిలీ చేయడం లేదా, పదోన్నతులు అందుకున్న వారికి కొత్తచోట పోస్టింగులు ఇవ్వడం, అ భియో గాలు వచ్చిన వారిని విఆర్‌లో పంపడం, లేదా సస్పెండ్ చేయడం వంటి అంశాలు తప్పించి ఇతర వ్యవహారాలన్నీ సాధారణంగా జరిగిపోతుంటాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు మూడు సందర్భాలు మినహాయించి చాలాసార్లు ఒకరిద్దరు లేదా నలుగురు ఐదుగురు ఐపిఎస్‌ల బదలీలు లేదా తాత్కాలిక పోస్టింగులతో సర్కారు సర్దుబాటు చేస్తూ వస్తుండడంపై పలువురు ఉన్నతాధికారులు తీవ్ర అసంతృప్తితో వున్నారని సమాచారం. రాష్ట్రం ఏర్పాటైన తరువాత భారీగా జిల్లా లను, కమిషనరేట్లను సర్కారు ఏర్పాటు చేయగా ఇందులో మెజారిటీ స్థానాల్లో ఎస్‌పి స్థాయి అధికారులనే బాస్‌లుగా నియమించారు. ఇందులో పలువురు ఎస్ఐ నుంచి పదోన్నతుల ద్వారా నాన్ కేడర్ ఎస్‌పి వరకు ఎదిగిన కొందరు అధికారులు కూడా జిల్లాల బాస్‌లు లేదా కమిషనరేట్ల పరిధుల్లో డిసిపిలుగా నియమితులయ్యారు. అయి తే ఏడాది తరువాత పలువురిపై ఉన్నపళంగా వేటు చేశారు. దీనిపై వాట్సాప్ సందేశాలు మినహా అధికారిక ఉత్తర్వులు కూడా వెలువడలేదు. 2017లో పూర్వపు ఆది లాబాద్ జిల్లా ఉట్నూరులో ఆదివాసీలు, గిరిజన తెగల మధ్య జరిగిన గొడవలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో కొందరు ఐపిఎస్‌లపై వేటు వేశారు. వీరి స్థానాల్లో కొందరిని నియమించడం మినహాయించి దీనిపై పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడంలో సర్కారు విఫలమైందనే విమర్శలు వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలో కీలక విభాగాల్లో కొందరు చాలా కాలంగా పనిచేస్తున్నారు. ఇదే సమయంలో నాలుగేళ్లుగా ఏడాదికి కొందరికి చొప్పుని పదోన్నతులు లభించినా నిబంధనల మేరకు వీరికి కొత్త పోస్టింగులు ఇవ్వాల్సి వున్నా ఈ విషయంలో సర్కారు ఎటూ తేల్చలేదు. దీంతో పదోన్నతులందుకున్న వారు ఇదివరకెన్నడూ లేని విధంగా నాలుగైదేళ్లుగా కింది స్థాయి పోస్టింగుల్లోనే కొనసాగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

పలువురు సీనియర్ ఐపిఎస్‌లు ఎస్‌పి హోదా నుంచి డిఐజి హోదా పదోన్నతులు పొందగా, ఇంకొందరు డిఐజి హోదా నుంచి ఐజి హోదాకు, ఇంకొందరు ఐజి హోదా నుంచి అదనపు డిజి హోదాకు పదోన్నతులు పొందారు.

అయితే ఇందులో కొందరికి మినహా చాలా మం దికి సర్కారు కొత్త పోస్టింగులు ఇవ్వక పోవడంతో వారంతా పాత పోస్టుల్లోనే కొనసాగుతున్నారు.

ఇదే సమయంలో కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్‌పై వెళ్లి తిరిగి వచ్చిన పలువురు ఐపిఎస్‌లకు పోస్టింగులు ఇవ్వక పోగా నెలల తరబడి అటాచ్‌మెంట్లలో సరిపుచ్చుతున్నారు. డిఐజిలు, ఐజిలు, అదనపు డిజిలు అనేక మంది ఏడాది, రెండేళ్ల నుంచి అటాచ్‌మెంట్లతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఇదే పరిస్థితి ఇతర పోలీసు విభాగాల్లోనూ వుంది.

రాష్ట్ర పోలీసు శాఖలో పలు కీలక విభాగాల్లో వున్న పలువురు ఉన్నతస్థాయి పదోన్నతులు అందుకున్నా ఇదివరకటి పోస్టింగుల్లోనే వున్నారు. ఇదే సమయంలో పలువురు ఐపిఎస్‌లు పదవీ విరమణ చేసి ఏడాది దాటినా వారి స్థానాల్లో కొత్త వారిని నియమించక పోగా అక్కడ వారికి డిప్యూటీలుగా వున్న వారే బాస్‌లుగా వున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే హైదరాబాద్ రేంజి డిఐజి పోస్టు సుమారు ఐ దేళ్లకు పైగా ఖాళీగా వుండగా తాత్కాలిక పోస్టింగ్‌తో సర్కారు సర్దుబాటు చేసింది. ఇతర రేంజిల పరిస్తితి కూడా ఇలాగే వుండడం గమనార్హం. దీంతో పాటు మరి కొన్ని కీలక పోస్టులు చాలా కాలంగా ఖాళీగా వున్నా కొత్త వారి నియామకం జరగడం లేదు. ఇక మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి కొత్త పోస్టింగుల్లో నియమించడం కూడా సాధారణంగా జరిగేదే అయినా పోలీసు విభాగంలో దీనికి భిన్నంగా జరుగుతున్న తీరు అటు సచివాలయంలోనూ ఇటు పోలీసు శాఖలోనూ పలురకాలుగా చర్చించు కుంటున్నారు.

### డిజిపి మహేందర్‌రెడ్డి పదవీవిరమణలోగా బదలీల ప్రక్రియ జరిగేనా?

ఇదిలా వుండగా ఈ నెలాఖరున సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ తరువాత డిసెంబర్‌లో డిజిపి మహేందర్‌రెడ్డి రిటైర్ కానున్నారు. డిజిపి స్థానంలో ఎవరో ఒకరిని సర్కారు నియమించే అవకాశం వున్నా సిఐడి చీఫ్‌గా తాత్కాలిక సర్దుబాటుతోనే సరిపుచ్చే వీలుంది. గత ఏడాది జైళ్ల శాఖ డిజి రాజీవ్ త్రివేది పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్‌కు ఇంఛార్జిగా నియమించారు. ఇలాంటివి పోలీసు శాఖలో అనేకం వున్నాయ ని చెప్పాలి.

సిటీ కొత్వాల్ అంజనీ కుమార్‌ను గత ఏడాది డిసెంబర్ నెలలో బదిలీ చేసిన సమయంలో కొత్త కొత్వాల్‌గా ఆనంద్‌ను, ఆయనతో పాటు మరో నలుగురు ఐపిఎస్‌లను సర్కారు బదిలీ చేసింది. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఉమ్మడి ఎపిలో వున్న డిఐజి రేంజిలు ఐజి రేంజిలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జిల్లాలను భారీగా పెంచగా ఇదే సమయంలో నాలుగు డిఐజి రేంజిలు, రెండు ఐజి రేంజిలను పెంచేందుకు ఉన్నతాధికారులు కసరత్తులు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. డిఐజిల రేంజిలను నాలుగు నుంచి ఎనిమిదికి, ఐజిల రేంజిలను రెండు నుంచి నాలుగు లేదా ఐదుకు పెంచాలని ఉన్నతాధి కారులు గతంలో నివేదిక కూడా సిద్ధం చేసినా ఆచరణలో అమలు కాలేదు. డిజిపి మహేందర్‌రెడ్డి పదవీవిరమణ చేసేలోపున ఐపిఎస్‌ల బదలీల ప్రక్రియను సర్కారు చేబడుతుందో? లేదో? చూడాల్సి వుంది.

# హైదరాబాద్‌లో బీహార్ గంజాయి స్మగ్లర్ అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** బీహార్‌కు చెందిన గంజాయి స్మగ్లర్ హైదరాబాద్‌లో అరెస్టయిన ఉదంతం ఇది. బిహార్‌లోని మదుబని జిల్లా రుద్రాపూర్‌కు చెందిన శివకుమార్ యాదవ్ (20) కొంత కాలంగా సంజీవరెడ్డి నగర్‌లోని వెంగళరావు నగర్‌లో వుంటూ గంజాయి స్మగ్లింగ్ చేయసాగాడు. తనకు తెలిసిన బడా స్మగ్లర్ నుంచి పెద్ద మొత్తంలో గంజాయి కొని దానిని చిన్న ప్యాకెట్లుగా మార్చి బస్తీలలో తిరుగుతూ నమ్మకంగా వుండే వారికి విక్రయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందుకు న్న ఎసిపి హరీష్ కౌషిక్ నేతృత్వంలోని సిసిఎస్ ఉత్తర మండల పోలీసులు నిఘా వుంచగా శనివారం మధ్యాహ్నం వెంగళరావు నగర్‌లో పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద 92 చిన్నపాటి ప్యాకెట్లలో వున్న కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. కాగా ఈ కేసులో శివకుమార్‌తో పరిచయం వున్న గంజాయి స్మగ్లర్లతో పాటు ఇతని వద్ద నుంచి గంజాయి కొంటున్న వారి కోసం సిసిఎస్ పోలీసులు విచారిస్తున్నారు.

# సిఎం కెసిఆర్‌కు ప్రోటోకాల్ పాటించే పద్ధతి తెలియదా?

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్‌పై బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రులను పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ముందు నిలబడడానికి సిఎం కెసిఆర్ ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. ప్రధానిని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కాంగ్రెస్ హ యాంలో పూర్తిచేస్తే ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించ లేదన్నారు. ఇప్పుడు బిజెపి నిర్వహిస్తున్నది ఎన్నికల సభ కాదని హామీలు ఇచ్చేందుకు ఇంకా చాలా సమయం ఉందన్నారు. మరోవైపు మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని వస్తుంటే స్వాగతం పలుకాలనే విషయం తెలియదా అన్నారు. నగరంలో మోడి గో బ్యాక్ అంటూ వెలిసిన ఫెక్సీలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలి పారు. రైతుల కోసం రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజలకు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కేంద్ర ప్రభుత్వ సాయంతోనే చేస్తున్నామన్నారు.

## తెలంగాణ పర్యటన సక్సెస్‌తో మోడీ ఫిదా

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** ప్రధానిమంత్రి నరేంద్రమోడి తెలంగాణ పర్యటన విజయవంతం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బేగంపేటలో అడుగుపెట్టింది మొదలు,రామగుండం ఎరువల కర్మాగారం సందర్శన, జాతీయ రహదారుల జాతికి అంకితం, బహిరంగ సబ వరకు జరిగిన ఏర్పాట్లు బాగున్నాయని బండి సంజయ్‌కు కితాబిచ్చారు. తొలుత బేగంపేట స్వాగత సభ సమావేశంలో నేనొక కార్యకర్తను. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశిస్తే మీ వద్దకు వచ్చాను అని చెప్పిన నరేంద్రమోడీ, ఆ సభలో ఉత్సాహ, ఉద్వేగ భరిత ప్రసంగం చేశారు. అదే సమయంలో టిఆర్ఎస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి తీరుపై మండిపడ్డారు. అక్కడి నుంచి రామగుండం రావడంతో హెలిప్యాడ్ వద్ద స్వాగతం చెప్పేందుకు వచ్చిన సంజయ్‌ను దగ్గరకు తీసుకుని సంజయ్ బండిజీ శెభాష్ అంటూ భుజం తట్టారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల జిఒ 306ను సవరించాలి

**సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ**

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల కోసం విడుదల చేసిన జీవో నంబర్ 306(మినిమంవేజ్)ను సవరించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచ సీనియారిటీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని లేఖలో తమ్మినేని సీఎంని కోరారు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో సుమారు 1350 మంది కార్మికులు కాంట్రాక్ట్ పద్దతిలో గత 25 ఏళ్లుగా పనిచేస్తున్నారని.. వారికి నెలకు రూ. 14,700 జీతం ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్, కటింగ్‌లా పోగా వీరి చేతికి రూ. 12,900 వస్తున్నదన్నారు. హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్, క్లినిక్స్ అండ్ డిస్పెన్సరీస్‌లో పనిచేస్తున్న కార్మికుల కోసం జీవో నంబర్ 306(మినిమంవేజ్)ను లేబర్ కమిషనర్ 2018 జులై 4న విడుదల చేశారని గుర్తు చేశారు. దీని ప్రకారం వారికి రూ. 19వేల నుంచి రూ. 20వేల వరకు జీతం పెరిగే అవకాశం ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ గెజిట్ వేయలేదన్నారు. అలాగే 25 ఏళ్ల నుంచి పనిచేస్తున్న వారికి.. 3, 4 ఏళ్ల నుంచి సర్వీస్ ఉన్న వారికి ఒకే విధమైన వేతనం ఇస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సీనియారిటీ బట్టి జూనియర్లకు రూ. 20వేలకు తగ్గకుండా.. సీనియర్స్‌కి వారి సీనియారిటీని బట్టి జీతం ఇచ్చేవిధంగా జీవో డ్రాఫ్ట్‌ను సవరించి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు. రాష్ట్రం సాధించిన వెంటనే నిమ్స్‌లో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేస్తామని సీఎంగా హామీ ఇచ్చారని దానిని నిల బెట్టుకోవాలని.. నిమ్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజర్ చేయాలని లేఖలో తమ్మినేని కోరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

**శంషాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీ ఎత్తున బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. దుబాయ్ ప్రయాణికుల వద్ద రూ.3కోట్ల విలువ చేసే 5.5 కేజీల బంగారం కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. కస్టమ్స్ అధికారులకు ఏమాత్రం అనుమానం రాకుండా బంగారాన్ని పేస్టుగా మార్చి లోదుస్తులలో దాచి తరలించే యత్నం చేసిన కేటుగాళ్లను పట్టుకున్నారు. అమీర్ ఖాన్, మహ్మద్ ఖురేష్ అనే ఇద్దరు ప్రయాణికుల ప్రొఫైల్‌పై అనుమానం కలగడంతో అదుపులోకి తీసుకొని కస్టమ్స్ అధికారులు ప్రశ్నించి లోదు స్తులలో దాచిన బంగారం గుట్టును రట్టు చేశారు. బంగారం సీజ్‌చేసి ఇద్దరిపై అక్రమ బంగారం రవాణా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

## రేపు దోస్త్ ఇంట్రా కాలేజ్ ఫేజ్-4 వెబ్ ఆప్షన్లు.. 15న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు అదే కాలేజీలో కోర్సు మార్చడం కోసం ఇంట్రా కాలేజ్ వెబ్ ఆప్షన్లకు మరోసారి అవకాశం కల్పించారు. ఈ నెల 14న ఇంట్రా కాలేజ్ ఫేజ్-4 వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. విద్యార్థులు అదే కాలేజీలో కోర్సు మార్పుకు, సబ్జెక్టు మార్పునకు, మీడియం మార్పుకు కూడా అవకాశం కల్పించారు. ఇలా ఇంట్రా కాలేజ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 15న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, తెలంగాణ కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## షార్ట్‌టర్మ్ ఒకేషనల్ కోర్సుల అఫ్లియేషన్లకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీలతోపాటు ఎన్‌జీవో సంస్థలు నిర్వహిస్తున్న విద్యా సంస్థల్లో షార్ట్ టర్మ్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన అఫ్లియేషన్, ప్రొవిజినల్ అఫ్లియేషన్ కొనసాగింపు కోసం యాజమాన్యాలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ సూచించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 12 నుంచి 25 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. అదనపు కోర్సులు, అదనపు సెక్షన్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అత్యధికంగా 9 కోర్సులను తీసుకోవడానికి అవకాశం ఉందని.. మినిమమ్‌గా 2 కోర్సులను తీసుకోవచ్చని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ సంగీత, నృత్య డిప్లొమా- సర్టిఫికెట్ కోర్సుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 12 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న 13 ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలల/ కళాశాలల్లో 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకుగాను ఆగస్టు 2022లో నిర్వహించిన వివిధ డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించిన పరీక్షా ఫలితాలను 11వ తేదీ సాయంత్రం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన రిజల్ట్స్ కమిటీ సమావేశంలో విడుదల చేయడం జరిగిందని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధాకారి పత్రికా ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ.ఏసి.ఇన్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మనబడి.కో.ఇన్ వెబ్‌సైట్‌లో కూడా వీక్షించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

# టీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- మోడీ ఉత్త చేతులతో తెలంగాణ వచ్చారు
- తెలంగాణకు ఏం చేశారో ఆయనే చెప్పాలి
- త్వరలో బిఆర్ఎస్ పార్టీ దేశంలో విప్లవం సృష్టిస్తుంది
- జగిత్యాల జిల్లా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



టిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గులాబీ జెండాతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.రాష్ట్రానికి ప్రధాని మోదీ ఖాళీ చేతులతో వచ్చారని,ఉత్తమాటలు,లేని మాటలు,ఉత్తుత్తి మాటలు చెప్పి పోయారు తప్ప చేసిందేమీ లేదని స్పష్టం చేశారు.తెలంగాణకు ఏం చేశారని పలుసార్లు ప్రధానిని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రశ్నించారని,కానీ వాటికి మోదీ ఎక్కడా కూడా సమాధానం చెప్పకుండా తప్పించుకొని తిరుగుతూ ఇవాళ వచ్చి ఏదో ఏదో చిన్న ప్రారంభోత్సవం చేసి వెళ్లిపోతున్నారని,ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలని,ఉత్తి మాటలు చేప్పేవాళ్లేవరు..? అభివృద్ధి చేసి చూపెట్టే నాయకులెవరు..?,ఉత్తి మాటలు చెప్పే పార్టీ ఏది..?,ముఖం చాటేసే పార్టీ ఏది..? అన్నది ప్రజలు గుర్తించేలా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో శనివారం జరిగిన టీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను 60 వేల మెజారిటీతో జగిత్యాల ప్రజలు గెలిపించారని,వచ్చే ఎన్నికల్లో ఆ రికార్డును బద్దలు కొట్టి మళ్లీ జగిత్యాల జైత్రయాత్రను మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు.గులాబీ కండువా అధికారంలో ఉంటేనే తెలంగాణ ప్రజలు సురక్షితంగా ఉంటారని,ఎక్కడైతే గులాబీ జెండా ఎగురుతుందో ఆ నియోజకవర్గంలో అభివృద్ధి ఉంటుందని,కాబట్టి ఆ జెండాను నిలబెట్టడానికి 24 గంటలు పాటు కార్యకర్తలు మొత్తం పనిచేయాలని సూచించారు.ఎన్ని ఇతర పార్టీలు ఉన్నా,సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి వంటి వారు ఉన్నా కూడా ఎన్నడూ ఒక చిన్న గ్రామాన్ని వట్టించుకోలేదని,గ్రామ సమస్యలను అడగలేదని అన్నారు.రాయికల్‌లో గతంలో వసతులు లేకుండా ఒక చిన్న గ్రామంగా ఉండేదని,కానీ ఆ నాడు మంత్రి జీవన్‌రెడ్డి రాయికల్‌ను మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలనుకోలేదని గుర్తు చేశారు.రాయికల్ పట్టణం ఒకప్పుడు వలసల మండలంగా ఉండేదని,ఇప్పుడు పంటల మండలంగా మారిందని స్పష్టం చేశారు.జగిత్యాల నియోజకవర్గంలో మొత్తం కలిసి కాంగ్రెస్ హాయంలో జీవన్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు కేవలం 20వేల ఎకరాలు మాత్రమే వరిసాగు జరిగేదని,తెలంగాణ ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ కృషితో ఇప్పుడు 65 వేల ఎకరాల్లో వరి సాగవుతోందన్నారు.ఈ విషయాన్ని సగర్వంగా చెప్పుకోవాలన్నారు.

తమ నాయకుడు సిఎం కెసిఆర్‌కు ప్రతీ వర్గం గురించి ఆలోచన ఉంటుందని తెలిపారు.బీడి కార్మికుల కోసం పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని,గతంలో కొన్ని పార్టీలు బీడి కార్మికుల ఓట్లు అడిగారు కానీ పెన్షన్లు ఇవ్వలేదన్నారు.వృద్ధాప్య పెన్షన్లలో గతంలో గ్రామంలో ఒకరు చనిపోతేనే మరొకరికి పెన్షన్ ఇచ్చే పరిస్థితి ఉండేదని,ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సిఎం కెసిఆర్ ముఖం చాటేశారని కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఏఅయ్యా జీవన్‌రెడ్డి గారూ......" ఝూటో నో జోడో నో పాదయాత్ర చేసుకుంటూ ఇటీవలే రాహుల్‌గాంధీ తెలంగాణలోకి వచ్చారు.ఆ సమయంలో మునుగోడులో ఎన్నికలు జరుగుతున్నాయి.తాము అలా చేయలేదని,బోర్నపల్లి బ్రిడ్జీ కట్టిస్తామని చెప్పి ఇచ్చిన మాట తప్పకుండా రూ.85 కోట్లతో బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు.ప్రతీ రోజు కెసిఆర్‌ను ఏదో ఒకటి అంటూ జీవన్‌రెడ్డి వార్తల్లో నిలిచే ప్రయత్నం చేస్తారని విమర్శించారు.ఎన్నిసార్లు రోళ్లవాగు పేరుమీద గెలిచారు జీవన్‌రెడ్డి గారు అని ప్రశ్నించారు.

గెలిచాకా దాన్ని చేపట్టే ప్రయత్నం చేయలేదని తెలిపారు.అదే తాము రూ.135 కోట్లతో రోళ్లవాగును నిర్మిస్తున్నామని,జగిత్యాలను జిల్లా చేయడమే కాకుండా మెడికల్ కాలేజీని మంజూరు చేశామని,రాయికల్‌ను మున్సిపాలిటీ చేశామని,రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని వివరించారు.జగిత్యాల రోడ్లు చూస్తే జీవన్‌రెడ్డి బాధ పడుతున్నారట అని చెప్పారు.ఎవరు ఏ పార్టీ అని చూడకుండా ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలందరికీ అందిస్తున్నామని, ఈ అన్ని విషయాలను ప్రజలకు చెప్పాల్సిందిగా కార్యకర్తలకు సూచించారు.జగిత్యాలను సంజయ్ అధ్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు.పట్టుదలతో పనిచేస్తున్న సంజయ్‌కి తాము అంతా అండగా ఉండి సహాయసహకారాలు అందిస్తామని అన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు తుది గడువు ఈ నెల 30

**అపరాధ రుసుంతో డిసెంబర్ 22 వరకు అవకాశం**

**ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్**

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి-2023లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించడానికి గడువును ప్రకటిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అపరాధ రుసుం లేకుండా నవంబర్ 30 వరకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఇంటర్ బోర్డు పాలకమండలి సమావేశం జరిగిన నేపథ్యంలో ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు షెడ్యూల్‌ను బోర్డు కార్యదర్శి శనివారం ప్రకటించారు. పరీక్ష ఫీజులను ఈ నెల 14 నుంచి స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 100తో డిసెంబర్ 2 నుంచి 6 వరకు, రూ. 500తో డిసెంబర్ 8 నుంచి 12 వరకు, రూ. 1000తో డిసెంబర్ 14 నుంచి 17 వరకు, అపరాధ రుసుం రూ. 2000తో డిసెంబర్ 19 నుంచి 22 వరకు స్వీకరించనున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ. 500 కాగా ఒకేషనల్ విద్యార్థుల ఫీజు రూ. 710గా నిర్ణయించారు. ఇక ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ. 500 కాగా.. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌కి రూ. 210 కలిపి మొత్తం రూ. 710గా నిర్ణయించారు. ఒకేషనల్ విద్యార్థుల ఫీజు రూ. 710గా నిర్ణయించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతి ఏడాది సుమారు 9 లక్షల నుంచి 9.50 లక్షల వరకు ఉంటున్నారు.

**హాజరు మినహాయింపు ఫీజు రూ. 500**

కాలేజీలకు వెళ్లకుండా నేరుగా ప్రైవేటు విద్యార్థులుగా ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి హాజరు మినహాయింపు ఫీజును రూ. 500గా నిర్ణయించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు మినహాయింపు ఫీజును ఈ నెల 14 నుంచి 30లోపుగా చెల్లించాలని సూచిం చారు. రూ. 200 అపరాధ రుసుంతో డిసెంబర్ 12 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ బోర్డులో ఓఎస్‌డిగా జగన్మోహన్‌రెడ్డి తొలగింపు

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్(టీఎస్‌బీఐఈ)లో ఆఫీసర్ ఆన్ డ్యూటీ(ఓఎస్‌డీ)గా పనిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని తొలగిస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఆర్డర్ జారీ చేశారు. ఓఎస్‌డీ తొలగింపు నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన ఎగ్జామ్స్ మరియు అకడమిక్ వర్క్స్ బాధ్యతలను ఈఆర్‌టీ డబ్ల్యూలో అసిస్టెంట్ ప్రొఫెసర్-2గా పనిచేస్తున్న టి మహేందర్ కుమార్‌కు అప్పగిస్తూ నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 47

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 12:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 47 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,779పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7828 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,03,214మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,369మంది కోలుకోగా (99.48శాతం) శుక్రవారం 69 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 299కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 26 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఇవిఎంను నిషేధించి బ్యాలట్ పేపర్‌ను ప్రవేశపెట్టాలి

**ఐక్య మహాజన సమ్మేళనంలో వక్తల డిమాండ్**

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, దేశానికి గొడ్డలి పెట్టు లాంటిదని.. అభివృద్ధి చెందిన దేశాలు సైతం వినియోగించని రాజ్యాంగబద్ధత, పారదర్శకత, జవాబుదారీతనం లేని..భారతరాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుకు ఏమాత్రం విలువ, గౌరవం లేని ఈవిఎంలను నిషేదించి..భారత ప్రజాస్వామ్య పటిష్టత, బలోపేతంకు తోడ్పడే బ్యాలెట్ పేపర్ విధానంతో ఎన్నికలు నిర్వహించాలని ..రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కన్వీనర్ సంగటి మనోహర్ సహా పలువురు వక్తలు భారత ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారిగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లోమనోహర్ అధ్యతన ఈవిఎం అవకతవకలకు వ్యతిరేకంగా ఐక్య మహాజన సమ్మేళన సదస్సు నిర్వహించారు. దీనికి పిఓడబ్ల్యు సంధ్యతోపాటు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వాహణ, అక్రమాలు, ఈవిఎంల అవకతవకలపై దేశప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఎంతోమంచి ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈవిఎం వ్యవస్థ నేడు భ్రష్టు పట్టించారని ఆదోగతి పాలు చేశారని దీనికి కారకులు పాలకులేనని ధ్వజమెత్తారు. రానున్న కాలంలో ఎన్నికల అక్రమాలు, ఈవిఎంల అవకతవకలకు వ్యతిరేకంగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణసమితి ఆధ్వర్యంలో భావసారుప్యతగల వ్యక్తులు, సంఘాలు, సంస్థల, సమూహాలలతోపాటు వివిధ పార్టీల సహకారం సమన్వయంతో ఐక్య మహాజన ఉద్యమాన్ని నిర్మించతలపెట్టినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర సమన్వయ కరనత షేక్ హుమేర, మహిళా ఉద్యమ నేత బిఎస్ రత్న, అరుణ, చిన్న నారాయణ, గొల్లపల్లి దయానంద్, షేక్ అమీన్‌పీరాన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కన్వీనర్ సంగటి మనోహర్ తదితరులు

## రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకపోతే దేశ సమగ్రతకు ముప్పు: నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న పార్టీలు బాధ్యతయుతంగా మెలుగుతూ రాజ్యాంగ వ్యవస్కతలను గౌరవించకపోతే దేశ సమైక్యతకు, సమగ్రతకు మప్పు వాటిల్లుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. ప్రధాని మోడీ శనివారం తెలంగాణలో జరిపిన పర్యటన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ లబ్ధికి జరుగుతున్న అంతర్‌యుద్దాన్ని బహర్గత పరిచిందన్నారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి రాజ్యాంగ పరిరక్షణకు విరుద్ధం అన్నారు.

## ఆర్టీసి ఉద్యోగుల సౌలభ్యం కోసం మొబైల్‌యాప్ : ఎండి సజ్జనార్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 12, ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగుల సౌలభ్యం కోసం మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ తెలిపారు. టీఎస్ ఆర్టీసి ఎంప్లాయిఎస్ ఎంగేజ్‌మెంట్ యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ఆర్టీసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సూచనల మేరకు మొబైల్ యాప్‌ను అందుబాటులో తెచ్చామన్నారు. ఆర్టీసిలో పనిచేస్తున్న 44,764 ఉద్యోగుల కోసం డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్‌ను రూపొందించడంతో ఉద్యోగులకు విధి నిర్వాహనలో మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఫైలెట్ ప్రాజెక్ట్ కింద నగరంలోని కంటోన్మెంట్ బర్కత్‌పుర, హైదరాబాద్ 2 డిపోలలో ఈ యాప్‌ను ఉపయోగించుకోవచ్చన్నారు. అదే విధంగా ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారానికి ఫిట్‌నెస్ ట్రాకింగ్ వంటి సదుపాయాలను ఈ యాప్‌లో జోడించేందుకు యత్నిస్తున్నామన్నారు.

## అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధం

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్**

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 12, ప్రభాతవార్త:** అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉదందని మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్‌లో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సాధన కోసం ఉద్యోగులు ఏర్పాటు చేసి సమావేశానికి పాల్గొన్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వారం పది రోజుల్లో ఉద్యోగుల సీపీఎస్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయాలు సమాజానికి దిక్సూచిగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను రాజకీయాలకు దూరం చేయటమే పెద్ద కుట్ర అన్నారు. ఉత్తర భారతదేశంలో ఉన్న అస్పృశ్యత, వెనుకబాటుతనం దక్షిణాదిలో లేకపోవటానికి కారణం ఇక్కడ జరిగిన ప్రాజస్వామిక ప్రగతిశీల ఉద్యమాలే కారణం అన్నారు. ఇవ్వాలో రేపో యూనివర్సిటీ బోర్డు మనుగడలోకి వస్తున్నారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సీపీఎస్ సాధించిపెట్టే భాధ్యత తనదేనన్నారు. ప్రభుత్వంతో ఎన్ని సార్లు అయినా చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామినిచ్చారు. యూజీసీ నిబంధనల మేరకు త్వరలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌కు ఈసీలో అనుమతి తీసుకుంటామని చెప్పారు.ప్రొ. కాశీం మాట్లాడుతూ అధ్యాపకులకు సీపీఎస్ విధానంతోపాటు పీఆర్సీ బకాయిలు చెల్లించాలని వినోద్‌కుమార్‌ను కోరారు. ఎంతోమంది మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులను తయారు చేసిన కర్మాగారం ఓ.యూ అని యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం పేర్కొన్నారు. దేశం అంతా పాతపెన్షన్ విద్యానం వైపు వెళ్లుతుంటే మేకు ఇంకా సీపీఎస్ ఇవ్వమని అడుగున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఓ.యూ ఎన్జీఓస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఇప్పటికి తమ సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం మాకు ఉందన్నారు. మేమంతా తెలంగాణ ఉద్యమంలో ఉన్నామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నేతలు, అధ్యాప కులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు.




వినోద్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్

# జాతీయ లోక్‌అదాలత్‌లో 64 వేల రాజీ కేసుల పరిష్కారం

- పరిహారం కింద రూ. 9,81,22,609 చెల్లింపు



రాజీ అయిన లోక్‌అదాలత్ అవార్డు కాపీని పార్టీకి అందజేస్తున్న పాపిరెడ్డి, కుశ, రాధికజైశ్వాల్, స్నేహమెహ్రా తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 12 ప్రభాతవార్త :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మెంబర్ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించబడింది. లోక్‌అదాలత్‌ను సెషన్స్ జడ్జి పాపిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈనాటి ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహ హింస కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి. రాజీయే రాచమార్గంగా రాజీపడడం ఇరుపార్టీల విజయంగా భావించిన పార్టీలు, న్యాయ వాదులు పెండింగ్‌లో ఉన్న కేసులను ఈ లోక్‌అదాలత్‌లో సామరస్యంగా పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్ మాట్లాడుతూ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాపిరెడ్డి, ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, అదనపు డీసీపి స్నేహమెహ్రా తదితరులు ఈ లోక్‌అదాలత్‌లో పాల్గొని రాజీ అయిన కొంతమందికి లోక్‌అదాలత్ అవార్డు కాపీలను అందజేయడం జరిగిందని, ఈ లోక్‌అదాలత్‌లో కొంతమంది పార్టీలు భౌతికంగా, ఆన్‌లైన్ (వర్చ్యువల్ మోడ్)లో పాల్గొన్నట్లు వివరించారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో కన్స్యూమర్ మ్యాటర్స్ బెంచితో కలుపుకొని క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్, సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్, మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్, రైల్వే కోర్టు సికిందరాబాద్, డిస్ట్రిక్ట్ కజ్యూమర్ కమిషన్-1 నందు మొత్తం 36 బెంచీలు ఏర్పాటు చేసినట్లు, వీటిలో రాత్రి 6.30గంటల వరకు 63889 కేసులు పరిష్కరించబడ్డాయని, ఇందులో కుటుంబ తగాదా కేసులు 313, చెక్‌బౌన్స్ కేసులు 1834, ఎస్టీసి కేసులు ఇందులో కుటుంబ తగాదా కేసులు 313, చెక్‌బౌన్స్ కేసులు 1834, ఎస్టీసి కేసులు 55320, ప్రీ లిటిగేషన్ కేసులు 2992, ఆబ్కారీ (మద్యపానం) కేసులు 159, సిసి ఐపిసి 3241, ఇతర క్రిమినల్ కేసులు 26, కన్స్యుమర్ మ్యాటర్లు 4 పరిష్కరించబడినట్లు, ఈ లోక్‌అదాలత్‌లో పరిహారం కింద 9,81,22,609 రూపాయలు చెల్లించినట్లు వివరించారు.

### స్పెషల్ సక్సెస్ స్టోరీ

6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు, హుమాయూన్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉపన్న ఒక కేసు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి చేతులమీదుగా ఈ లోక్ అదాలత్‌లో రాజీ అయింది. ఈ కేసు వివరాల్లోకి వెళితే ... ఈ కేసు సెక్షన్ లా 324, 504, 506, ఆర్/డబ్ల్యు 34 ఐపిసి ఇద్దరు అన్నదమ్ముల మధ్య వివాదం కేసు. ఒకతను దుబాయ్‌లో నివాసం ఉంటున్నందున ఈ కేసు వీడియోకాల్‌లో అతని సమ్మతం తీసుకొని రాజీ కుదర్చడం జరిగింది. కొసమెరుపుగా ఇరువురు అన్నదమ్ములు ఈనాటి ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ కుదుర్చుకుని ఏకం కావడం హర్షణీయాంశం.



# 'వాల్తేరు వీరయ్య' సెట్స్‌లో మెగాస్టార్‌తో బాలీవుడ్ బ్యూటీ

మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వాల్తేరు వీరయ్య'..మాస్ యాక్షన్‌కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీస్థాయిలో ఈచిత్రం రూపొందుతోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈమూవీలో ఒక స్పెషల్ సాంగ్‌లో బాలీవుడ్ యువనటి ఊర్వశి రౌతేలా కన్పించనుంది.. సెట్స్‌లో మెగాస్టార్‌తో కలిసి ఆమె దిగిన ఒక ఫొను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్‌చేశారు.. నాకు ఎంతో ఇష్టమైన మెగాస్టార్‌తోకలిసి వర్క్‌చేయటం హ్యాపీగా ఉంది. అలాగే వాల్తేరు వీరయ్య టీమ్‌కు తన తరపున అభినందనలు చెబుతూ ఊర్వశి చేసి పోస్ట్ వైరల్ అవుతోంది.. ఇదిలా ఉండగా ఈచిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'నేను స్టూడెంట్ సర్'. టీజర్..

తొలి చిత్రం 'స్వాతిముత్యం'తో ప్రశంసలు అందుకున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్.. ఇపుడు నేను స్టూడెంట్ సర్ సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇపుడు విడుదలైన టీజర్ చూస్తుంటే గణేష్ రెండో చిత్రం తన తొలి చిత్రానికి పూర్తిగా భిన్నంగా ఉంది.. గ్రాండ్‌గా జరిగిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు వివి వినాయక్ టీజర్‌ను విడుదల చేశారు. ఐఫోన్ కొత్త సిరీస్ లాంచ్ అనౌన్స్‌మెంట్‌తోటీజర్ ప్రారంభమవుతుంది.. ప్రతి యువకుడిలానే గణేష్ కూడ ఎంతో ఆశపడిన ఐఫోనన కొంటాడు. కానీ ఫోన్ దొంగిలించబడుతుంది.. ఆ తర్వాత ఫిర్యాదు చేసేందుకు పోలీసుస్టేషన్‌కు వెళ్తాడు. అయితే అక్కడ పోలీసు అధికారులే దొంగించారని గణేష్ చెప్పటం సర్ ప్రైజింగ్‌గా ఉంది.. కృష్ణచైతన్య ఒక విలక్షణమైన కథ అందించారు. స్క్రీన్‌ప్లే



అద్భుతంగా ఉంది.. దర్శకుడు రాఖీ ఉప్పలపాటి టేకింగ్ బ్రిలియంట్‌గా ఉంది. టీజర్ కంటెంట్ ప్రజెంటేషన్‌తో అలరించింది. గణేష్ సాలిడ్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. యాక్షన్ ప్యాక్డ్ టీజర్‌లో హీరోయిన్ అవంతిక దాసాని తోపాటు కీలకపాత్రలు పోషించిన సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్‌లతోపాటు సహ ప్రముఖ నటీనటులందరూ కన్పించారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ నాంది సతీష్ వర్మ తన సినిమాలకు కథలను ఎంపిక చేసుకోవటంంతో మంచి అభిరుచి కలిగి ఉన్నాడని టీజర్ ద్వారా తెలుస్తోంది.. నాందిలానే నేను స్టూడెంట్ సర్ కంటెంట్ రిచ్ మూవీగా ఉండబోతోంది. ఈసందర్భంగా ముఖ్యఅతిథి వివి వినాయక్ మాట్లాడారు. సతీష్‌గారి సంస్థలో గణేష్ సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు నేను స్టూడెంట్ సర్ టీజర్‌చాలా బాగుందన్నారు. ఈసినిమాతో గణేష్‌కు మంచి విజయం రావాలని కోరుకుంటున్నానని అన్నారు. అవంతిక దస్సాని చాలా చక్కగా నటించిందని, వాళ్ల అమ్మగారైన భాగ్యశ్రీ మాదిరిగానే ఆమె కూడ మంచి పేరు తెచ్చుకోవాలనికోరుకుంటున్నానని అన్నారు.టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ, కథన బలంగా నమ్మితేనే ఇలాంటి సినిమాలు చేయగలుగుతామన్నారు. కథలో విషయం ఉందని కాబట్టే నేను నటించానని అన్నారు. రాఖి ఉప్పలపాటి వంటి అంకితభావంతో పనిచేసే దర్శకుడు దొరకటం మా అదృష్టం అన్నారు. కార్యక్రమంలో నిర్మాత 'నాంది' సతీష్ వర్మ మాట్లాడుతూ, తన మొదటిసినిమా నంది చాలా సక్సెస్ అయిందని, ఇపుడు ఈచిత్రం కూడ మంచి కంటెంట్‌తో రాబోతోందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాఖీ ఉప్పలపాటి, కృష్ణచైతన్య, హీరోయిన్ అవంతిక దస్సాని, తదితరులుమాట్లాడారు. జెమినీ సురేష్, రవి శివతేజ,శశి, కళ్యాణ్ చక్రవర్తి,శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

# 'అలిపిరికి అల్లంత దూరంలో'...

కాస్కేడ్ పిక్చర్స్ పతాకంపై నూతన నటుడు రావణ్ నిట్టూరు హీరోగా రమేష్ డబ్బుగొట్టు,రెడ్డి రాజేంద్ర .పి నిర్మిస్తున్న చిత్రం అలిపిరికి అల్లంత దూరంలో.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈచిత్రంలో శ్రీనికిత, అలంకృత షా, బొమ్మకంటి రవీందర్, అమృత వర్షిణి సోమిశెట్టి లహరి, గుడివాడ కీలకపాత్రలు పోషిస్తున్నారు. యూనిక్ రాబరీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.అలాగే మా తిరుపతి పాట చార్ట్ బస్టర్‌గా నిలిచింది.. ప్రమోషనల్ మెటీరియల్ నుంచి బజ్‌ను క్రియేట్ చేసిన ఈ చిత్రం ఈనెల 18న థియేటర్లలో విడుదల కానుంది. దర్శకుడు మారుతి ఈచిత్రం



థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం మీడియాతో మాట్లా డారు.. హీరో రావణ్ మాట్లాడుతూ, ఇది తన తొలి చిత్రమని తెలిపారు. తనకు నాటక రంగంలో అనుభవం ఉందని, దర్శకుడు ఆనంద్.జె ఈ కథను చెప్పి నేను ఆపాత్రకు సరిపోతానని నన్ను ఎంపిక చేశారన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. ఈచిత్రానికి పనిచే యటం ఆనందంగా ఉందన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. సినిమా అంతా తిరుపతి లోనే చేశామన్నారు. అక్కడే ఎందుకు ఎక్కువ చేశామో సినిమా చూస్తే తెలుస్తుందన్నారు. హీరోయిన్ శ్రీనికిత మాట్లాడుతూ, దర్శక, నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నా రు. చాలా కష్టపడి పనిచేశామని అందరూ థియే టర్లలో సినిమా చూడాలని అన్నారు. నిర్మాతలు రెడ్డి రాజేంద్ర, రమేష్ డబ్బుగొట్టు, దర్శకుడు ఆనంద్.జె, ఫణికళ్యాణ్ తదితరులు మాట్లాడారు.



# 'ప్రేక్షకులకు చెప్పాల్సిన కథ 'యశోద''

## కల్పికా గణేష్, దివ్యశ్రీపాద, ప్రియాంకా శర్మ

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా యశోద.. శ్రీదేవి మూవీస్‌న పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ, హిందీ భాషల్లో సినిమా విడుదలైంది.. అన్ని భాషల్లో అన్ని వయసుల ప్రేక్షకుల నుంచి సినిమాకు పాజిటివ్ స్పందన వచ్చింది.. ఫస్ట్‌డే ఆరున్నర కోట్ల గ్రాస్ వసూలు చేసింది. సమంతతోపాటు మిగతా పాత్రలకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ముఖ్యంగా సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్‌లో సమంతతోపాటు కన్పించిన కల్పికా గణేష్, దివ్యశ్రీపాద, ప్రియాంకా శర్మ పాత్రలు కథలో కీలకం.. తమపాత్రలకు వస్తున్న స్పందన తమకు ఎంతో సంతోషాన్ని కల్గించిందని ఆ ముగ్గురూ చెప్పారు. సినిమాకు తమ క్యారెక్టర్లకు పాజిటివ్ స్పందన లభించిన నేపథ్యంలో శనివారం ఈ ముగ్గురూ మీడియాతో మాట్లాడారు..

కల్పికా గణేష్ మాట్లాడుతూ, మనం కూర్చుని ఫిలాసఫీ చెబితే ఎవరూ వినరు.. దాన్ని ఎంగేజింగ్‌గా చెప్పాలి.. యశోద పర్ఫెక్ట్ ప్యాకేజ్ అని చెప్పాలి. ఎంటర్‌టైన్‌మెంట్ క్యూట్ రొమాన్స్, ఎమోషన్స్ ప్రతిదీ ఉంది.. పాటలు మాత్రమే మిస్సింగ్.. ఈ కథనుప్రేక్షకులకు చెప్పాలి..అందుకే కొన్ని ప్రాజెక్టుల్లో లీడ్ రోల్స్ చేస్తున్నప్పటికీ, ఈసినిమాలో ప్రెగ్నెంట్ లేడీ రోల్ చేయటానికి అంగీకరించామన్నారు.. మహిళలకు మాత్రమే కాదు. మగవాళ్లకు పిల్లలకు కూడ సమాజంలో ఏం జరుగతుందో తెలియాలి.. క్యారెక్టర్ చిన్నదా;? పెద్దదా? అని ఆలోచించలేదు.. కథ కోసమే సినిమాచేశా అని అన్నారు. చిన్నచిన్న పాత్రలు కథను ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. సమంత సినిమా కోసం కష్టపడ్డారని, ఇపుడు వస్తున్న స్పందన సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మీరు ప్రయాణం సినిమాచూశారు కదా.. దానికి ఈ క్యారెక్టర్ మరో వెర్షన్ అపి చెప్పాలి.. సినిమా షూటింగ్ చేశాక..తెలుగు డబ్బింగ్ చెప్పాను.. తమిళ డబ్బింగ్ కూడ చెబు తానని ఫైట్ చేశా.. వాయిస్‌టెస్ట్ చేశారు. కానీ కుదరలేదు అని అన్నారు.

దివ్య శ్రీపాద మాట్లాడుతూ, సమంత నేను బాగా చేశాను అని అన్నారు. నాకు అది బెస్ట్ కాంప్లిమెంట్. సినిమాచూస్తే.. క్యారెక్టర్ల పేర్ల అన్నిటికీ కృష్ణుడి కనెక్ట్ ఉంటుంది.. సరోగసీ కాన్సెప్ట్ కొత్తది కాదని, చెప్పటానికి పేర్లు ఆ విధంగా పెట్టారేమో.. షూటింగ్ విషయానికొస్తే.. సిలికాన్ బెల్లీతోచేయటం కష్టం.. అండి. ఇటు వంటి కథతోసినిమా తీస్తున్నారనేది ఎగ్జయిటింగ్ పార్ట్.. క్యారెక్టర్ కోసం చాలా ఇన్‌పుట్స్ ఇచ్చారు. లీలకు కృష్ణ అంటే ఎంత ప్రేమ అనేదిచాలా వివరించారు. లల ఎంత ఇన్నోసెంట్ అనేది నేను ఫీల్ అయ్యానో.. అలా ప్రేక్షకుడు కూడ ఫీల్ అవ్వాలి.. సమంత ఇంకా భవిష్యత్తులో చాలా చేయగలరు.. సమంత మాత్రమే కాదు.. ఈసినిమాచూశాక మిగతా ఫీమేల్ ఆర్టిస్టులకు ఇటువంటి సినిమా చేసే చాన్సులు వస్తాయని, ఇటువంటి కథలు రాస్తారని ఆశిస్తున్నాను.. యశోద కథకు వస్తే. సినిమా ఎండ్ కార్డ్స్‌లో న్యూస్‌క్లిప్పింగ్స్ చూపిస్తారు సినిమాకు అదే మూలం అన్నారు..

ప్రియాంకా శర్మ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ చేసేటపుడు గర్భవతులుగా కన్పించటం కోసం మేంతా సిలికాన్ జెల్లీ ఉపయోగించాం.. దాంతో షూటింగ్ చేయటం కష్టమే. కథ విన్నపుడు ఎగ్జయిట్ అయ్యాను.ఇటువంటి క్యారెక్టర్ ఎపుడూ చేయలేదు.. అందు కని, ఎలా చేయగలను? న్యాయం చేస్తానా? లేదా? అని కొంత ఆలోచించాను.. రెండు రోజులు ఆలోచించిన తర్వాత ఒకేచేశా.. ఈ కథను నా దగ్గరకు పుష్పగారు తీసుకొచ్చారు. సినిమా విడుదలైన తర్వాత ఇటువంటి కథ చేయలేదు.. అని రిగ్రెట్ ఫీల్ అవ్వకూడదన్నారు. నాకు ఆ మాట నచ్చింది. ఒకే చేసేశా.. ఇటువంటి కథలు అరుదు. యశోద లాంటి కథల్లో నటించే అవకాశం అరుదుగా వస్తుంది.. సమంత విషయానికొస్తే బాడీ డబుల్ (డూప్) ఉపయోగించే అవకాశం ఉన్నా స్వయంగా చేశారు. ఆమె డెడికేషన్‌కు హ్యాట్సాఫ్..అని అన్నారు.

vaartha.com




న్యూ ఫోటోలుక్ మాళవిక శర్మ

# 'మీట్ క్యూట్' టీజర్ రిలీజ్

నాచురల్‌స్టార్ నానిసమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్న ఎంథాలజీ 'మీట్ క్యూట్'..తో స్ట్రీమింగ్ రంగంలోకి అడుగుపెడుతున్నారు. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ సిరీస్ హక్కులను సోనీ లివ్ పొందింది.. త్వరలో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లో ప్రసారం కానుంది. శనివారం మీట్ క్యూట్ టీజర్‌ను రిలీజ్ చేశారు.. అపరిచితుల క్యూట్ మీటింగ్స్, ఆహ్లాదకరమైన సంభాషణలు, భావోద్వేగాలని టీజర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది.





ప్రేమ, కోపం, ఆశ, భయం, ఆశ్చర్యం, హార్ట్ బ్రేక్, నమ్మకం, సంతోషం ఇలా అన్ని భావోద్వేగాలు ఆకట్టుకునేలా ఉన్నాయి.. చిన్న చిన్న గొడవలు వలన రిలేషన్ షిప్స్ ఫెయిల్ కావు. ఫైట్ చేయటం ఆపేసినపుడు ఫెయిల్ అవుతారు.. అనే డైలాగ్‌తో టీజర్ ముగించటం క్యూరియాసిటీని పెంచింది. దీప్తి గంటా తన మొదటి ప్రయత్నంలోనే రచయిత్రిగా, దర్శకురాలిగా, గ్రేట్ ఇంపాక్ట్ చూపించారు.. ఆమె రచనలో చాలా పరిపక్వత కనపడింది. సిరీస్‌లో కథలన్నీ అందరూ రిలేట్ చేసుకునేలా , అన్నివర్గాల రపేక్షకులకు కనెక్ట్ అయ్యేలా రూపొందించారని టీజర్ చూస్తే తెలుస్తోంది. ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా ఉంది.. సత్యరాజ్, రోహిణి మొల్లేటి మెయిన్ పిల్లర్స్ కాగా,, ఆదాశర్మ, వర్ష బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్, రుహాని శర్మ, సునైనా, సంచిత పూనాచా హీరోయిన్లుగా, అశ్విన్‌కుమార్, శివ కందుకూరి, దీక్షిత్ శెట్టి, గోవింద్ పద్మ సూర్య, రాజా తమ పాత్రలో కథనాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. మీట్ క్యూట్ లాంటి సిరీస్ కోసం ప్రేక్షకులు చాలాకాలంగా ఎదరుచూస్తున్నారు. ఈ ఎంథాలజీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించబోతోంది.. టీజర్‌తో సిరీస్ చూడాలనే ఉత్సుకతను మరింగా పెరిగింది. ప్రీమియర్ డేట్‌ను త్వరలో తెలియజేయనున్నారు.

# ప్రేక్షకులు నచ్చిందంటున్నారు...

## 'నచ్చింది గాళ్ ఫ్రెండూ' సక్సెస్‌మీట్‌లో యూనిట్

ఉదయ్ శంకర్, జెన్నీ హీరోహీరోయిన్లుగా నటించిన కొత్తచిత్రం 'నచ్చింది గాళ్ ఫ్రెండూ'.. ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. గురుపవన్ దర్శకత్వం వహించారు. గత శుక్రవారం ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ టాక్ అందుకుంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. నిర్మాత అట్లూరి నారాయణరావు మాట్లాడారు.. మా సినిమాకు



ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. చిన్న చిత్రమైనా వైవిధ్యమైన కథా,, కథనాలతో రూపొందించటం వల్లే మంచి పేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ప్రదర్శనలు పెంచుతున్నామన్నారు. సపోర్ట్‌చేసిన అందరినీ థాంక్స్ అన్నారు. దర్శకుడు గురుపవన్ మాట్లాడుతూ, చిన్న సినిమాను పెద్దహిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. అన్ని కేంద్రాల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.ఆద్యంతం సినిమా ఆసక్తికరంగా సాగిందన్నారు. థియేటర్లలోచూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమా అన్నారు. హీరోయిన్ జెన్నీ ఫర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, తెలుగులో తాను చేసిన తొలి చిత్రమిదన్నారు.. ఈచిత్రంలో చేసిన సంధ్య పాత్ర బాగుందని చెబుతున్నారని, పెర్ఫామెన్స్‌తో పాటు గ్లామర్ చూపించే క్యారెక్టర్ చేయటం ఆనందంగా ఉందన్నారు. హీరో ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ, కంటెంట్ బాగుంటే చిన్నచిత్రాన్నైనా ఆదరిస్తారని ప్రేక్షకులు మరోసారి నిరూపించారన్నారు. ఇందులో థ్రిల్లర్ ఎలిమెంట్స్ బాగున్నాయని అంటున్నారని అన్నారు.

# 'చెడ్డిగ్యాంగ్ తమాషా' టీజర్

## సినిమా తీయటం అనేది మనిషి పుట్టుకతో సమానం: నాగ్‌అశ్విన్

అబుజా ఎంటర్‌టైన్ మెంట్స్, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వెంకట్ కల్యాణ్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో గాయత్రి పటేల్ హీరోయిన్‌గా నటించింది.సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం చెడ్డిగ్యాంగ్ తమాషా.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని సెన్సార్‌కు వెళ్లబోతున్న సందర్భంగా చిత్రం టీజర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ పాల్గొని టీజర్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో నాగ్ అశ్విన్ తల్లి డాక్టర్ జయంతిరెడ్డి,



డాక్టర్ ఉషా, ఇనెస్క్యూర్ డైరెక్టర్ లక్కీ, నటుడు లోహిత్ కుమార్, కోయ కిశోర్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, నిర్మాత క్రాంతి కిరణ్‌గారు యంగ్ టీమ్‌తో చేసిన ఈచిత్రం చాలా బాగుందన్నారు. అలాగే ఒక సినిమా తీయటానికి చిన్న సినిమా పెద్ద సినిమా అంటూ తేడా ఉండదని, కంటెంట్ బాగుంటే ప్రతిసినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని అన్నారు. క్రాంతి కిరణ్‌గారు చెప్పినట్టు ఒక సినిమాను పూర్తిచేసి విడుదల చేయటం అంటే మనిషి పుట్టుకతో సమానం అన్నారు. ఒక తల్లి గర్భం దాల్చి నవమాసాలు మోసి జన్మించే వరకు పడే తపనే సినిమా అన్నారు. ఈ సినిమా టీజర్‌ను చూస్తుంటే యంగ్ టీంతో మేం తీసిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమా గుర్తుకు వస్తుందన్నారు. ఆ సినిమా లాగే ఈ చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, ఈసినిమాకు కార్తీక్‌తో నటీనటులు, టెక్నీషియన్లు అందరూ చాలా డెడికేటెడ్ గా వర్క్‌చేశారన్నారు. ఇందులోని పాటలు అందరినీ ఆకట్టకుంటున్నాయని అన్నారు. హీరోయిన్‌కు ఇది తొలి సినిమా అయినా చాలా బాగా నటించారన్నారు. దర్శకుడు వెంకట్ అటు హీరోగా, ఇటు దర్శకుడిగా రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ చాలా బాగా చేశాడని అన్నారు. మంచి కథతో సినిమా అని అన్నారు. హీరో, దర్శకుడు వెంకట్ కళ్యాణ్ ఆమట్లాడుతూ, ఇది నా 15 సంవత్సరాల కల అన్నారు. సినిమాపై ఉన్న ప్యాషన్‌తో నటుడు అవ్వాలనే మా అమ్మ కోరికతో ఇండస్ట్రీకి వచ్చానన్నారు. ఇపుడు నెరవేరిందన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆ చిత్రం అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు లోహిత్‌కుమార్, హీరోయిన్ గాయత్రి పటేల్, సంగీత దర్శకుడు అర్జున్, డాక్టర్ ఉషా తదితరులు మాట్లాడారు.

# మీకూ ఇలాంటి అపోహాలున్నాయా?



నాజూగ్గా ఉండాలనుకునే వారు వివిధ రకాల ఆహార నియమాలను పాటిస్తుంటారు. తక్కువగా తినడమో లేక పూర్తిగా నోరు కట్టేసుకోవడమో చేస్తుంటారు. మరికొందరు ఫ్యాట్, డైటింగ్ అంటూ శరీరానికి అవసరమైన ఆహార పదార్థాలను కూడా పూర్తిగా దూరం పెడుతుంటారు. ఫలితంగా అనవసరంగా అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటుంటారు. వివిధ ఆహార పదార్థాలను కూడా పూర్తిగా దూరం పెడుతుంటారు. ఫలితంగా అనవసరంగా అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటుంటారు. వివిధ ఆహార పదార్థాలపై ఉన్న అపోహలే దీనికి ప్రధాన కారణం.






**శరీరానికి కొవ్వులు కూడా కావాలి!**

కొవ్వు పదార్థాలనగానే ఆమడదూరం పోతుంటారు చాలామంది. వాటిని తింటే ఎక్కడ లావైపోతామోనని వాళ్ల భయం. కానీ శరీరానికి కొవ్వులు కూడా చాలా అవసరమంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో శరీరానికి అవసరమైన కొన్ని ఆహార పదార్థాలు, వాటిపై ఉండే కొన్ని అపోహలు.. వాస్తవాలు గురించి తెలుసుకుందాం.

**అపోహ:** గుడ్డులోని పచ్చసొన ఆరోగ్యానికి హానికరం...

**వాస్తవం :** గుడ్డు పచ్చ సొనలో మిటమిన్లు ఎ,డి,ఇ,కె, బి 12తో పాటు ఫోలేట్, ఐరన్ రిబోఫ్లేవిన్ తదితర ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఒక పెద్ద గుడ్డులో సుమారు 185 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇవన్నీ పచ్చ సొనలోనే ఉంటాయి. అయితే బ్లడ్ కొలెస్ట్రాల్‌కు ఈ డైటరీ కొవ్వులు ఏ మాత్రం ప్రధాన కారణం కాదు.



**అపోహ:** పాలు, పాల సంబంధిత పదార్థాలు తింటే ఇన్‌ఫ్లమేషన్ సమస్యలు కలుగుతాయి.

**వాస్తవం :** పాలల్లో క్యాల్షియం, విటమిన్-డి, వివిధ రకాల కొవ్వులు, ప్రొటీన్లు, ఇతర సమ్మేళనాలు ఉంటాయి. అయితే ఈ పోషకాల నిష్పత్తి ఒక్కో ఆహార పదార్థాంలో ఒక్కోలా ఉంటుంది. ఆ మేరకు అవసరాన్ని బట్టి పాలు, పాల పదార్థాలను తీసుకుంటే శరీరానికి ప్రయోజనమే తప్ప.. హానికరం కావు.

**అపోహ:** అరెంజ్ జ్యూస్‌లో చక్కెర ఎక్కువగా ఉంటుంది...

**వాస్తవం :** ఇంట్లో తయారు చేసుకునే ఆరెంజ్ జ్యూస్‌లో మనం కలిపే చక్కెర తప్ప.. ఇతర పండ్ల మాదిరిగనే షుగర్ లెవెల్స్ ఉంటాయి. అందుకే తాజా పండును పిండి తీసిన రసం పంచదార లేకుండా తాగితే మంచిఐది. ఒక బయటి స్టోర్లు, ఫ్రూట్ జ్యూస్ సెంటర్లలో రుచి కోసం చక్కెరతో పాటు ఇతర పదార్థాలను ఎక్కువగా కలుపుతుంటారు. అందుకే వాటికి దూరంగా ఉండడం మంచిది.

**అపోహ:** కొవ్వులు శరీర బరువును పెంచుతాయి..

**వాస్తవం :** శరీరానికి అన్ని రకాల కొవ్వు పదార్థాలు హానికరమైనవి కావు. చెడు కొవ్వు పదార్థాలు, ఎక్కు వకొవ్వు పదార్థాలను తినడం వల్ల లావయ్యే అవకాశం ఉంది. కొవ్వుల గురించి విఇధ రకాల అభిప్రయాలున్నా.. పోషకాల పరంగా అవి శరీరానికి చాలా అవసరం. అయితే సరైన పరిమాణంలో, శరీరానికి మేలు చేసే కొవ్వు పదార్థాలను మాత్రమే తీసుకోవాలి.

**అపోహ:** కార్బొహైడ్రేట్లు తీసుకుంటే లావవుతారు..

**వాస్తవం :** కార్బొహైడ్రేట్లు లేదా పిండి పదార్థాలు శరీర బరువును పెంచవు. మనం తీసుకునే ఆహారంలో క్యాలరీలు మోతాదుకు మించి ఉన్నప్పుడే బరువు పెరుగుతారు. అంతే తప్ప కార్బొహైడ్రేట్లు అధిక బరువుకు కారణం కావు. ❑

# ఆరోగ్యాన్ని పంచే రుచుల వంట

వంట.. రుచితోపాటు ఆరోగ్యాన్నీ పంచితే.. ఎంత బాగుంటుందో! ఈ ఫార్ములానే ఆవిడకు తారక మంత్రమైంది. బరువు తగ్గాలను కునే ఇల్లాళ్లకీ, తిండి తిననని మరాం చేసే చిన్నారులకీ, ఆరోగ్యంపై శ్రద్ధ చూపే పెద్దలకీ 'ఇస్మార్ట్ గౌతమి'గా దగ్గరయ్యేలా చేసింది. ఆ వివరాలన్నీ ఆ యూట్యూబర్ తాళ్లూరు గౌతమి గూర్చి తెలుసుకుందాం..



జీవితం ఎప్పుడూ మనం కోరుకున్నట్లు ఉండదు. అలాగని నిరాశపడకూడదు. పరిస్థితుల్ని బట్టి కొత్త లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి. నేనదే చేశా. మాది గుంటూరు జిల్లా వడ్లమూడి దగ్గర శలపాడు. రైతు కుటుంబం. అమ్మానాన్నలకు ఒక్కదాన్నే. చదువూ, ఆటపాటలూ.. అన్నిట్లో ముందే సెలవులొస్తే డ్యాన్స్, సంగీతం, పెయింటింగ్.. ఇలా క్షణం తీరిక లేకుండా గడిపేదాన్ని. ఎమ్మెస్సీ, ఎంటెక్ చేసి, ఢిల్లీలో ఉద్యోగమూ చేశా. బయోటెక్నాలజీ శాస్త్రవేత్తని కావాలన్నది నా కల. కానీ మంచి సంబంధమని పెళ్లికి ఒప్పించారు. మావారి వ్యాపారంతో విజయవాడలోనే ఉండాల్సొచ్చింది.

నా చదువుకి తగ్గ ఉద్యోగాలేవీ కనిపించలేదు. జీవితం సంతోషంగానే సాగిపోతున్నా.. ఇంకేదో చేయాలనే తపన. ఇద్దరు పిల్లలు, బాబుకి ఆరు నెలలున్నప్పుడు ఓ రోజు యూట్యూబ్‌లో వంటల ఛానెలొకటి చూశా. నాకూ ప్రయత్నించాలని అనిపించింది. మర్నాడే ఛానెల్ పెట్టేశా. మా వారికి చెబితే నీకు నచ్చింది చెయ్యమని వెన్నుతట్టారు. అప్పటికి వీడియో తీయడం, అప్‌లోడ్ చేయడాలేమీ తెలియదు. టెక్ ఛానెల్స్ చూసి నేర్చుకున్నా. మొదట్లో పదీ ఇరవై వ్యూస్ మాత్రమే వచ్చేవి. రెండు నెలలయ్యే సరికి వందలకు చేరుకున్నాయి. అప్పట్లో ఓ వీడియోకి 600 వ్యూస్ వస్తే తెగ థ్రిల్ అయిపోయా.

**ఇరవై కిలోలు తగ్గా..**

వంటలూ, తోటపనీ.. తోచినవన్నీ చేసే దాన్ని. ఈలోగా కరోనా రావడంతో లక్షల్లో కొత్త ఛానెల్స్ వచ్చాయి. వాటిల్లోనూ వంటలనే ఎక్కువ. అప్పుడే అనిపించింది. భిన్నంగా చేస్తే కానీ జనాన్ని చేరుకోలేమని. అప్పటికే పిల్లలు పుట్టాక బరువు పెరిగిన నేను.. పోషకారాన్ని తీసుకుంటూ సుమారు ఇరవై కిలోల వరకూ తగ్గగలిగా. అది చూసి అందరూ 'ఎలా తగ్గా'వని అడిగే వారు. ఈ విషయాన్నే కొత్తగా తల్లులైన వారందరికీ చెప్పాలనుకున్నా. బయోటెక్నాలజీ విద్యార్థిని కదా! పోషకాలూ పదార్థాలూ.. వంటి వాటిపై అవగాహన, ఆరోగ్య స్పృహ ఉండటంతో హెల్త్-ఫుడ్-డైట్ వీడియోలు ప్రారంభించా. 'ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ వీడియో వైరలైంది. అప్పట్నుంచి ఫాలోయర్లూ పెరిగారు. ఏడాదికే లక్షమందిని చేరుకోగలిగా. ఇప్పుడు 5 లక్షలు దాటారు.

**అర్జంటుగా మాట్లాడాలంది....** ఓసారి ఓ అమ్మాయి నా ఇన్‌స్టాగ్రాం ఖాతాలో 'అర్జంట్‌గా మాట్లాడాలి' అని మెసేజ్‌లు పెడుతోంది. ఎందుకంటే.. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు మీతో మాట్లాడతారట అంది. ఆధారాలు చూసి నిర్ధరించుకున్నా. ఆయన నా ప్రతి వీడియో చూస్తానని చెప్పినప్పుడు ఎంతో సంతోషమేసింది. హైదరాబాద్ వచ్చి ఆయన్ని కలిసి ఓ వీడియో తీసి అప్‌లోడ్ చేశా. తర్వాతోసారి ఆయన చేపలు కొనడానికి వెళ్తే.. అమ్మే ఆవిడ 'సార్ మిమ్మల్ని ఇస్మార్ట్ గౌతమి ఛానెల్‌లో చూశా' అందట. 'ఇంత పెద్ద దర్శకుడినీ నన్ను నీ ఛానెల్‌లో చూసి గుర్తు పట్టిందమ్మా' అంటూ ఎంత నవ్వారో! పిల్లల్ని చూసుకుంటూనే.. ప్రతి విషయాన్నీ నిర్ధరించుకుని, నోట్స్ సిద్ధం చేసుకున్నాకే వీడియా చేస్తా, పిల్లలు, ఇంటి పనులు, ఇదీ కష్టమే కానీ.. ప్రతిదానికీ నిర్దిష్ట సమయం కేటాయించుకున్నా. 750కి పైగా వీడియోలు చేశా. నా మొదటి సంపాదన రూ.45 వేలు. నెలలో అత్యధికంగా అందుకుంది రూ.3 లక్షలు. ప్రస్తుతం అమ్మ సాయంతో హోంఫుడ్స్ చేసి, మార్కెటింగ్ చేస్తున్నా. పిల్లల పెంపకంలో అత్తయ్య, ప్యాకింగ్‌లో మావారి తోడ్పాటు లేకుంటే ఇక్కడిదాకా రాగలిగేదాన్ని కాదు. ❑

# వీటిలో పోషకాలు మెండు



ఈ మధ్యకాలంలో ప్రకృతి వైద్య నిపుణులు వినియోగంపై ఈ బియంపై ఎక్కువ అవగాహన కలిగిస్తున్నారు. ముడి బియ్యంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇందులో ఏ మేరకు నిజముందో తెలుసుకుందాం.

ఉదాహరణకు 100 గ్రాముల ముడి బియ్యం తీసుకుంటే 1.8గ్రాముల ఫైబర్ లభిస్తుంది. అదేవిధంగా తెల్ల బియ్యాన్ని పాలిష్ చేయడం వల్ల కేవలం 0.4గ్రాముల ఫైబర్ మాత్రమే లభిస్తుంది. తెల్ల బియ్యం నిరంతరం తీసుకుంటే శరీరానికి అందాల్సిన పోషకాలు అందకపోషకాహార లోపాలు ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఇక ముడి బియ్యంలో అధిక శాతం యాంటి న్యూట్ర యెంట్స్, ఫైటిక్ యాసిడ్, ఆర్సెనిక్‌లు (విషరసాయనం) ఉంటాయి. ఎక్కువ శాతం ముడి బియ్యాన్ని తీసుకోవడంతో యాంటీ న్యూట్రి యెంట్స్ వల్ల శరీరంలో పోషకాలను గ్రహించే సామర్థ్యం తగ్గు తుంది. శరీర నిర్మా ణానికి ఉపయోగపడే ఖనిజ లవణాలకు ఇబ్బందులు కలిగిస్తాయి. అధికంగా ముడి బియ్యం తీసుకోవడం వల్ల ఆర్సెనిక్ విషరసాయనం ముప్పు ఉంటుంది. మన శరీరంలో అధికంగా ఆర్సెనిక్ చేరడం వల్ల క్యాన్సర్, టైప్ 2 డయాబెటిస్ తదితర జబ్బులు వస్తాయి. మితం గా తినడమే శ్రేయస్క రమని డాక్టర్లు చెబుతున్నారు. మితంగా ముడి బియ్యం తినడం వల్ల బోలెడన్ని లాభాలు ఉంటాయి. ముడిబియ్యం వల్ల హెచ్‌డిఎల్ (మంచికొలెస్ట్రాల్) పెరిగి శరీరంలో పేరుకున్న ఎడు కొలెస్ట్రాల్ (కొవ్వు)ను తగ్గిస్తుంది. మరోవైపు మితంగా తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కాగా బరువు తగ్గాలను కునేవారు తెల్ల బియ్యం కంటే ముడి బియ్య మే బెటర్. బిఎమ్‌ఐ (ఎత్తుకు కావాల్సిన బరువు) పాటిం చాలను కునే వారికి ముడి బియ్యాని ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరం. ❑

# వ్యాయామంతో మరపు దూరం



పురుషులతో పోలిస్తే మహిళల జీవిత కాలం ఎక్కువ. మతిమరుపు కేసులు మాత్రం రెట్టింపు. ఓ వయసుకి వచ్చాక మనలో ఈస్ట్రోజన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గి మెదడు కణాలు త్వరగా చనిపోవడమే ఇందుకు కారణం. మతిమరుపు సమస్యని నివారించలేం. కానీ దీన్ని ఆలస్యం చేయొచ్చు. తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

- రోజూ కనీసం 30 నిమిషాలు బ్రిస్క్ వాక్ చేయాలి. వయసు పెరిగే కొద్దీ ఈ సమయాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే వయసుతోపాటు శరీరంలో శక్తి క్షీణిస్తుంది.
- నిద్ర చాలా ముఖ్యం కనీసం ఆరు గంటలు నిద్రపోవాలి. అలాగే తొమ్మిది గంటలకు మించి నిద్రపోకూడదు. ఎక్కువ నిద్రవల్ల శరీరానికి మెదడుకూ తగినంత వ్యాయామం దొరకదు.
- ఒత్తిడిని దరిచేరనివ్వొద్దు. దీర్ఘకాలంల దానితో బాదపడ్డా శరీరం వాపు నియంత్రించలేదు. దానివల్ల కూడా గుండె జబ్బులు, మధుమేహం, మతిమరుపు వస్తాయి.
- శరీరంలో హానికర కొవ్వులు ఎక్కువైనా పక్షవాతం, గుండె జబ్బులు, రక్తనాళాల సమస్యలు వస్తాయి. ఇవన్నీ మతిమరుపుని దగ్గర చేస్తాయి. వీటిని జీవశైలి మార్పుతోనే నియంత్రణలో పెట్టుకోవడం మేలు.
- బిపిని అదుపులో పెట్టాలి. బరువు పెరగకుండా చూసుకోవడం ఉప్పు తగించడం, వ్యాయామాలతో ఇది సాధ్యం.
- మతి మరుపుని దూరంగా పెట్టడానికి ఉన్న మార్గాల్లో సామాజిక జీవనమూ ముఖ్యమే. కొత్త నైపుణ్యాల్ని నేర్చు కోవడం వాటిని ఉపయోగించడం, బృందంతో కలిసి పనిచేయడం ఇవీ మేలు చేస్తాయి. ❑

# ఈ అలవాట్లతో ఆనందంగా..

కొంతమంది అమ్మయిలు తెల్లవారుతుందంటేనే బోరు కొడుతున్నట్లు అనిపిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.



**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి. ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం ...** ఉదయం శరీరమంతా బద్ధకంగా అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయా మాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగే ఉండి, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మవిశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.

నిద్ర... రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.

**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న ఆరికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూఐ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# నెయ్యి స్వచ్ఛతను తెలుసుకునేదెలా?

దేశీ నెయ్యిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలూ మెండు. దీని వల్ల రుచితోపాటు ఆరోగ్యమూ. ఇన్ని ప్రయోజనాలున్న ఈ నెయ్యి స్వచ్ఛమైందో కాదో తెలుసుకునేదెలా..

**నీళ్లతో పరీక్ష..** గ్లాసు నీటిలో చెంచా నెయ్యి వేయండి. నెయ్యి నీళ్లపై తేలితే అది స్వచ్ఛమైంది. అదే అడుగుకు చేరితే కల్తీ అని.

**వేడి చేయడం ..** పాన్‌లో రెండు మూడు చెంచాల నెయ్యి వేసి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత ఓ రోజంతా దాన్ని అలా వదిలేయాలి. మరుసటి రోజు అది చిన్న చిన్న రేణువుల్లా మారి సువాసనలు వెదజల్లుతుంటే స్వచ్ఛమైందేనని. ముద్దలానే ఉంటే కల్తీ అని.

**ఉప్పుతో..** రెండు చెంచాల నెయ్యిలో అర చెంచా ఉప్పు వేసి పక్కన పెట్టాలి. ఇరవై నిమిషాల తర్వాత నెయ్యి రంగు మారితే అది కల్తీ అనే అర్థం.

**ఇలా కూడా కనిపెట్టొచ్చు...**
- కాస్త నెయ్యిని అరచేతిలో వేసుకోండి. కాసేపటికి అది కరిగితే నాణ్యమైందని అర్థం.
- చెంచా నెయ్యిని పాన్‌లో వేసి వేడి చేయాలి. వెంటనే కరిగి ముదురు చాక్లెట్ రంగులోకి మారితే అది స్వచ్ఛమైంది. కరగడానిక ఇఎక్కువ సమయం పట్టి లేత పసుపు రంగులోకి మారితే మాత్రం తేడా ఉన్నట్లు. ❑



# ప్రభువు మహిమకోసం పనిచేయాలి



'సహోదరులారా, నేను మీయొద్దకు వచ్చినప్పుడు వాక్చాతుర్యముతోగాని జ్ఞానాతిశయముతోగాని దేవుని మర్మమును మీకు ప్రకటించుచు వచ్చినవాడను కాను. నేను యేసుక్రీస్తును అనగా, సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరిదేనిని మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని' (1 కొరింథీ 2:1,2). ఇక్కడ పౌలు దేవుడి సువార్తను ప్రకటించేవిధానాన్ని స్పష్టంగా గ్రహించవచ్చు. సిలువ వేయబడిన సువార్తను తప్ప మరి దేనిగూర్చియు ఆయన ప్రకటించలేదు. క్రీస్తును విశ్వసించేవారు నిత్యజీవంతో సదా ప్రభువుతో సహవాసం కలిగి వుంటామనే దృఢసంకల్పంతో జీవించాలి. పౌలుకు దేవుడు అనేక తలాంతులను ఇచ్చాడు. స్వస్థపరిచేవరం, భాషలతో మాట్లాడేవరం, సువార్తవరం, సంఘాలను స్థాపించేవరం.. ఒక్కమాటలో చెప్పాలంటే దేవుడి అద్భుతాలను చేసేందుకు దేవుడు ఏర్పరచుకున్న సాధనమై ఉన్నాయి. అంతేకాదు దేవుడి ప్రత్యక్షతలను కలిగివాడు కూడా. అయినా వీటిని బట్టి పౌలు ఏనాడు గర్వించలేదు, అతిశయించనూ లేదు. అమితమైన దీనత్వంతో, ప్రేమతో, దీర్ఘశాంతంతో, అన్నింటిని ఓర్పుకుంటూ దేవుడి పరిచర్యను చేశాడు. మన పరిచర్యవిధానం కూడా ఇలాగే ఉండాలి. దేన్ని ఆశించకూడదు, మనం ఏది చేసినా అది దేవుడికి మహిమకరంగా చేయాలి. మన పరిచర్య ప్రేమ, సత్యం, దేవుడిపై ఆధారపడి చేసేదిలా ఉండాలి. నశించిపోతున్న ఆత్మలపట్ల భారం ఉండాలి. వారిని దేవుడి వైపుకు నడిపించాలనే పట్టుదల ఉండాలి. పౌలు గొప్ప మేధావి. గమలీయుల పాదాల వద్ద విద్యను నేర్చుకున్నాడు. పౌలు ప్రతి అడుగులోను, ప్రతి సువార్తలోనూ సిలువ వేయబడిన యేసుక్రీస్తుకు మహిమకలుగునట్లుగా చేశాడు. నేడు దేవుడి వరాలను కలిగి ఉన్న అనేకులు ప్రభువుకు మహిమకలుగునట్లుగా దేవుడి పరిచర్యను జరిపించడంలో విఫలమవుతున్నారు. దేవుడికి రావాల్సిన ఘనతను దొంగలిస్తున్నారు. తమను బట్టే దేవుడు ఇంతగా ఆశీర్వదించాడని గర్విస్తున్నారు. జాగ్రత్త సుమా! దేవుడి ఉగ్రతకు పాత్రులుగా కాకుండా, ఇంకా సమయం ఉండగానే, దేవుడు మనకు అవకాశం ఇస్తున్నప్పుడు తప్పులను సరిదిద్దుకుని, ఇకనైనా దేవుడిపై ఆధారపడి, ఆయన మహిమకోసం దేవుడి పని చేద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# టి20 తుదిసమరం నేడే

## మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాక్ వర్సెస్ ఇంగ్లండ్




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ తుదిసమరానికి సిద్ధం అయింది. ఆదివారం మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ వేదికగా పాకిస్థాన్, ఇంగ్లండ్ జట్లమధ్య ఫైనల్‌పోరు జరగనున్నది. నెలరోజులపాటు ప్రపంచస్థాయిలో క్రికెట్ ఫాన్స్‌ను అలరిస్తూ వచ్చిన టి20 ప్రపంచ కప్ ఫైనల్‌పోరుపై ఇపుడు రెట్టింపు ఉత్కంఠ నెలకొంది. 1992 నాటి సీన్‌ను రిపీట్‌చేస్తుందని పాకిస్తాన్‌జట్టుపై ఫ్యాన్స్ ధీమాచెపుతుంటే ప్రతీకారం తీర్చుకునేందుకు ఇంగ్లండ్‌జట్టు సిద్ధం అవుతోంది. ఆదివారం మధ్యాహ్నం 1.30 నుంచి మ్యాచ్ జరుగుతుంది. ఏజట్టుగెలిచిన టి20 ప్రపంచకప్‌ను రెండోసారి గెలిచిన జట్టుగా నిలుస్తుంది. రెండుసార్లు టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా ఇప్పటివరకూ వెస్టిండీస్ మాత్రమే ఉంది. ఇక ఇపుడు పాక్, ఇంగ్లండ్‌జట్లలో ఒకటి విండీస్‌తో సమం అవుతుంది. టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ జట్టుది విచిత్రమైన కథ. భారత్‌తోజరిగిన తొలి మ్యాచ్‌లో పాక్ ఆఖరి బంతికి ఓడిపోయింది. తర్వాత జింబాబ్వేతో జరిగినమ్యాచ్‌లోను ఓడింది. పాకిస్థాన్‌పై సొంత అభిమానులు, మాజీలు సైతం తీవ్ర విమర్శలుచేసారు. అక్కడినుంచి అనూహ్యంగా పుంజుకున్న పాకిస్థాన్ వరుసగామూడు విజయాలు సాధించింది. నెదర్లాండ్స్ రూపంలో లక్‌కలిసి రావడంతో సెమీస్‌కుచేరింది. ఇక సెమీస్‌లో న్యూజిలాండ్‌పై నెగ్గినపాక్ మూడోసారి ఫైనల్‌లో ప్రవేశించింది. ఇంగ్లండ్ పరంగాచూస్తే టైటిల్‌ఫేవరేట్‌గానే బరిలోకి దిగింది. ఐర్లాండ్‌చేతిలో ఓటమితో సెమీస్ అవకాశాలు సంక్లిష్టంచేసుకుంది.

తర్వాత మిగిలిన మ్యాచ్‌ల్లోనెగ్గి సెమీస్‌చేరింది. ఇక సెమీఫైనల్‌లో భారత్‌పై పది వికెట్ల తేడాతో నెగ్గి రికార్డుసృష్టించింది. ఇపుడు ఇరుజట్లలోను ఓపెనర్లే కీలకం. సెమీస్‌కు ముందువరకూ ఏమాత్రం ప్రభావంలేని పాక్‌ఓపెనర్లు సెమీస్‌లో దుమ్ము రేపారు. ఫామ్‌లోకి వచ్చిన బాబర్ ఆజమ్ మహ్మద్‌రిజ్వాన్‌లు అర్ధసెంచరీలతో పాకిస్థాన్‌ను గెలిపించారు. ఫైనల్‌లో కూడా రాణిస్తే ఇంగ్లండ్‌కు గట్టిపోటీ ఇచ్చేఛాన్స్ ఉంది. బౌలింగ్‌లోనూ పాక్ జట్టు బలంగా ఉంది. షాహీన్ ఆఫ్రిది తిరిగి ఫామ్‌లోకివచ్చాడు. నసీమ్‌షా నిలకడగా రాణిస్తున్నాడు.

ఆల్‌రౌండర్లు నవాజ్, షాదాబ్‌ఖాన్‌లతో పాటు యువ సంచలనం హ్యారిస్ అహ్మద్ భారీ షాట్లు ఆడితే ఇంగ్లండ్‌కు తిప్పలు తప్పవు. ఇంగ్లండ్ జట్టులోనూ ఓపెనర్లు అలెక్స్ హేల్స్, జాస్ బట్లర్‌లు కీలకం అవుతున్నారు. భారత్‌పై సెమీస్‌లో వీరు నాటౌట్‌గా నిలిచి జట్టును గెలిపించారు. వీరితో పాటు స్టోక్స్, లివింగ్‌స్టోన్, మొయిన్ ఆలీలుకూడా కీలకమే. సెమీస్‌కు దూరంఅయిన వుడ్ మళ్లీ జట్టులోకి రావచ్చు.

ఇక జట్లపరంగా ఫైనల్ మ్యాచ్‌కు జోస్ బట్లర్, అలెక్స్‌హేల్స్, స్టోక్స్, ఆలీ, లివింగ్ స్టోన్, బ్రూక్స్, సాల్ట్,కరణ్, వోక్స్, వుడ్ ఆదిల్ రషీద్‌లున్నారు. ఇక పాకిస్థాన్‌పరంగా బాబర్ ఆజమ్, రిజ్వాన్, హ్యారిస్, ఇఫ్తికర్ అహ్మద్; షాన్ మసూద్, షాదాబ్‌ఖాన్, నవాజ్, ఇమాద్ వసీం, షాహీన్ ఆఫ్రిది, నసీంషా, రవూఫలు ఉంటారని అంచనా.



## ఖతార్ వేదికగా ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు

**దోహా:** ప్రపంచ క్రికెట్ అభిమానులను నెలరోజులపాటు అలరించిన టి20 ప్రపంచకప్ ఆదివారంతో ముగుస్తోంది. టోర్నీ ఛాంపియన్ ఎవరో ఆదివారం తేలిపోతుంది. ఈ మహాసంగ్రామం ముగిసిన వెనువెంటనే మరో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పోటీలు ప్రారంభం అవుతున్నాయి. వారంరోజులకే ప్రపంచంలో అత్యంత పాపులర్ గేమ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌పోటీలు కతార్ వేదికగా జరుగుతున్నాయి. ఈనెల 20వ తేదీన ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ప్రారంభం అవుతోంది. డిసెంబరు 18వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. క్రికెట్ ప్రపంచకప్ కేవలం 16 జట్లు మాత్రమే పాల్గొంటే ఫుట్‌బాల్ పోటీల్లో 32 జట్లు తలపడుతున్నాయి. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఖతార్ ప్రపంచకప్‌కు తొలిసారి ఆతిథ్యం వస్తోంది. తొలిమ్యాచ్ ఈక్వెడార్‌జట్టుతో ఖతార్‌జట్టు తలపడుతుంది. ఆతిథ్యదేశం హోదాలో ఖతార్‌ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. మొత్తంగా ఏడు అత్యాధునిక స్టేడియాలను ఖతార్‌నిర్మించింది. 32 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో యూరోకప్ ఛాంపియన్ అయిన ఇటలీ అర్హత సాధించలేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కెరీర్ చరమాంకంలో ఉన్న పోర్చుయగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోతోపాటు అర్జంటీనా స్టార్ లియోనెల్ మెస్సీకి ఇదే చివరి ప్రపంచకప్ అయ్యే అవకాశం ఉంది. రిటైర్మెంట్‌కు ఇద్దరూ చాలా సమీపంలో ఉన్నారు. దాంతో వీరు తమ చివరి ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాలన్న పట్టుదలతో ఉన్నారు. ఇక టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఫ్రాన్స్ బరిలోకి దిగుతోంది. ఈసారి మాత్రం టైటిల్‌ఫేవరేట్‌గా బ్రెజిల్ రంగంలోకి వస్తోంది. బ్రెజిల్‌తోపాటు ఇంగ్లండ్, స్పెయిన్, అర్జంటీనాలు టైటిల్ పోరులో పోటీపడుతున్నాయి. 20వ తేదీ భారత కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు ప్రారంభం అవుతాయి. తర్వాతరోజునుంచి రోజుకు మూడు నాలుగు మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్ పోటీలు డిసెంబరు 18వ తేదీ జరుగుతుంది.

## ఐసిసి ఛైర్మన్‌గామళ్లీ గ్రెగ్‌బార్క్‌లే



**మెల్‌బోర్న్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా న్యూజిలాండ్‌కు చెందిన గ్రెగ్‌బార్క్‌లే మరోసారి ఎన్నికయ్యాడు. శనివారంజరిగిన ఐసిసి సర్వసభ్య సమావేశంలో కొత్తఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. ఈ పదవికోసం జింబాబ్వే క్రికెట్‌బోర్డు ఛైర్మన్ తవెంగ్వా ముకుహ్లాని కూడా పోటీపడ్డారు. అయితే చివరిలో ఆయన ఐసిసి రేసునుంచి తప్పుకున్నారు. దాంతో గ్రెగ్ బార్క్‌లే ఎన్నిక ఏకగ్రీవంగాముగిసింది. ఆయన ఈ పదవిని చేపట్టడం వరుసగా రెండోసారి. ఈ పదవిలో గ్రెగ్‌బార్క్‌లే రెండేళ్లపాటు కొనసాగుతాడు. గ్రెగ్ బార్క్‌లే 2020 నవంబరులో తొలిసారి ఐసిసి ఛైర్మన్‌గా పగ్గాలు చేపట్టారు. బిసిసిఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ ఐసిసి ఛైర్మన్ అవుతాడని అంతా భావించారు. అయితే గతనెలలో గంగూలీ అనూహ్యంగా బిసిసిఐ పదవిని కోల్పోవడం తర్వాత జైషాకు గంగూలీకి గ్యాప్‌పెరగడంజరిగింది. గంగూలీ ఐసిసి పదవిరేసులో లేదని కూడా ప్రకటించారు. ఫలితంగా గ్రెగ్ బార్క్‌లే మరోసారి ఛైర్మన్ కావడానికి లైన్‌క్లియర్ అయింది.

ఐసిసిలో మొత్తం 17 క్రికెట్‌బోర్డులకు సభ్యత్వం ఉంది. గ్రెగ్‌బార్క్‌లే ఏకగ్రీవం అనుకున్న తరుణంలో ఊహించని విధంగా తెవంగ్వా ముకుహ్లాని ఛైర్మన్‌రేసులోకి వచ్చాడు. ధనికబోర్డు బిసిసిఐతోపాటుక్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ అండ్ వేల్స్‌క్రికెట్‌బోర్డులు బార్క్‌లేకు మద్దతిచ్చాయి. అదేసమయంలో ఆఫ్ఘనిస్తాన్, ఐర్లాండ్, ఎలంక, జింబాబ్వేబోర్డులు తెవంగ్వాకు మద్దతిచ్చాయి. ఇక న్యూజిలాండ్, పాకిస్థాం, బంగ్లాదేశ్, వెస్టిండీస్ బోర్డులు తటస్థంగా నిలిచాయి. చివరకు బిసిసిఐ, ఇసిబి, సిఎల మాటే నెగ్గింది. చివరినిమిషంలో తవెంగ్వా రేసునుంచి తప్పుకున్నారు.

## టి20 ఫైనల్‌కు మారిన ఐసిసి రూల్స్

### వర్షం వస్తే పది ఓవర్లకు కుదింపు

### వరుణుడు తగ్గకుంటే రెండుజట్లూ విజేతలే

**మెల్‌బోర్న్:** క్రికెట్ ఫాన్స్ నెలరోజులనుంచి ఎంజాయ్‌చేస్తున్న టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో వర్షం కురిసే అవకాశం ఉండటంతోమ్యాచ్ నిబంధనలు కూడా సవరించేందుకు ఐసిసి యోచిస్తోంది. ఆదివారం పాకిస్థాన్ ఇంగ్లండ్‌జట్లమధ్య జరిగే ఫైనల్‌లో విజేతపైనే ఉత్కంఠ నెలకొన్న తరుణంలో వర్షం వస్తే పరిస్థితి ఏమిటన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందని వర్షం పడే సూచనలు 85శాతం ఉన్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. నాకౌట్ దశలో జరిగే మ్యాచ్‌లకు రిజర్వ్‌డేను కేటాయిస్తారు. దీనితో ఫలితం వచ్చే అవకాశాలుంటాయి. రిజర్వ్‌డేకూడా వర్సంలో కొట్టుకుపోతే అప్పుడు ఇరుజట్లను సంయుక్త విజేతగా ప్రకటిస్తారు. అలాగేచేస్తే ఇప్పటివరకూ టి20ప్రపంచకప్‌పై ఉన్న జోష్ తగ్గుతుంది. దీనివ్ల టోర్నీ చివరిలో కళతప్పినట్లవుతుందని భావించిన ఐసిసి శనివారం ఫైనల్‌మ్యాచ్‌కోసం నిబంధనలు సవరించింది. ఈరూల్స్ కేవలం మ్యాచ్‌కే పరిమితం. ఐసిసి సవరించిన రూల్స్‌లో రిజర్వ్‌డే రోజు వర్షం తగ్గకపోతే మరో రెండుగంటలు అదనంగా కేటాయించారు. ఈ రెండుగంటలు ఎలాంటి వర్షం లేకుంటే పది ఓవర్ల మ్యాచ్‌ను నిర్వహించి విజేతను ప్రకటిస్తారు. అదికూడ ఆసాధ్యపడకపోతే ఇరుజట్లను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారని ఐసిసి వెల్లడించింది. వర్షం అడ్డంకి ఉన్నా సాధ్యమైనంతవరకూ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించాలనే పట్టుదలతో ఉన్నామని, వర్షంతో మ్యాచ్ జరక్కపోతే 14న మ్యాచ్‌కొనసాగిస్తామని, అప్పటికీ వర్షం కొనసాగితే మరో రెండు గంటలు అదనంగా ఇస్తామని, అప్పటికీ ఫలితం లేకపోతే ఇరుజట్లను విజేతలుగా ప్రకటిస్తామని టోర్నీ నిర్వాహకులు చెప్పారు.

## ద్రవిడ్‌కు రెస్ట్, కోచ్‌గా లక్ష్మణ్



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ సిరీస్‌నుంచి భారత్‌నిష్క్రమించిన నేపథ్యంలోకోచ్‌రాహుల్ ద్రవిడ్ విశ్రాంతి తీసుకోనున్నారు. వెల్లింగ్టన్‌వేదికగా ఈనెల 18నుంచి న్యూజిలాండ్‌తోజరిగే మూడు టి20 మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌కు ఆయన దూరంగా ఉన్నారు. ఆయన స్థానంలోమాజీక్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ క్రికెట్ అకాడమి నిర్వహిస్తున్న లక్ష్మణ్ గతంలోకూడా భారత్‌క్రికెట్‌కు తాత్కాలిక కోచ్‌గా వ్యవహరించారు. ఈ ఏడాది ప్రనారంభంలో జరిగిన ఐర్లాండ్, జింబాబ్వే సిరీస్‌లకు గతనెలలో దక్షిణాఫ్రికాతోజరిగిన వన్డే సిరీస్‌లకు కోచ్‌గాపనిచేసిన అనుభవం ఉంది. ఫిబ్రవరిలో అండర్19 ప్రపంచకప్‌సాధించిన జట్టుకు లక్ష్మణ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. న్యూజిలాండ్ సిరీస్ ముగిసాక లక్ష్మణ్ కోచ్ బాధ్యతలనుంచి వైదొలుగుతారు. నవంబరు 30 న్యూజిలాండ్‌తోమూడో వన్డే పూర్తిచేసుకునేభారత్ వెంటనే బంగ్లాదేశ్‌కువెళుతుంది. డిసెంబరు నాలుగు నుంచి ఆ జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్ ఆడుతుంది. మరోవైపు ద్రవిడ్‌తోపాటు కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్ కూడా న్యూజిలాండ్ సిరీస్‌కు దూరంగా ఉన్నారు.

## చందా కొచ్చర్‌కు బాంబే హైకోర్టు షాక్

**ముంబై, నవంబరు 12:** బాంబే హైకోర్టులో ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్‌కు ఎదురు దెబ్బ తగిలింది. పదవీ విరమణ తర్వాత కొచ్చర్ వేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు నిరాకరించింది.

అంతేకాకుండా 2018లో ఆమె సంపాదించిన 6.90 లక్షల షేర్ల విషయంలో జోక్యం చేసుకోవద్దని జస్టిస్ ఆర్ఐ గహ్లా సింగిల్ బెంచ్ కొచ్చర్‌ను కోరినట్లు పిటిఐ నివేదించింది. దీంతోపాటు గతంలో ఆమె ఏదైనా షేర్లకు సంబంధించి ట్రాన్సాక్షన్, ఇతర వ్యాపార లావాదేవీలు నిర్వహించి ఉంటే, ఆరు వారాల్లోగా అఫిడవిడ్ సమర్పించాలని గహ్లా అన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ చాగ్లా మాట్లాడుతూ కొచ్చర్ రాజీనామా సమయంలో వెల్లడించని వాస్తవాలు ఇతర అంశాలపై పూర్తి అవగాహన బ్యాంకుకు లేదన్నారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలు విచారణ నివేదిక అందించిన తర్వాత మాత్రమే వెల్లడయ్యాయని అన్నారు. కాగా ఐసిఐసిఐ కుంభకోణంలో చందాకొచ్చర్ విడియోకాన్ గ్రూప్‌నకు 3,250 కోట్ల రూపాయల రుణం మంజూరులో క్విడ్‌ప్రోకో ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. విడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు చందాకొచ్చర్ నేతృత్వంలోని బ్యాంకు ప్యానెల్ మంజూరుచేసిన 300 కోట్ల రూపాయల రుణ మొత్తంలో రూ.64 కోట్లు విడియోకాన్ ఇండస్ట్రీస్ నుపవర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ అయినట్లు ఇడి ఆరోపించింది. ఈ




కేసులో ఆమె భర్త దీపక్‌కొచ్చర్‌పై మనీలాండరింగ్ కింద కేసులు నమోదయ్యాయి. 2019లో సిబిఐ కేసు నమోదు చేయగా 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కూడా కేసు నమోదు చేసింది.

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఎన్డీటివిలో 26శాతం వాటాల కొనుగోలుకు సంబంధించిన ఓపెన్ ఆఫర్ కొత్త తేదీలను అదానీ గ్రూప్ స్టాక్ ఎక్ఛేంజీకి సమాచారమిచ్చింది. నవంబరు 22న ఈ ఓపెన్ ఆఫర్ ప్రారంభమై డిసెంబరు 5న ముగియనుంది.

### అదానీ ఓపెన్ ఆఫర్‌కు కొత్త తేదీ ఖరారు !

అక్టోబరు 17న ప్రారంభమై నవంబరు 1 వరకు ఓపెన్ ఆఫర్ ముగియాల్సి ఉంది. ఎన్డీటివి ప్రమోటర్లకు చెందిన ఆర్ఆర్‌పిఆర్‌కు గతంలో విశ్వప్రదాన్ కమర్షియల్ ఇచ్చిన రుణాన్ని వాటాలుగా మార్చుకుంటున్నట్లు తెలిపింది. వాటాలుగా మార్చుకునే విషయంపై ఎన్డీటివి ప్రమోటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై రెండు గ్రూపులు సెబి, ఆదాయపు పన్ను శాఖ వరకు వెళ్లాయి. చివరికి అదానీ సంస్థకు లైన్ క్లియర్ అయింది. దీంతో 26శాతం వాటాలను దక్కించుకునేందుకు ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలోనే తాజా తేదీలను అదానీ గ్రూప్ స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. రూ.4 ముఖ విలువ కలిగిన 1.67 కోట్ల షేర్లను కొనుగోలు చేయనున్నట్లు జెఎం ఫైనాన్షియల్ తెలిపిది. ఒక్కో షేరు ధరను రూ.294 గా నిర్ణయించారు.




## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ

**ముంబై, నవంబరు 12:** బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం ఎంతో మందికి నమ్మకమైన పొదుపు సాధనం అని నిస్సందేహంగా చెప్పొచ్చు. సమీపంలోనే బ్యాంకు శాఖకు వెళ్లి డిపాజిట్ చేసుకోవడమే కాకుండా, అవసరమైనప్పుడు వెంటనే వెళ్లి తీసుకోగల సౌలభ్యం ఎక్కువ మందికి అనుకూలం. ఇప్పుడు ఆన్‌లైన్ లోనూ డిపాజిట్ చేసుకోవడం, రద్దు చేసుకోవడాన్ని చాలా బ్యాంకులు అనుమతిస్తున్నాయి. ఎక్కువ వడ్డీరేట్లు ఏ బ్యాంకుల్లో ఉన్నాయో చూద్దాం. డిసిబి బ్యాంకు రెండేళ్ల డిపాజిట్‌పై అత్యధికంగా 7.50శాతం ఆఫర్‌చేస్తోంది. బంధన్ బ్యాంకు 7శాతం, సిటీ యూనియన్ బ్యాంకు 7శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 7శాతం, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 6.95శాతం వార్షిక వడ్డీరేటును అందిస్తున్నాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద ఒక యేడాదిలో రూ.1.5 లక్షల ఆదాయంపై పన్ను లేకుండా చూసుకోవచ్చు. కాకపోతే ఈ మొత్తాన్ని చట్టంలో పేర్కొన్న సాధనాల్లో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రయోజనంతో కూడిన ఐదేళ్ల టాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్‌డిపాజిట్లను దాదాపు అన్ని బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి. కాకపోతే ఐదేళ్ల వరకు ఈ డిపాజిట్‌ను వెనక్కి తీసుకోవడానికి అనుమతి ఉండదు. డిసిబిబ్యాంకు 7.25శాతం, సిటీ యూనియన్ బ్యాంకు 7శాతం, ఏయూఫైనాన్స్ బ్యాంకు 6.95శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 6.75శాతం, ఎస్ బ్యాంకు 6.75శాతం చొప్పున ఐదేళ్ల టాక్స్ సేవింగ్ ఎఫ్‌డిలపై వార్షిక రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. కాకపోతే ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఏవైనా కానీ, వాటిపై రాబడి పన్ను పరిధిలోకి వస్తుంది. ఇక ఆర్‌బిఐ నియంత్రణల పరిధిలోని ఏ బ్యాంకు సంక్షోభంలో పడినా, ఒక్కో డిపాజిట్ దారునికి ఒక బ్యాంకు పరిధిలో రూ.5 లక్షలు బీమా కింద వస్తుంది.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, నవంబరు 12:** దేశీయ బులియన్ మార్కెట్లలో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. మల్టీ కమొడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.400, 24 క్యారెట్లు రూ430 మేర పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.49,050గా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర రూ.53,510గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధరరూ.48,200, 24 క్యారెట్ల ధర రూ.52,580గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48,350, 24 క్యారెట్ల ధర రూ.52,750గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,200, 24 క్యారెట్లు రూ.52,580గా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,630, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,200, 24 క్యారెట్లు రూ.52,580గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,200, 24 క్యారెట్ల ధర రూ.52,580ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.48,320, 24 క్యారెట్లు రూ.52,610ల మేర పలుకుతోంది. వడోదరలో 22 క్యారెట్లు రూ.48,230, 24 క్యారెట్లు రూ.52,610, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.48,250, 24 క్యారెట్లు రూ.52,630, జైపూర్‌లో 22 క్యారెట్లు రూ.48,350, 24 క్యారెట్లు రూ.52,750 మేర పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్లు రూ.48,350, 24 క్యారెట్లు 52,750 రూపాయలుగా, కోయంబత్తూరులో 22 క్యారెట్లు రూ.49,050, 24 క్యారెట్లు రూ.53,510 మేర ఉంటోంది. మధురైలో 22 క్యారెట్లు రూ.49,050, 24 క్యారెట్లు రూ.53,510, విజయవాడలో 22 క్యారెట్లు 48,200 రూపాయలుగా, 24 క్యారెట్లు 52,580 రూపాయల మేర నమోదైంది.



## 31% పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, నవంబరు 12:** కేంద్ర ప్రభుత్వ మొత్తం ప్రత్యక్ష పన్ను వసూళ్లలో విపరీతమైన పెరుగుదల నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 10 నవంబరు 2022 వరకు గణాంకాలను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 31శాతం పెరుగుదల ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబరు 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 31శాతం పెరిగి రూ.10.54 లక్షల కోట్లకు చేరుకున్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్నులో మెరుగైన పనితీరు ఈ వృద్ధికి దోహదపడిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రీఫండ్‌ల సర్దుబాటు తర్వాత నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.8.71 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో వ్యక్తిగత, కార్పొరేట్ ఆదాయపు పన్ను ఉంటుంది. సాధారణ బడ్జెట్‌లో యేడాది మొతానికి నిర్దేశించిన లక్ష్యంలో ఇది 61.31 శాతం. ఏప్రిల్ 1 నుంచి నవంబరు 10 మధ్య కాలంలో రూ.1.83 లక్షల కోట్ల విలువైన రీఫండ్‌లు జారీచేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. నవంబరు 10 వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు స్థూల వసూళ్లు రూ.10.54 లక్షల కోట్లు. గతయేడాది ఇదే కాలంలో స్థూల వసూళ్లతో పోలిస్తే ఇది 30.69 శాతం ఎక్కువ. స్థూల కార్పొరేట్ పన్ను, వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు వరుసగా 22.03 శాతం, 40.64శాతం పెరిగాయి.




## పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా..



**ముంబై, నవంబరు 12:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి స్థిరంగా ఉంది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కంటికి 95.78 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర 88.86 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రూడాయిల్ ట్రేడింగ్ తగ్గుముఖం ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు శనివారం పెట్రోల్ డీజిల్ ధరలను జారీచేసింది. ఢిల్లీలో పెట్రోల్ లీటరు ఒక్కంటికి రూ.96.72, డీజిల్ ధర రూ.89.62పైసలుగా నమోదైంది. ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35కు తగ్గింది. అదేవిధంగా డీజిల్ ధర రూ.97.28 నుంచి రూ.94.28కి చేరింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89లుగా ఉండగా, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్‌ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82గా నమోదైంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04గా ఉండగా, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర 96.67రూపాయలుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.